l. IX
. 4

18th July, 1974.
(Thursday)
27 Ashadh, 1896 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

PAGES

al Answers to Questions. 409

ritten Answers to Questions. (Unstarred Questions) 433

atter Under Rule 341:

re: Beating of a Harijan by army authorities. 448

usiness of the House 449

alling Attention to Matters of Urgent Public Importance:

re: Discrimination between Junior Engineers of Public Health and Pachayat Raj Depts., and those of Public Works and Irrigation Depts. 450

re: Activities of unsocial elements in Kommala village, Warangal district 451

re: Unrest among employees of "Andhra Bhoomi" due to non-implementation of Wage Board's Recommendations. 455

re: Need to run Harijan Hostels by Govt. at Taluk Centres. 457

apers laid on the Table:

Amendment to A. P. Forest Produce Transit Rules, 1970 [G. O. Ms. No. 176, Forests & Rural Development Dept., dt. 31-5-1974.] 460

Amendments to Rules under A. P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966 [G. O. Ms. No. 850, Revenue (Endowments-III) Dept. dt. 2-7-1974.] 460

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD
1974

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri P. Ranga Reddy

Deputy Speaker : Sri Syed Rahmat Ali

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

Secretary : Sri A. Shanker Reddy,
B.A., LL.B.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

CONTENTS - Contd. PAGES

Amendments to Rules under A. P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966 [G. O. Ms. No. 363, Revenue (Endowments-III) Dept., dt 9-4-1974.] . 460

Voting of Demands for 1974-75:

Demand No. XXI-Medical & Health Services. . 461

After noon-Session (4.00 p. m.)

Government Bill :

The Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1970. 514

—Consideration of Amendments recommended in the message of the President dt. 21-9-1972.

Appendix. 580

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT

Forty sixth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 18th July, 1974.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair.)

ORAL ANSWERS TO QUESTIONS

STARTING OF DAIRY CORPORATION

8-30 a.m.

800—

*4006 (A) Q. - Sri N. Venkatiah (Kodangal) Put by Sri Nallapareddi Srinivasul Reddy: -Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that a Dairy Corporation has been started to look after the affair of the Milk Projects ; and

(b) whether a scheme to give loans to milk Producers directly through the Corporation is going to be introduced ?

Minister for Transport (Sri J. Chokka Rao) Deputised for the Chief Minister:—(a) Yes, Sir.

(b) No scheme as such has been considered by the Corporation so far.

(ఎ) అవునండి.

(బి) అలాంటి పథకం కార్పొరేషను ఆలోచనలో లేదు.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు):—డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషను మెంబర్సు ఎవరు ?

(శ్రీ జె. చొక్కారావు:—కార్పొరేషను అధ్యక్షులు డా. టి. వి. రెడ్డి, రిజిస్ట్రార్ వ్యవసాయశాఖ డైరెక్టరు. ఉపాధ్యక్షులు (శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ, ఐ. ఎ ఎస్. ప్రభుత్వ అటవీ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. కృష్ణారావు, డైరెక్టర్లు. డి. ఎల్. నరసయ్య.

* An asterisk before the name indicates corrections by the Member.

ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికాశాఖ ఉపకార్యదర్శి, డాక్టర్ ఎ సూర్యప్రకాశరావు, పాల డైరెక్టరు, డాక్టర్ బి. ఎ. సిరాజ్, డైరెక్టర్ వెటర్నరీ. అనధికారులు (శ్రీ) వీరమాచనేని బుచ్చయ్య, శ్రీ ఆర్ సుందరరామిరెడ్డి, నెల్లూరు, శ్రీ కె సత్యనారాయణ, ఆదోని, (శ్రీ) టి పురుషోత్తమరావు, ఎం ఎల్. ఎ, (శ్రీ) కె రామిరెడ్డి, ఎం. ఎల్. ఎ 11 మంది సభ్యులు.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీ)నివాసుల్ రెడ్డి —కార్పొరేషను యొక్క విధులు ఏమిటి, పవర్సు ఏమిటి, ఫంక్షన్సు ఏమిటి?

(శ్రీ) జె చొక్కారావు.—పాల ఉత్పత్తి విషయంలో విక్రయం, వెనుకబడి నటువంటి ప్రాంతాలలో అక్కడ పశువుల అభివృద్ధి మరియు పశువులయొక్క మేతకు సంబంధించినటువంటి కార్యాగారాలు, యివన్నీ కార్పొరేషను యొక్క ఉద్దేశ్యం.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి (గురజాల)—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చదివిన పేర్లు గలవారు పాడి పరిశ్రమలో డైరెక్టు సంబంధం ఉన్నవారు కారు పాలు ప్రాగడమేకాని ఉత్పత్తి చేయడంలో సంబంధం లేనివారు కాబట్టి యిప్పటి కైనా ఆలోచించి లోయర్ క్లాసునుంచి పాడి పరిశ్రమమీది ఆధారపడినవారి పేర్లు వేస్తారా?

(శ్రీ) జె చొక్కారావు —వీరమాచినేని బుచ్చయ్యగారు, పురుషోత్తమ రావు, రామిరెడ్డిగారు పశువులను పెంచి పాలను సరఫరా చేస్తున్నారు చాల మంది సభ్యులున్నారు

(శ్రీ) పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :—అధ్యక్షా, ఉత్పత్తిదారులకు ఋణములిచ్చే అవకాశం లేదని మంత్రిగారు చెప్పారు. కాని స్మాల్ ఫార్మర్స్ డెవలపింగ్ ఏజెన్సీ ద్వారా కొంతమందికి ఋణాలు యివ్వడం జరుగుతున్నది క్యామ్ రూపేణా యిస్తున్నారు దుర్వినియోగం జరుగుతున్నది పశువులను కొని యిస్తారా?

(శ్రీ) జె. చొక్కారావు:—స్మాల్ ఫార్మర్సు స్కీమే కాకుండా బ్యాంకును నుంచి కూడా ఈ కార్పొరేషను చాలవరకు రైతులను ప్రోత్సహించి ఋణాలు యివ్వడం జరుగుతున్నది. పశువులను కొని యివ్వాలనేటటువంటిది పరిశీలిస్తాము.

(శ్రీ) ఎ (శ్రీ)రాములు (ఏలూరు) :—ముఖ్యమంత్రిగారు క్రిందటిసారి రిజైర్డ్ ఆఫీసర్సుకు ఉద్యోగాలు కల్పించే పద్ధతి లేదన్నారు ఆ అస్యూరెన్సుకు భిన్నంగా యిప్పుడు చదివిన పేపర్లో రిజైర్డ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వేరుంది. ఏ కారణంవల్ల పాలసీని మార్చారు?

(శ్రీ) జె వెంగళరావు :—అది ఉద్యోగంకాదు. మామూలు సిటిజనుగా నామినేషను జరిగిందికాని రీ—ఎంప్లాయిమంటు కాదు, ఎక్స్‌టెన్షన్ కాదు

Sri A. Sreeramulu :—What is the honorarium that is being paid to the Chairman, Sir?

(శ్రీ) జె వెంగళరావు :—ఇంకా డిసైడు కాలేదు.

శ్రీ ఎం. ఓంకార్ (నరసింహులు): అప్పులు యిప్పించడం అనే ప్రతిపాదన లేదన్నారు. పంపులను సీల్ చేయడంమాత్రం దీని లక్ష్యం అని చెబుతూ వచ్చారు. ఈ సరుకు లభిస్తున్నప్పుడు ఫుల్ డెయిల్స్ వివరాలు ఏమిటి? బ్యాంకులు, డబ్బుయిచ్చే సంస్థలకు మధ్యవర్తిగా గిలండి పాలు ఉత్పత్తి చేసేవారికి అప్పులు యిప్పిస్తారా?

శ్రీ జె. చొక్కారావు: కార్పొరేషను క్రొత్తగా ఏర్పడింది. దాని నిధులు ఎక్కువగా పెరిగినప్పుడు పశువులను కొనడానికి రైతులకు ఋణాలు యివ్వవచ్చు. కార్పొరేషను నిధులను చిన్న కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీల నుంచి క్రెడిట్ ఫెసిలిటీస్ ఉన్నట్టుపంటి అన్ని ఆధారాలనుంచి బ్యాంకులనుంచి కూడా కార్పొరేషను ప్రయత్నిస్తుందని పాలు సప్లయి చేస్తున్నటువంటి వారికి గ్యారంటీ యిచ్చి రైతులకు అప్పులు యివ్వడం జరుగుతున్నది.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం): —నేషనలైజ్డ్ బ్యాంక్స్‌నుంచి రైతులకు అప్పులు సరఫరా చేయడం గురించి సొసైటీలు అప్పులు యివ్వడంలేదు అనే విషయం ప్రభుత్వానికి తెలుసునా?

శ్రీ జె. చొక్కారావు: —గత సంవత్సరం 20 లక్షల రూపాయలవరకు బ్యాంకులనుంచి ఋణాలు యిప్పించడం జరిగింది. ఈ సంవత్సరం 20 లక్షలే కాదు, పెద్దపెట్టున ఋణాలు యిప్పించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

PAYMENT OF MONEY FOR THE MILK COLLECTED IN TELANGANA AREA

801—

4006 Q Sri N. Venkatiah (put by Sri M. Omkar):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether payments for Milk is being made to the Milk producers in accordance with the quality and quantity at the collection centers in Telangana area and if not, the reasons therefor;

(b) whether it is a fact that milk cans are being sent from the collection centres to the cooling centre without putting any seal on them if so, will it not give scope for irregularities; and

(c) whether it is a fact that a deductions are being made by the Government from the amount payable to the milk producers towards the apparatus required by the collection centre and house rent?

Sri J. Chokka Rao (Minister for Transport):—(a) Yes, Sir.

(b) The milk cans from the collection centres to the Cooling centres or chilling centres are sent with closed lids. The milk vans are accompanied by a departmental truck supervisor who is made responsible for any shortage in quantity and fat percentage and transit loss. However necessary instructions are being issued for sealing the milk cans at the collection centres.

(c) Deductions are being made from the milk producers towards rent charges whenever rent is being paid to private buildings but no deduction is being made towards the cost of apparatus.

(ఎ) ఔనండి.

(బి) పాల సేకరణ కేంద్రాల నుంచి పాలను చిల్లింగు సెంటరుకు తీసుకుని వెళ్ళేటప్పుడు మూత పెట్టడం జరుగుతున్నది. పాల చెనుం వెంట డిపార్టు మెంటల్ ట్రక్కు సూపర్ వైజరు పోతున్నాడు. పాల పరిమాణము, వెన్న శాతము నష్టం జరిగితే బాధ్యత అతనిదే ఔతుంది. ఏమైనా పాల సేకరణ కేంద్రంలో పాల కేనులను సీలుచేసి పంపాలని ఆదేశములు యివ్వడం జరిగింది.

(సి) ప్రయివేటు భవనాలకు అద్దె యివ్వవలసి వచ్చినప్పుడు పాల ఉత్పత్తి చార్జీలకు తగ్గించి యివ్వడం జరుగుతున్నది కాని పరికరాలు మొదటి సారి డిపార్టు మెంటువారు యిస్తున్నారు.

(శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—పాల ఉత్పత్తిదారునుంచి ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా? ప్రధానంగా పాల సేకరణచేసినప్పటినుంచి డైరీ ఫారంకు అప్పచెప్పే మధ్యలో తరుగు వస్తోందని, స్టాండర్డు కూడా చాలా పడిపోతున్నదని, దానివల్ల రావలసిన రాబడి చాలా తగ్గిపోతున్నదని లెక్కలతో నిర్దుష్టంగా ఫిర్యాదులు చేశారు. ఎంతో గోల్‌మాల్ జరుగుతున్నది. దాని విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారు?

(శ్రీ జె. చొక్కారావు :—అందుకే సీలు చేయాలని ఆదేశములు యివ్వడం జరిగింది. సీలు వేసిన తరువాత కూడా పాలు పంచి గాని ఏదైనా గాని అట్లా చేయవచ్చు. అటువంటివి జరిగినట్లు ఎక్కడైనా మా దృష్టికి తెస్తే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—సీలు వేసినప్పటికీ సిరెంజితో పాలను తీసుకుని మళ్ళీ సిరెంజితోనే నీళ్లను నింపుతున్నారు. దానిగురించి ఏమి చర్యలు తీసుకుంటారు?

(శ్రీ జె. చొక్కారావు :—ఒక ఉద్యోగిని వేయడమే కాక ప్రొక్యూరు చేసినప్పటికి తరువాత సరఫరా చేసినప్పటికి భేదాలుంటే అడ్మినిస్ట్రేటివ్‌గా కఠిన మైన చర్యలు తీసుకుని అటువంటివి అపడానికి ప్రయత్నం జరుగుతోంది.

8-40 a.m. (శ్రీ జె. దామోదరరావు :—వ్యాన్ వెంట బాధ్యతగల మనిషిని పంపడము ఉచితమనుకొంటాను.

LIME GARDENS IN GUDUR

802—

* 3454 (A) Q.—Sri Vijaya Sikhamani (Tirupathi) :—Will hon. the Chief Minister be pleased to state:

(a) the extent of land in which lime-gardens are being raised in Gudur, Nellore District and the yield of the same ;

(b) whether the Government are exporting limes to foreign countries if not the reasons therefor and whether the Government will atleast take step to export the same ; and

(c) whether any proposals are under consideration of the Government to set up a lime-juice factory at Gudur ; if so, the amount allotted therefor ?

Sri J. Chokka Rao: (a) About 1675 acres in Gudur Taluk. The yield is about 40 quintals per acre.

(b) The Government are not exporting limes to foreign countries because there is no exportable surplus of the commodity after meeting domestic consumption. Steps will, however, be taken to export limes to foreign countries as and when exportable surplus becomes available.

(c) No Sir.

(శ్రీ జె. చొక్కారావు :—(ఎ) గూడూరు తాలూకాలో సుమారు 1675 ఎకరాల భూమిలో నిమ్మతోటలు వేయబడినవి. ఎకరాకి సుమారు 40 క్వింటాల్స్ నిమ్మపండ్లు పంట వస్తున్నది.

(బి) దేశములో ఎండగా మిగిలిన నిమ్మపండ్లు చాలినంత ఎక్కువగా లేనందువల్ల ప్రభుత్వము నిమ్మపండ్లను విదేశాలకు ఎగుమతి చేయడము లేదు. అయినప్పటికి ఎగుమతి చేయడానికి తగినంత సరకు లభ్యమైనపుడు ఎగుమతి చేయడానికి చర్యలు తీసుకోబడును.

(సి) లేదు.

(శ్రీ విజయ భాస్కరరెడ్డి :—నిమ్మపండ్ల నుంచి జూస్ తీయడానికి ఫ్యాక్టరీ స్థాపిస్తామని కర్నూలు ప్రాంతమునుంచి ఒక ప్రైవేటు వ్యక్తి అప్లయి చేసిన విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చినదా ? ఏమి చర్య తీసుకొన్నారు ?

(శ్రీ జె. చొక్కారావు :—వచ్చి వుంటే పరిశీలిస్తాము.

(శ్రీ విజయభాస్కరరెడ్డి :—ఏ కారణము చేత తిరస్కరించ బడినది ?

Mr. Speaker :—That may come under the Industries Ministry. You put a separate question.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :— గూడూరు తాలూకాలో నిమ్మతోటలు వేసి అభివృద్ధి చేస్తున్న రైతులకు ప్రభుత్వ పరంగా ఎటువంటి ప్రోత్సాహము ఇస్తున్నారు?

(శ్రీ జె. చొక్కారావు :—పండ్లు పండించే రైతులకు ఎటువంటి సహాయము ఇస్తున్నారో వీరికి అట్లాగే యివ్వడం జరుగుతుంది.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—సిక్రెస్ గార్డెన్స్‌కి భూమి తనఖా బ్యాంక్స్ నుంచి లోన్స్ యివ్వాలని ఏర్పాటు చేశారు. దాని వివరాలేమి? ఇంకా ఏమైనా ప్రోత్సాహమిస్తున్నారా ?

(శ్రీ) జె. చొక్కారావు :—ఈ ప్రశ్నలో అది లేదు. నిమ్మతోటలు వేసే రైతులకు ప్రభుత్వము ఏదైనా సహాయము యివ్వవలసివుంటే ప్రభుత్వము పరిశీలిస్తుంది.

(శ్రీ) సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—టమాటా జ్యూస్, నిమ్మజూస్‌ని తీసి ప్రిజర్వ్ చేసి విదేశాలకు పంపించే అవకాశము మన రాష్ట్రములో ఎక్కువగా వుంది. ప్రిజర్వ్ చేసే ప్రాసెస్‌ని పాప్యులరైజ్ చేసి నిమ్మజూస్‌ని తీసే ఇండస్ట్రీని డెవలప్ చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటారు? త్వరలో తీసుకొంటారా లేదా ?

(శ్రీ) జె. చొక్కారావు :—వాటన్నింటిని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను పరిశీలిస్తుంది. తప్పకుండా మన రాష్ట్రములో అటువంటి పరిశ్రమలను పెట్టడానికి ప్రయత్నము జరుగుతుంది.

(శ్రీ) యమ్. ఓంకార్ :—విదేశాలకు పంపే సరుకు లేదంటున్నారు. అసలు మన సరుకుకు విదేశాలలో డిమాండు వున్నదా ?

(శ్రీ) జె. చొక్కారావు :—ఉండవచ్చు.

(శ్రీ) ఎన్. అనంతరెడ్డి (ఇబ్రహింపట్నం) :—నిమ్మతోటలకు కాంకర్, డయాబాటిక్స్ అనే తెగుళ్ళవల్ల పూర్తతోటలన్నీ పోతున్నాయి. దాని గురించి డిపార్టుమెంటువారు ఏమైనా రీసెర్చి చేస్తున్నారా ?

(శ్రీ) జె చొక్కారావు :—నిరోధించడానికి కావలసిన అన్ని చర్యలను ప్రభుత్వము తీసుకొనడము జరుగుతున్నది.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—గూడూరు నుంచి రైల్వే వ్యాగన్స్ ఫెసిలిటీ లేనందువల్ల కొన్ని వేల నిమ్మకాయలు చెడిపోతున్నాయి. స్థానికముగా ఈ రామెటీరియల్ ఉపయోగించడానికి లైమ్ జ్యూస్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) జె. చొక్కారావు :—తప్పకుండా ప్రయత్నము చేస్తాము.

QUANTITY OF WATER FLOWING IN THE RIVER MANNERU, PRAKASAM DISTRICT

803—

* 4568 Q.—Sri M. Adinarayana Reddy (Kandukur) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the estimated quantity of water flowing in the river Manneru in Kandukuru taluk, Prakasam district;

(b) the percentage of water there in being utilized for the purpose of agriculture;

(c) whether the flood water received in the first instance in the river is being distributed to all the anicuts according to their shares; and

(d) if so, whether the quantities distributed to each anicut as its share will be furnished?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurty Naidu):—Deputised for the Chief Minister.

(a) The estimated quantity of water flowing in Manneru river is 13,728.14 M. Cft.

(b) The percentage of water there is being utilised for purpose of agriculture is 63 50%;

(c) No Sir

(d) In view of answer to (c) above, this does not arise)

NON-GAZETTED TECHNICAL STAFF IN I.T.Is.

804—

* 4444 Q.—Sri P. Sanyasi Rao (Visakhapatnam-II):—Will hon. the Chief Minister be pleased to state:

(a) the number of non-gazetted technical staff working in the I. T. Is. in the State and their pay scales:

(b) whether the centre has asked the State Government to enhance their pay scales vide G. O. Ms. No. 2646 Ed., dt. 8-10-65;

(c) whether pay scales of the Non-gazetted technical staff working in all the I.T.Is. have been enhanced according to the Centre's instructions; and

(d) if not, the reasons therefor?

The Minister for Labour (Sri L. Laxmandas) Deputised for the Chief Minister : - (a) A statement is placed on the table of the House.

(b) The Government of India have communicated their decision on the recommendations of the National Council of Training in Vocational Trades to this Government. This Government issued orders in G. O. Ms. No. 2646-Education dated 8-10-1965 to the effect that the revised scales of pay recommended by the National Council of Training in Vocational Trades be taken up during the IV Five Year Plan period.

(c) No, Sir.

(d) Due to paucity of funds the scheme of revision of scales of pay of the staff working in the Industrial Training Institutes could not be taken up during the IV Five Year Plan period.

Statement Laid vide answer to Clause (a).

	Category	No. of posts.	Existing scale of pay.
1.	Superintendent (Tech.)	1	260-500 (Non. D. A. merged)
2.	Group Inspectors and Junior Assistants Apperentieship Advisers.	83	250-15-400-20-500 (D. A. merged)
3.	Senior Instructors.	326	160 10-260-12-320 do
4.	Maintenance Mechanics	18	160-10-260-12-320 do
5.	Junior Instructors	353	150-10-300 do
6.	Motor Driving Instructors	16	150-10-300 do
7.	Drawing Instructors	49	150-10 300 do
8.	Maths. Instructors	40	140-9-230-10-280 do

(శ్రీ పి సన్యాసిరావు:—కేంద్రప్రభుత్వము, వారికి వేతనాలను పెంచాలని సూచించినా డబ్బు లేదనే కారణముచేత స్కేల్స్ యివ్వకుండా వుండడం సరి కాదనేది రాష్ట్రప్రభుత్వము గుర్తించి వెంటనే యివ్వడానికి ఏర్పాటుచేస్తారా?

(శ్రీ యల్. లక్ష్మణదాసు:— డబ్బు లేనికారణముచేత నాలుగవ ప్లానులో యివ్వాలని అనుకొన్నది యివ్వడం జరగలేదు. 5 వ ప్లానులో యివ్వడానికి నిర్ణయాలు జరిగినవి. ఇప్పుడు దానికి రెండున్నర లక్షలపైన అవుతుంది. ఫైల్ ఫైనాన్స్ డిపార్టుమెంటుకు వెళ్ళినది. అది వచ్చిన వెంటనే యివ్వడానికి ఏర్పాటు చేస్తాము.

(శ్రీ పి. సన్యాసిరావు:— 5 వ ప్లానులో చేస్తామని, ఫైల్ ఫైనాన్స్ డిపార్టుమెంటుకు వెళ్ళినదంటున్నారు కేంద్రప్రభుత్వం చెప్పినది రాష్ట్రప్రభుత్వం ఆమోదించనపుడు చూసేది ఎవరు?

(శ్రీ యల్. లక్ష్మణదాసు:— చూడడము కాదు. ఏర్పాట్లు జరిగినవి ఫైల్ ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి రాగానే వెంటనే యిస్తాము.

Sri A. Sreeramulu — What are the scales recommended by the National Council? The Minister has been promising that soon as the file is received from the Finance Department, it will be implemented. I want to know whether there was any sort of linking with general pay scales and whether these pay scales will be revised?

(శ్రీ యల్. లక్ష్మణదాసు:—ఇప్పుడున్న స్కేలు, ప్రొపోజ్డ్ స్కేలు కూడ టేబుల్ పైన పెట్టడం జరిగింది.

Sri A. Sreeramulu:— Statement laid is in regard to existing scales. Not about the proposed scales.

Sri L. Laxman Das :— I will read out the proposed scales of pay.

Junior Instructors : Rs. 200-12-320-16-400

Motor Driving Instructors : do

Drawing Instructors : Rs. 200-12-320-16-400
Maths. Instructors : do
Maintenance Mechanics : Rs. 250-15-400-20-500
Senior Instructors : do
Group Instructors and Junior Assistant : do
Apprenticeship Advisers : Rs. 350-25-600-30-750
Superintendent (Techn.) : do

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— ఎంప్లాయీస్ కోరిన కోర్కెలు ఏమిటి? దాని కనుగుణ్యముగా మీరిచ్చే ప్రొపోజల్ స్కేలు వున్నదా? ఈ కేడరులో దీనికి, కేంద్ర ప్రభుత్వ స్కేలుకు భేదము ఏమిటి? రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో యిస్తారా?

శ్రీ యల్. లక్ష్మణదాసు :— ఇది కేంద్ర ప్రభుత్వము యిచ్చిన రివిజనే. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో యివ్వడము సాధ్యమయి వుంటే అప్పుడే యిచ్చి వుండడం జరిగేది. డబ్బు లేకపోవడము వల్ల అప్పుడు యివ్వలేదు. 5వ ప్లానులో యివ్వడం జరుగుతున్నది.

Sri A. Sriramulu: - Whether all these pay scales have the relationship between one category and the other? Categories have been grouped There are nearly 30 to 40 scales of pay in that set up. This may be the recommendation of the National Council. How the Minister is going to implement in the overall set up. He promised, I am sure the Finance Department would not agree with all the pay scales suggested by the individual department. Unless you think of a general revision, you cannot disturb the scales. 8.50 a. m.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— నేను చెప్పినట్లుగా ఇవన్నీ లింకప్ చేసి ప్రపోజ్డు స్కేల్స్ ఢిల్లీ ప్రభుత్వం ఇచ్చినదానిని దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. వీటిగురించే నేను చెప్పాను. ఇంతకంటె అధికం ఇవ్వడానికి, వారి కోర్కెలు ఎటువంటివైనా ఢిల్లీ ప్రభుత్వం ఇచ్చిన దానిని దృష్టిలో పెట్టుకొని మన ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని ఇవన్నీ ప్రపోజ్ చేయడం జరిగింది. ఈ విధంగా ఇవ్వటానికి నిర్ణయం చేశారు.

Sri C. V. K. Rao: — Hon'ble Minister says that it is before the Finance Department. What is the hitch between the Finance Department and his Department. If there is no hitch, will he expedite?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— ఏమీ హిచ్ లేదు. ప్రతిదీ ఫైనాన్స్ డిపార్టుమెంటుకు వెడుతుంది. ఇందులో హిచ్ అనేది లేదు

Sri A. Sreeramulu:— Sir, there is a general instruction from the General Administration Department that individual department should not propose scale of pay. The Minister does not seem to have been aware of it. So I don't know how he is going to implement the revised scales without any pay revision.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— ఇది లాంగ్ పెండింగు విషయం. దీనిగురించి ఆఫీసర్స్ డిస్కస్ చేసి ఎగ్రి అయిన తరువాతనే ఫైనాన్స్ డిపార్టుమెంటుకు వెళ్ళడం జరిగింది.

(శ్రీ పి. సన్యాసిరావు:— దీనిని ఏ తేదీ నుండి అమలుచేస్తారు?

(శ్రీ ఎల్. లక్ష్మణదాస్:— అమలుపెట్టే తేదీ నుండి అమలు అవుతుంది.

మిస్టర్ స్పీకర్:— 805 806, 807 ప్రశ్నలు ఒకేదానికి సంబంధించినవి కనుక ఆ మూడు ప్రశ్నలను కలిపి తీసుకొంటాను.

మూడింటికి ఒకేసారి సంబంధిగారు సమాధానములు చెప్పండి

AGENCY DEVELOPMENT BOARD FOR VISAKHAPATNAM

805—

4399 Q.– Sri T. Chitti Naidu (Paderu) :– Will hon the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Govt. have set up an Agency development Board in Srikakulam Dist. for the Girijan Development programmes.

(b) whether there is any proposal with the Govt. to set up a Similar Development Board for the Girijan area of Visakhapatnam ; and

(c) if not, the reasons therefor?

The Minister for Social Welfare (Sri B Srirama Murthi): - deputised for the Chief Minister:—(a) Yes Sir. The GirijanDevelopment Agency has been set up in Srikakulam District

(b) A project report for Girijan Development in Visakhapatnam district was prepared and forwarded to the Government of India for approval and sanction of financial assistance. The Government of India have expressed their inability to sanfion the project, but the matter is being further examined.

(c) Does not arise.

ADVISORY COMMITTEE FOR GIRIJAN CO-OPERATIVE CORPORATION

806—

* 1440 Q:— Sarvasri V. Narasimha Rao (Kothuru) and B. Hariappadu (Etcherla) :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have constituted an advisory Committee for Girijan Co-operative Corporation; and

(b) if so, the names of members of the same?

Sri B.Srirama Murthi :— (a) No, sir

(b) Does not arise.

CONSTITUTION OF GIRIJAN DEVELOPMENT AGENCY IN SRIKAKULAM DISTRICT

807—

*4439 Q.— Sarvasri V. Narasimha Rao and B. Hariappadu:— Will hon. the Chief Minister be pleased to state:

(a) the year in which the Girijan Development agency has been constituted in Srikakulam District and the nature of assistance being rendered by the said agency to the Girijans;

(b) the extent of aid being given by the Government for the said agency every year;

(c) the amount spent during 1973-74 and the works for which the same has been spent, and

(d) the steps taken by the Agency to improve the financial resources of Girijans?

Sri B. Sriama Murthy: (a) The Girijan Development Agency was constituted in January, 1972. The assistance being rendered by the Agency to the Girijans is mainly in the nature of economic uplift schemes.

(b) The State Government is not giving financial assistance for the activites of the Girijan Development Agency. The Girijan Development Agency is being financed by the Government of India. During 1971-74 the Government of India have released Rs. 78.00 lakhs.

(c) An amount of Rs. 26,91,353 was spent during 1973-74. The amount was spent for supply of short term inputs, land development, supply of seeds and other economic uplift programmes mainly relating to agriculture.

(d) The Girijan Development Agency has adopted integrated approach for the development of Girijans by extending financial and technical assistance for various developmental activities and also by providing infrastructure facilities. The more important steps relate to reclamation of land supply of high yielding variety seeds, lift irrigation schemes energisation of wells etc.,

శ్రీ ఎం. ఎం. కార్: శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేసిన అభివృద్ధి మండలి ఎవరితో కూడుకున్నది? అధికారులు వున్నారా, ఎన్నికలు వున్నారా ఆ వివరాలు చెప్పగలరు? యిదివరకు ఒక గిరిజన సహకార సంఘం రాష్ట్రంలో వుండేది. ఆ గిరిజన సహకార సంఘానికి, డెవలప్ మెంట్ బోర్డుకు వున్న నిధులలో తేడా ఏమిటి? యిది కేంద్ర ప్రభుత్వ స్కీమా లేక రాష్ట్ర ప్రభుత్వ స్కీమా? మన ప్రభుత్వం సెంటర్ను అసిస్టెన్స్ అడుగుతున్నామా లేక పర్మిషన్ తీసుకోవాలా?

శ్రీ బి. శ్రీరామమూర్తి:—ఇది కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే నడుస్తున్న కార్యక్రమం. దేశం మొత్తం మీద ఆరు పైలట్ ప్రాజెక్టుల్ని పెడితే శ్రీకాకుళం జిల్లాలో పెట్టింది ఒకటి. దీనికి ఒకటిన్నర కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఒక్కొక్క సంవత్సరం కొంత మొత్తం విడుదల చేస్తారు. 1971-72 నుండి 1974-75 కలుపుకొని రూ. 115 లక్షలు యిచ్చినట్లు, ఈ సంవత్సరం కాకుండా రూ. 78 లక్షలు యిచ్చారు. దీనికి కలెక్టరు ఆధ్వర్యంలో ఒక కమిటి వుంది. ఆ కమిటిలో 18 మంది సభ్యులు, అందులో ముగ్గురు ఎమ్. ఎల్. ఏ. లు రిప్రజెంటేటివ్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ అసెంబ్లీ కాన్స్టిట్యూయన్సీస్ నుండి వున్నారు. దీనికి గిరిజన కార్పొరేషన్‌కు సంబంధం

లేదు. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది, యిది కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం

(శ్రీ పి. శ్రీరామమూర్తి:— కేంద్ర ప్రభుత్వం యిచ్చిన డబ్బులో 1973-74 లో ఖర్చు పెట్టిన మొత్తం ఎంత? ఖర్చు చేయకుండా సరెండర్ చేసింది ఎంత? శ్రీకాకుళం జిల్లా గిరిజన అభివృద్ధి గురించి ఖర్చు చేసిన డబ్బు దుర్వినియోగం అయినదని రిపోర్టులు వచ్చాయి. ఆ విషయాన్ని ఒక కమిటి వేసినదా, లేదా కేంద్ర బ్రాంచికి పంపి దాని ఎంక్వయిరీ చేయిస్తారా?

(శ్రీ బి. శ్రీరామమూర్తి:—మొన్నటివరకూ 73 లక్షలు ఖర్చయింది. ప్రత్యేకంగా 1973-74 లో 24 లక్షలు ఖర్చు అయింది, సరెండర్ చేయడం లేదు. వున్న డబ్బంతా ఖర్చు చేస్తున్నాము. దుర్వినియోగం అయినదన్నమాట సరికాదు. అటువంటి ఆరోపణ ఎవరు చేశారో నాకు తెలియదు. నేను వెళ్ళి చూశాను. బాగా జరుగుతున్నదనే అభిప్రాయం నాకు కలిగింది.

(శ్రీ సి హెచ్. పరశురామనాయుడు:—ఎడ్వైజరీ కమిటీలో లెజిస్లేటర్స్ వున్నట్లు లేదు.

(శ్రీ బి. శ్రీరామమూర్తి:—ముగ్గురు వున్నారని చెప్పాను. (శ్రీ జన్ని ముత్యాలు (శ్రీ వి. నరసింహారావు, (శ్రీ చంద్ర చూడామణి ఈ ఎమ్.ఎల్.ఏ.లు వున్నారు.

(శ్రీ పి. శ్రీరామమూర్తి:—డబ్బు దుర్వినియోగం కాలేదని మంత్రిగారు చెప్పారు. క్రిందటి జిల్లా పరిషత్తులో కలెక్టరు, జిల్లా పరిషత్ చైర్మన్, ఆరవ కమిటి మెంబర్స్ దుర్వినియోగం అయింది, స్పెషల్‌గా విచారణ చేయాలని తీర్మానం చేయడం జరిగింది స్థానికంగా వున్నవారం మేము చెబుతున్నాము. యిప్పటికైనా పరీక్ష చేసి డబ్బు దుర్వినియోగం కాకుండా చూస్తారా?

(శ్రీ బి. శ్రీరామమూర్తి:—అటువంటి ఆరోపణ ఏది వున్నప్పటికి విచారణ చేయవలసిందే.

(శ్రీ జె. వెంగళరావు:—అక్కడ బాగా జరుగుతున్నది. అక్కడ ఫస్టు క్లాస్ అయిన డెడికేటెడ్ ఆఫీసర్ వున్నారు. సభ్యులు చెప్పింది కరెక్టు కాదు.

9-00 a.m.

(శ్రీ బి. రామశర్మ (దేవరకొండ):—అధ్యక్షా. గిరిజనుల సంక్షేమము కొరకు గిరిజన కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశారు. దేవరకొండలో 500 గిరిజన కుటుంబాలు వున్నవి. వారి గురించి కార్పోరేషన్ ఏమి పట్టించుకున్నట్లు లేదు, దాని గురించి ఆలోచిస్తారా?

(శ్రీ జె. వెంగళరావు:—దేవరకొండ షెడ్యూల్డ్ ఏరియా క్రింద రాదు, అది అవుట్ సైడ్ షెడూల్డ్ ఏరియా.

Sri A Sriramulu:—This is an experimental programme and it has been very well conceived. The Minister has stated that this agency has got an integrated approach. I know the various details of programmes and activity. Will the Minister circulate the same. It is a

dynamic programme taken up by the Government of India and every Member should know the contents of this dynamic programme. I have a feeling, that there is a big communication gap between the officials and the girijans, because, they are not used to know the habits and customs of the girijans. I want to know whether any reorientation training and specialised training given to the field staff?

(శ్రీ బి. శ్రీరాములుపార్టీ:—ఈ స్కీము తరపున ఒకటి "to ensure immediate boost in agricultural production. The Project envisages reclamation of land, supply of short-term and medium-term inputs, harnessing of various sources of irrigation, introduction of horticulture with emphasis of growing vegetables in backwards of Tribal houses, development of Animal Husbandry and fisheries. To improve the economic conditions of the landless tribals, they are proving land after reclamation, short-term and medium-term inputs. ఇది ప్రాజక్టు, యింములో వున్న అంశాలు చెప్పాను. ఇంకా వివరాలు కావలసివస్తే ప్రాజక్టు రిపోర్టు వుంది. అది కొన్ని వందల పేజీలు వుంటుంది. బేసిక్‌గా వారి ఎంప్లైర్ సోషియల్ ఎక్నామిక్ సిట్యుయేషన్ స్టడీ చేసి specialising in the subject. వారు తయారు చేసినటువంటి నివేదిక. అంతే గాకుండా యిందులో వున్నవారు స్టిపెండ్స్ కండిషన్స్‌ను పూర్తిగా అవగాహన చేసుకొని ఆ సమస్యల పరిష్కారానికి కావలసిన ఎక్విప్‌మెంటును వుంచుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

Sri A. Sreeramulu :—Why not the Government supply copies of the Project Report. That is necessary for the members to know.

(శ్రీ జె. వెంగళరావు :—లైబ్రరీలో పెట్టుమంటే ఒక కాపీ పెడతాడము. అంత మందికి యివ్వాలంటే కష్టము, పెద్ద వాల్యూమ్.

(శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, వారి ఆర్థిక సాంఘిక పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయని మొదట ఆ పరిస్థితులను బాగు చేయాలని అందోళన చేసినప్పుడు వందల కొలదు మందిని నక్సలైట్సు అని చెప్పి అభివృద్ధి చేశామనివారిని చంపి యితర లోకాలకు పంపించినట్లు ప్రచారము వుంది, ఎంత మందిని చంపడము ద్వారా యీ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారు? వారి ఆర్థిక పరిస్థితులు బాగు చేయడానికి ఏ మాత్రం కృషి చేశారు, విశాలంగా చెబితే లాభము లేదు, పది రూపాయిలు వస్తే యివ్వడు 20 రూపాయలు వచ్చేట్లు చేశారా?

(నో ఆన్సర్)

Sri C. V. K. Rao :—I would like to bring to your notice one thing, Sir. The Chief Minister is advising the Minister not to answer. Is that the way it should be done?

Mr. Speaker :—I myself felt that there is no need to answer for such a question which does not directly relation to this and going to naxalites....

Sri C. V. K. Rao :—Chief Minister was advising the Minister concerned not to answer it. You can do it, because you are all powerful. I cannot question you. The Chief Minister is under you. as I am under you. You find out whether he did it or not: He did it

Could he do it ? That is a privilege issue. Should we be treated so lightly. You please find out. I obey your orders, because you are Speaker elected by us. What right the Chief Minister has got, Sir. Please find out. If this is the way I have not said anything which topples them, which destroys their prestige. It is a very simple question. They killed hundreds of Girijans in the name of Naxalites. You appoint a House Committee. You will be knowing the truth. As a Member if I can't question, what is the purpose of it. Kindly find out.

Mr Speaker ;—What is it that I have to find out from the Chief Minister.

Sri C. V. K. Rao :—The Chief Minister is asking the Minister not to answer it. You can ask for it, before you did it. If the Chief Minister feels regret for such a thing.

Mr. Speaker :—If the Chief Minister wants to say any thing for this. I have no objection.

Sri C. V. K. Rao :—You have got to ask him. He will speak only such things which suit his convenience.

శ్రీ జె. వెంగళరావు :—నేను అట్లా ఎందుకు చెబుతాను, ఆయన తొందరపడినట్లు మా మినిస్టరుగారు తొందరపడవద్దని, నిదానంగా వుండాలని చెప్పాను.

శ్రీ సి. వి. కె. రావు :—అయితే వారి మినిస్టరుగారు తొందరపడుతారని తెలుసు. మినిస్టరుగారు తొందరపడితే ప్రభుత్వము ఎందుకు తొందరపడదు ? తొందరపడి ప్రభుత్వము ఎందుకు ప్రజల ప్రాణాలు తీయదు ?

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, ఈ గిరిజన ఆఫీసులో చాలామంచివారిని వేశాము, అటువంటి కరప్షన్ జరగడానికి అవకాశము లేదని మంత్రిగారు చెప్పారు. Responsible body like the Zilla Parishad Fifth Committee..ఒక తీర్మానం చేసింది. డీ ఆర్డర్లీ కరప్షన్ వ్యవహారాలు వున్నాయని తీర్మానము చేసినప్పుడు పరీక్ష చేయవలసిన అవసరంవుంది, ఆఫీసర్లు మంచి వారు వున్నారు గాబట్టి అటువంటిది జరగదనేది ప్రిజంప్షన్-అడ్మినిస్ట్రేటివ్ ప్రిజంప్షన్ ముఖ్యమంత్రిగారు మంచివారు, అంతమాత్రాన ప్రభుత్వములో ఎక్కడ పొరపాటు జరగదనే ప్రిజంప్షన్ తప్పు, యిదికూడా అలాంటి తప్పే అని విచారణ జరిపిస్తారా ? రెండవది, గిరిజన డెవలప్‌మెంట్ ప్రాజక్టు నిమిత్తం 75 పర్సంట్ ఆఫ్ ది పాపులేషన్ గిరిజనులు వుండేటటువంటి ఏరియా అవుతేనే యీ ప్రాజక్టు అమలుపరుస్తామని లేకపోతే లేదని వారు నియమం ఏర్పాటుచేసుకొని మొత్తం మీద స్కీము జరగకుండా చేస్తారు. 75 పర్సంటు అంటే గుమ్మ లక్ష్మీపురము ఏరియాలోతప్ప మిగతా స్థలాలలో వారి పాపులేషన్ కాన్‌సంట్రేషన్ లేదు. పర్సంటేజ్ తక్కువగా వుంది. అందుచేత పర్సంటేజ్ ఆఫ్ పాపులేషన్ నియమం లేకుండా సబ్‌స్టాన్సియల్ పాపులేషన్ ఆఫ్ గిరిజన్స్‌వున్న ఏరియాలో ప్రాజక్టును ప్రతిపాదన చేసి అమలుపరుస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఈ ప్రశ్నను తమరు ఒకసారి పరిశీలనచేస్తే యిందులో (a) The year in which Girijan Development Agency has been constituted. అది ఒకటి, The extent of aid being given అది రెండవ భాగము 73–74లో ఎంత ఖర్చు పెట్టారు, ఏ స్కీమ్ముమీద అనేది థిర భాగం. జిల్లా పరిషత్తులో ఒక తీర్మానం పాసు చేశారు కష్షన్ వుందని యిటువంటి వైల్డు ఎలిగేషన్స్ చేస్తే, యా క్వశ్చన్‌లో ఉత్పన్నం గారు.

Sri Ch. Parasurama Naidu:—That is very unparliamentary. A responsible Body like the Fifth Committee of the Zilla Parishad has made a resolution. This friend and colleague should not make such an allegation. It is a wide allegation that he is making.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— నేను ఏమి ఎలిగేషన్స్ చేశాను ? 9-00 a. m.
యీ ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నంకాదండి. దానిని గురించి ప్రత్యేక ప్రశ్న వేస్తే ఏది నిజమో ఏది నిజం కాదో ఏ రకంగా పనిచేస్తున్నదో చెప్పగలను అందుచేత For the present that question does not arise. ఎక్కడయితే గిరిజన ఏరియా ఉన్నదో అక్కడే యీ డెవలప్‌మెంటు కార్యక్రమం పరిమితం చేస్తారు. ఎక్కడెక్కడ చేయాలని నిర్దేశించారో అక్కడివరకే చేస్తారు కాని అది దాటి మాత్రం చేయరు. ఎవరికోసమని ఆదేశించారో అక్కడివరకే పరిమితం చేస్తారు.

శ్రీ యం. ఓంకార్ :— లోగా అంటె యీ మధ్యనే భద్రాచలం ఏరియాలోను వరంగల్ జిల్లాలోను గిరిజనులు నుంచి కొనే సరుకులు గతుక్కుపదరకు కొంటున్నారు చాలా సప్లయిచేసే సరుకులు ఎక్కువ ధరకు ఇస్తున్నారు ఇది జనరల్ ఫినామినా. హెడ్ ఆఫీసునుంచి ప్రిస్ క్రయిబ్డ్ లిస్టు వస్తుంది. చీపురు ధర ఇంత బంక ధర ఇంత అని ప్రిస్ క్రయిబ్ చేస్తారు. అది మార్కెటురేటుకంటె 25–30 శాతం వరకూ కొన్ని సందర్భాలలో 50 శాతం వరకూ తక్కువగా ఉంది అందుచేత మార్కెట్‌లో ప్రివెయిలింగు రేటుకు ఇచ్చేట్లుగా చూస్తారా ?

శ్రీ కె. వెంగళరావు;— యీ మధ్యనే ఇన్‌స్ట్రక్షనులు ఇచ్చారు. మార్కెటు రేటు ప్రకారంగానే కొనాలని ఉంది.

Sri Ch. Parasurama Naidu :—Sir, my supplimentary regarding the implementation of the project with reference to 75% concentration of population, the Hon'ble Minister has answered exactly as if in a Court of Law in terms of relevancy and refused to answer. But my question is has become relavant in the context of the implementation, clause B says the extent of the nature of assistance and Clause C says the amount spent. My point is that there is a failure in utilising the funds because of this restrictions therefore, I have brought to the notice of this House and through the House to the Minister and the Minister is requested to answer as to whether the requirement of concentration of population for the implementation of this particular project will be relaxed and lesser and substantial percentage of population will be considered.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, నేను ముందుగానే చెప్పాను. ఈ స్కీము అయిదు సంవత్సరములు నిర్వహించాలి. మూడు సంవత్సరములు

అయిపోయింది. నాలుగవ సంవత్సరము నడుస్తోంది. ఇప్పుడు ఏ పరియాకు అని ఆదేశించారో అక్కడి వరకే పరిమితము. ఎక్కడెక్కడో మనవిచేస్తాను. The project areas covers both scheduled and non-scheduled agencies in Palakonda, Parvathipuram, Salur and Tekkali in Sompet Taluks also. స్కీము పరియాను బట్టి కవరు అవుతుంది.

శ్రీ సి.వి.కె. రావు : 807 ప్రశ్నకు బి. లో కేంద్ర ప్రభుత్వం 18 లక్షలు గ్రాంటు చేశారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వముకు యీ విషయంలో ఏమీ బాధ్యత లేదా? రాష్ట్ర ప్రభుత్వం ఎందుకని గ్రాంటు చేయలేదు? తరువాత సి. లో 20 లక్షలు 1973-74 కు ఖర్చు చేశామన్నారు మూడు సంవత్సరములు ఖర్చు చేశారు అన్నారు నాలుగవ సంవత్సరం ఖర్చు చేయాలన్నారు. నాలుగవ సంవత్సరం ఖర్చు చేయడానికి సమయినా మిగిలిందా? ఇప్పుడు వారి ఆర్థికాభివృద్ధికి చాలినంత మొత్తం ఉన్నదా లేదా? రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం సహాయం చెస్తారు?

శ్రీ బి శ్రీరామమూర్తి :—ఇప్పుడు నాలుగు సంవత్సరములలో యీ సంవత్సరం ఖర్చు చేసిన మొత్తం 87 లక్షలు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు గ్రాంటు చేయలేదు కేంద్ర ప్రభుత్వమే ఎందుకని గ్రాంటు చేసిందన్నారు అంటె ఇది సెంట్రల్ స్కీము మొత్తం ఖర్చు అంతా వారే భరిస్తారు. యీ సంవత్సరం చేసిన ఖర్చు గురించి పెద్ద పట్టిక ఉంది. ఇదివరకు చేసిన ఖర్చుకూడా ఏ పద్దుల క్రింద ఎంత ఖర్చు చేసినది చెప్పాను.

WAGE COMMISSION FOR AGRICULTURAL LABOURERS

808—

*3972 Q.– Sri B. Rama Sarma:— Will the hon. Minister for labour be pleased to state:

Whether a Wage Commission will be appointed for suggesting to the Government to increase the wages of agricultural labourers so as to be in accordance with the index of cost of living ?

Sri L. Lakshmana Dass :—A Wage Commission has not been appointed. Government have constituted Minimum Wages Committee for employment in agriculture and its report is under consideration.

శ్రీ బి రామశర్మ :—ఈ వేతన నిర్ణయ సంఘం ఎప్పుడు ఏర్పాటు చేశారు? యీ సంఘంలో ఉన్న సభ్యుల పేరులు ఏమి?

శ్రీ యల్. లక్ష్మణదాసు :—యీ వేతన నిర్ణయ సంఘం 1971 లో ఏర్పాటు చేశారు. అందులో ప్రొఫెసర్ జి పార్థసారథి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ కో-ఆపరేటివ్ అప్లయిడ్ ఎకనమిక్స్, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు, ఎంప్లాయిస్ రిప్రజెంటేటివ్స్ శ్రీ శివరామకృష్ణయ్య, శ్రీ వై యన్. రెడ్డి, శ్రీ యల్.సి.కె. షా ఎంప్లాయిస్ రిప్రజెంటేటివ్స్— శ్రీ రాఘవరెడ్డి, శ్రీ ఉమా రెడ్డి, శ్రీ కొంచురు సుబ్బారావు.

శ్రీ వి. శ్రీకృష్ణ (పాలకొల్లు) :—యీ కమిటి 1971లో వేశారన్నారు. ఇప్పుడు 1974లో ఉన్నాము. యీ కమిట ఎసెస్ చేసి ప్రయిసెస్ రికమెండు చేసిన వరువాత యీ ప్రయిసెస్ విరిగి పెరుగుతున్నాయి ఇతర రాష్ట్రాలలో ఉన్న రేట్లు చూచి యీ రోజు కాస్ట్ ఆఫ్ లివింగ్‌ను బట్టి రేట్లు ఉండేట్లుగా చూస్తారా?

శ్రీ యల్ లక్ష్మణదాసు :—చీఫ్ శక్రెటరి గారు డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, దానికి సంబంధించిన ఆఫీసర్సుతో ఒక మీటింగు యీ మధ్య జరిగింది. ఏ విధంగా చేయాలో నిర్ణయించారు కొద్ది రోజులలో ఇది పబ్లిష్ చేస్తారు. ఇంకా ఒకటి రెండు నెలలు వ్యవధి వుంది. తొందరగా ప్రింటు చేస్తారు.

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :—1971 లో కమిటి వేశారు పబ్లిష్ చేయడానికి ఇంకా టైము పడుతుందంటున్నారు. దాని వలన జాప్యం జరుగుతూంది ఈ సమస్య పరిష్కారంకాదు కాబట్టి వెంటనే జాప్యం లేకుండా ఇప్పుడే పబ్లిష్ చేసి అమలు చేస్తారా?

శ్రీ యల్ లక్ష్మణదాసు —ప్రభుత్వం కూడా చాలా ఆత్రుతగా ఉంది రెండు నెలల క్రితమే రిపోర్టు రాగానే వెంటనే పబ్లిష్ చేయమన్నాము ప్రభుత్వం ఆత్రుతగా ఉంది.

శ్రీ యం. ఓంకార్ :—రెండు నెలల క్రితము వచ్చిన రిపోర్టు సారాంశం ఏమిటి?

శ్రీ యల్. లక్ష్మణదాసు :—ఆ సమాచారం ఇప్పుడు నా వద్దలేదు. పబ్లికేషనులో ఉంది రేపో ఎల్లుండో చెప్పగలను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా తమరు ఆ సమాచారం ఇవ్వమని ఆదేశం ఇవ్వమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఇవ్వండి.

శ్రీ సి. వి. కె. రావు:—యీ మినిమం వేజ్ కమిటి వేశారు. అది బీదలు బ్రతికి సుఖంగా ఉండడానికా లేక చావడానికా?

శ్రీ యల్. లక్ష్మణదాసు: —అంతా బాగుండాలనే ప్రభుత్వ ఉద్దేశం.

Sri Ch. Parasurama Naidu: — It is very good that the cost of living index of the Agricultural Labourers is going to be considered and fixed up. Would the terms of reference to this Commission also include the fixation of this index of cost of living in relation to the remunerative price to agricultural commodity is to get and the Government will consider the entire data inter relation between the two?

9-20 a.m.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కమిటీ నిర్ణయం చేసింది. ఈ కమిటీ ఆంధ్రరాష్ట్రంలోని చాలా ప్రదేశాలు చూసి, అక్కడ ఉన్నటు వంటి అగ్రికల్చర్ లేబర్ కండిషన్సు చూసి నిర్ణయం చేశారు.

(శ్రీ) వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ఈ కమిటీ రిపోర్టు వచ్చిందంటున్నారు. అది ప్రభుత్వం ఆలోచనలో ఉందని అంటున్నారు. ఇప్పుడు మంత్రిగారు కొందరగా చేస్తామని చెప్పారు కాబట్టి స్టాఫ్‌ను ఏర్పాటు చేయడానికి ఏమేమి ప్రయత్నాలు చేస్తున్నారు?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాసు :—నిన్ననే యీ డిమాండుపైన జవాబు యిస్తూ చెప్పాను. స్టాఫ్ చాలదు కాబట్టి పంచాయతిరాజ్‌లో ఉన్నటువంటి బి. డి ఓ.ను, ఎక్స్‌టెన్షను ఆఫీసర్లనుకూడా నిర్ణయం చేయడం జరిగింది. తరువాత ఫైనాన్షియల్ పొజిషను బాగుంటే పెచ్చు స్టాఫ్‌నుకూడా వేయాలని ఉన్నది.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—మినిమం వేజెస్ కమిషను రిపోర్టులో ఉన్నవి ఎంప్లాయీసుకు అమలు జరుపాలని స్టాట్యూటరీ ప్రొవిజను లేదు. ఈ రిపోర్టును ప్రభుత్వం ఆమోదించిన తరువాత కంపల్సరీగా అమలుపరచాలని చేస్తే ఇంప్లిమెంటేషనులో చిక్కు ఉండదు. కాబట్టి అటువంటి ప్రొవిజను యిస్తారా? ధరలు పెరిగినప్పుడు డి ఎ. పెరుగుదలకూడా ఉంటుంది. ఈనాడు ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయి. కాబట్టి ధరల పెరుగుదలనుబట్టి డి. ఎ. లింకు చేసే పరిస్థితి వెడతారా?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాసు :—ఈ మినిమం వేజెస్ విషయంలో—రి మాసాలకు, సంవత్సరానికి డి ఎ. పెంచాలనే ఆలోచన 2 రాష్ట్రాలు చేశాయి అవి ఏ విధంగా చేశాయో చూస్తాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మినిమం వేజెస్ కమిటీ రిపోర్టులను ఇంప్లిమెంటు చేయడానికి స్టాట్యూటరీ ప్రొవిజను లేదు. అధికారరీత్యా చేయకపోతే కొన్ని చిక్కులు వస్తాయి. అవికూడా పరిశీలన చేస్తాము. యాక్టులన్నీ ఢిల్లీ ప్రభుత్వంవారిదగ్గర ఉన్నాయి కాబట్టి వారితో ఆలోచించవలసి వుంటుంది.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా, అగ్రికల్చర్ లేబర్ది స్టేట్ సబ్జక్టు.

(శ్రీ) ఎల్. లక్ష్మణదాసు :—అది పరిశీలన చేస్తాము.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—స్టేట్ సబ్జెక్టు అని మంత్రిగారికి తెలియదా?

మిస్టర్ స్పీకర్ :—తెలియదని ఎందుకు చెప్పాలి?

(నవ్వులు)

(శ్రీ) జి కోటయ్య (చీరాల) —వ్యవసాయ కూలీల కనీస వేతనం ఎంత? ఏ ఏ ప్రాంతానికి ఎంతెంత అమలులో ఉన్నాయి? ఆడవారికెంత, మగవారికెంతో వివరంగా చెపుతారా?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాసు :—ఆ వివరాలు, కమిటి రికమెండు చేసిన వివరాలు తరువాత తెలియజేస్తాను.

(శ్రీ) బి. పెచ్. విజయకుమార్ రాజు (భీమవరం) :—అధ్యక్షా, మన సమితులలో ఉన్నటువంటి పబ్లిక్ రిలేషను ఆఫీసర్సు ఖాళీగా ఉన్నారు. కాబట్టి వారిని లేబర్ ఆఫీసర్సుగా ఉపయోగించుకొని రైతులకు మినిమం వేజెస్ ముట్టేలాగ ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—అటువంటి ఆలోచనతోనే సమితులలో ఉన్నటు ఎంటి స్టాఫ్‌కు అధికారం యిస్తున్నాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (ఖమ్మం) :—ఈ వేజెస్ నిర్ణయించడానికి కొన్ని రాష్ట్రాలు ముందుకు వస్తున్నాయని మంత్రిగారు అన్నారు. కేరళ మంత్రివర్గం చేసినటువంటి రేట్సును మీరు ఆదర్శంగా తీసుకొనడానికి యోచిస్తారా ?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :—కేరళ ఒక్కటే కాదు. ఇంకా కొన్ని రాష్ట్రాలు ఉన్నాయి. అవి చూస్తాము.

శ్రీ ఎ. హనుమంతరావు (కొవ్వూరు) :—అధ్యక్షా, వ్యవసాయ కూలీల వేజ్ బోర్డ్ రికమెండేషన్సును పంచాయతీ సమితులలోని అధికారులద్వారా అమలు జరిపిస్తామని మంత్రిగారు అన్నారు. అది చాలా అన్యాయం. కాబట్టి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టమెంటు, రెవిన్యూ డిపార్టమెంటు అధికారుల ద్వారా చేయించడానికి ఆలోచన చేస్తే బాగుంటుంది.

శ్రీ జి వీరాంజనేయ శర్మ (సత్తెనపల్లి) :—అగ్రికల్చర్ మినిమం వేజెస్ అనేవి మినిమం వేజెస్ యాక్టు క్రింద జరిగిన షెడ్యూలులో ఉన్నవి కనుక అగ్రికల్చర్‌కూడా యిదివరకే స్టాట్యూటరీ శాంక్షను ఉంది కనుక దానిని అమలు చేయడానికి, క్లెయిమ్ పిటిషన్సు వినడానికి లేబర్ డిపార్టుమెంటు అఫీషియల్సుకు కాని, రెవిన్యూ డిపార్టుమెంటు అఫీషియల్సుకు కాని యిస్తే బాగుంటుంది. తాలూకాలో తహశీల్దారు దగ్గరకు పబ్లిజలు అందరూ ఎక్కువగా పోతూ ఉంటారు. కనుక తహసీల్దార్సును అథారిటీసుగా నోటిఫై చేసే విధానం ఆలోచిస్తారా ?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :—ప్రజలలో బాగా తిరుగుతూ డెవలప్‌మెంటు వర్క్సు చేస్తున్నటువంటి పంచాయతీ రాజ్ వారికి ఇస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో అది ఎక్స్‌పరిమెంటు చేసి చూస్తాము. అది సాధ్యం కాకపోతే తరువాత ఆలోచన చేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కొన్ని ఇతర రాష్ట్రాలు చేసాయి. పంజాబులో 9 రు. ల వరకు ఉన్నది. యు. పి లో ఉన్నది, కేరళలో 6.50 పైసలు వరకు ఉన్నది. వాళ్లు కూడా ఎకానమీనిబట్టి నిర్ణయించారు. అన్నింటికంటె ఐడియల్‌గా ఒక మినిమం వేజీ యాక్టును, కంప్రెహెన్సివ్ యాక్టును కేరళ తీసుకొని వచ్చినది. అది కూడా తెప్పించి చూసుకొని వారికి మేలు చేయడానికి దానిలో ఏమైనా మనం ఎడాప్టు చేయగలిగిన ప్రొవిజన్సు ఉన్నాయేమో పరిశీలించి వెంటనే చేస్తారా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లు అక్కడ ఆ రాష్ట్రంలో జరిగిన మినిమం వేజస్‌మనం నిర్ణయం చేయడం సాధ్యం కాదు. ఎందుకంటె ఏ రాష్ట్రం పరిస్థితులు ఆ రాష్ట్రానికి ఉంటాయి. ప్రయిసెస్ ఇండెక్సును బట్టికూడా పరిశీలన చేయాలని మేము అనుకొంటున్నాము. మేము ఇతర రాష్ట్రాల నుంచి సమాచారం తెప్పించి చూస్తాము.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను కాంపెహెన్సివ్ బిల్లు గురించి చెప్పాను. బోనస్, ఇతర సౌకర్యాలు అన్నీ ఉంటాయి.

మిస్టర్ స్పీకర్ :—చూస్తాము అంటున్నారు కదా.

Sri Ch. Parasurama Naidu :—Will the Hon' ble Minister be pleased to state, what are terms of referance of this Commission and whether one of the terms of reference is the point which I have suggested and thers is also a suggestion that as prices rise, there shall be a progressive rise of this wage ?

(శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని వారికి ఆ రిఫరెన్సు ఇవ్వడం జరిగింది.

Sri Ch. Parasurama Naidu :—I am asking what are the terms of reference of the Commission ?

(శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇంతకుముందు వేజ్ బోర్డులో నిర్ణయం చేసిన తేటు కొన్ని సంవత్సరాలు అయిపోయింది కాబట్టి 1971 లో ఈ కమిటీ వేసి మన రాష్ట్ర పరిస్థితులను, ధరల పరిస్థితులను, అన్నీ దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చేయాలని చెప్పాము.

Lifting Of Truck-Tyres From The P W.D. Work At Mint Compound At Hyderabad.

809—

*43?6 Q - Sri Kasani Narayana (Janagaon) :—Will the hon. Minister for Public Works Dept. be pleased to state:

(a) whether the Government are aware of the fact that certain officials working in the P.W.D. Work Shop at Mint Compound, Hyderabad lifted some truck tyres on production of an indent in the name of non-existing office, namely, Executive Engineer Inspection and Control Division, Nagarjunasagar Dam, Vijayapuri North and sold them in black market in May, 1973;

(b) whether the Government are aware of the fact that in the central Mechanical Unit at Khairtabad also a similar fruad had occurred in July, 1973;

(c) if so, the value of the tyres and tubes involved and the names of the culprits;

(d) the way in which the meterial was transported outside and whether any Government vehicle was used for the transportation;

(e) when was this matter brought to the notice of the Government and whether any non-official represented the matter and if so, the action taken thereon;

(f) the names of the officers responsible for the management of these offices and whether the fraud is the result of any conspiracy by the officials and the action taken against them; and

(g) the role of Mr. D. Venkatiah Naidu a Section Officer in both the cases?

Sri V. Krishnamurthy Naidu:—(a) Yes Sir.

(b) Yes Sir.

(c) Rs. 21, 614-34 paise; Sri D. Venkaiah Naidu, Supervisor, Transport Sub-Division, Nagarjunasagar Dam with headquarters at Hyderabad and Sri N.P. Rajeswara Rao, Stores Assistant, Central Mechanical Unit, Hyderabad.

(d) The materials were loaded in Government Lorries and transported outside the Stores' premises.

(e) Sri M. Rajendra Nath, journalist, Hyderabad and the Chief Engineer (General) P.W.D., brought the matter to the notice of the Government in their letters dated 13-8-73 and 17-8-73 respectively. The Hon'ble Member also brought the matter to the notice of the Government in his letters dated 4-11-73 and 5-6-74. The matter was entrusted to the Inspector General of Police on 1-9-73 for investigation by the Crime Branch, C.I.D. Pending investigation into the case, Sri D. Venkaiah Naidu, Supervisor and Sri N.P. Rajeswara Rao Stores Assistant, were placed under suspension with effect from 13-8-73 and 18-8-73 AN respectively.

(f) Sri K. Venkata Reddy, Genenal Superintendent, P.W.D Workshops and Stores, Hyderabad and Sri M.A. Majeed, Executive Engineer, Central Mechanical unit, Hyderabad. The question as to who were all the officers involved in the fraud could be known only after the final report of investigation by the Crime Branch is received.

(g) According to the facts now on hand, Sri D. Venkata Naidu Supervisor was the person who took delivery of the material in both the cases and transported them.

9-30 a.m.

(శ్రీ) కే. నారాయణ :— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. కేసులు జరిగిన మూడు నెలల తరువాత ఒక వెంకయ్య నాయుడు అనే అతనిని సస్పెండ్ చేశామంటున్నారు. ఒక్క వెంకయ్య నాయుడికి సంబంధించి మాత్రమే ఇంత దొంగతనము జరగడానికి అవకాశము ఉండదు. అది ఆ ఒక్కనివల్లనే సాధ్య మయ్యే పని కాదు. గవర్నమెంటు స్టోర్స్ అంటే అందులో లక్షల రూపాయల సామానులు ఉంటాయి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీరు వాళ్లందరిని కలుపుకుంటేనే గాని ఒక్క సెక్షన్ ఆఫీసరు మాత్రం చేసేదానికి అవకాశము ఉండదు. అంతే కాకుండా ఉనికిలో లేని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విజయపురి వార్డ్ ఒక ఇన్స్పెక్షన్ ఉన్నది అనేటటువంటిది లేకుండా ఇండెంట్ రావడం ఎట్లా? ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పాస్ చేయడం ఎట్లా? అసిస్టెంట్ ఇంజనీరు దానిని రిసీవ్ చేసి ఇండెంట్ ప్రకారం రిలీజ్ చేయడం ఎట్లాగు? మింట్ కాంపౌండు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీరు వీళ్లకు భాగస్వామ్యము ఇందులో ఉన్నది. అంతేగాదు మెకానికల్ సెంటరులో పనిచేసే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కూడా వాళ్లతో భాగస్వామ్యముండి తీరవలె. ఈ మైర్లు గవర్నమెంటు లారీ, అసిస్టెంట్ ఇంజనీరు. శివరాం అనే ఆయన అవుట్ పాస్ పై సంతకము చేసి తీసుకుపోవడం

జరిగింది. కనుక ఒక్క వెంకయ్యనాయుడిని సస్పెండ్ చేశాము. మేము ఇది పోలీసుకు ఇచ్చాము అంటే జరిగేది కాదు. అందుచేత ఎవరో బయటి వాళ్లకు తెలిసి ఇన్ ఫర్మేషన్ ఇచ్చిన తరువాత ఎన్‌క్వయిరీచేసి ఒక్కరిని సస్పెండ్ చేసినామంటున్నారు. ఈ నాడు అక్కడ గవర్నమెంటుది లక్షల రూపాయల మెటీరియల్ ఉంటాయి కనుక ఈ రాకెట్‌లో మొత్తము భాగస్వాములైన అధికారుల అందరి మీద యాక్షన్ తీసుకోడానికి ఎ. సి. బి. వాళ్లకు ఇది ఇమ్మీడియేట్‌గా ఇస్తారా? దానికి గాను వాళ్లందరిని సస్పెన్షన్‌లో ఉంచడం గాని లేక దూరముగా ఉంచడం గాని Departmental Action ద్వారా చేస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:— అధ్యక్షా, ఎవరెవరు ఇందులో ఇన్‌వాల్వ్ అయినారో వారందరిపైన, రుజువైన అందరిపైన కూడ, ఎవరిమీద ఏమీ అభిమానము లేకుండా, యాక్షన్ తీసుకొంటాము. ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు అది రిపీల్ అయిన తరువాత తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము. ఇప్పుడు ఈ వెంకయ్యనాయుడు అనే అతను పది సంవత్సరములనుంచి అక్కడ సూపర్ వైజరుగా ఉంటూ ఈ ట్రాన్స్ పోర్టు చేస్తూ ఉన్నటువంటివాడు. అంతకుముందు ఏమీ చేసిఉండలేదు. అందుచేత ఈ వెంకయ్యనాయుడు సనాతనంగా వస్తూ ఉన్నటువంటివాడు. ఒక ఫ్రాడ్ రిక్విజిషన్ తీసుకువచ్చి ఈ పర్మిట్ తీసుకొని ఇస్యూ చేశారు. దాని పైన.—వెంకయ్యనాయుడు ఒక చాంట్లో తన పేరు పెట్టి సంతకము పెట్టాడు. ఇంకొక దగ్గర ఇంకొక పేరు, జె. పి. రెడ్డి అనే పేరుతో సంతకము పెట్టేటప్పటికి అక్కడ ఉండేటటుంటి స్టోర్ కీపర్ తెలిసి ఉండి కూడ చెప్పలేదు కాబట్టి అతనిని ఇప్పుడు సస్పెండ్ చేశారు. మిగతావాళ్ల పైన ఎన్‌క్వయిరీ జరుగుతున్నది, తప్పకుండా వాళ్ల పైన యాక్షన్ తీసుకొంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ:— ఇప్పుడు స్టోరులో వున్న సామాను పోయింది కదా? మరి సామాను పోయిందని మొత్తము స్టోరు అంతా స్టాక్ అకౌంటు తీసుకొన్నారా? తీసికొనిఉంటే ఇంతే తెలిందా? తీసుకోకుండాఉంటే మళ్లి తీసుకొంటారా? బహిరంగంగా ఈ ఇండెంటు సామాను బయటికి వెళ్ళాలంటే వారు చెప్పినట్లు ఇది ఒక వ్యక్తి ద్వారా వెళ్ళలేదు. అరడజను చేతులు మారుతాయి. అటువంటప్పుడు ఆ అరడజనుమందిని ఎందుకు సస్పెన్షనులో పెట్ట లేదని? అందులో లక్షల రూపాయల విలువవున్నటువంటి సామాను ఉన్నప్పుడు ఇంతే పోయిందని మీకేమైనా వివరాలు తెలిసినాయా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— అసలు మొట్టమొదటి ఈ రిక్విజిషన్ ప్రూఫర్‌గానే తీసుకొనివెళ్లాడు అతను. రిక్విజిషన్ మీద ఇచ్చినటువంటి ఎక్జిక్యూటివ్ ఇంజనీరు పేరు కన్పడకుండా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్టాంపు వేసి తీసుకువెళ్లాడు. తరువాత ఆ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు లేడు, ఆడివి ఇన్ కూడ లేదు. పది సంవత్సరాల నుంచి ఇతను ఈపని చేస్తున్నాడు కాబట్టి, దీనిపైన ఇన్‌చార్జు సూపర్ వైజరుగా ఉన్నాడు కాబట్టి అతనిని సస్పెక్టు చేయకుండా మొదటి కన్‌సైన్‌మెంటు ఇవ్వడం జరిగింది. రెండవది వచ్చివ తరువాత, ఇతను మళ్ళీ తీసుకుపోతూ ఉండినప్పుడు ఆ లారీ డ్రైవరుకు ఇతనికి సరిపోకవెంటనే ఆ లారీ డ్రైవరు ఫోను చేశాడు. అప్పుడు దానిపైన డిటెక్టు చేసినాము. చేసినప్పుడు

వెరిఫై చేసుకొంటే మొదట చేసింది, ఇది, రెండూ తేలినాయి. అంటే ఈ రెండు రిక్విజిషన్స్ మీద తీసుకొన్నటువంటివి మాత్రమే పోయినాయని తేలింది. వేరే ఏమీపోలేదు.

(శ్రీ కె. నారాయణ:—ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరుమీద దొంగ సంతకము ఈ వెంకయ్యనాయుడు పెట్టాడు అన్నారు. ఆ పెట్టిన సంతకం ఎవరిముందు పెట్టాడు, మజీద్ ముందర, దానికి కన్‌సర్న్‌డ్ ఎ ఇ. నారాయణమూర్తి ముందర పెట్టాడు కదా. వెంకయ్యనాయుడు తమ ఆఫీసులో పనిచేస్తున్నాడు, అతను పి. జె. నాయుడు అని సంతకం పెట్టినాడో లేక పి. జె. రెడ్డి అని సంతకం పెట్టినాడో ఈ రెండు తప్పుడు సంతకాలు పెట్టినాడు అనేవిషయం వాళ్ళకు తెలిసి ఉంటే జరిగినట్లుగదా! కుట్రలో భాగస్వాములై బయట పెట్టలేదా? లేక వెంకయ్యనాయుడు తమ ఆఫీసులో పనిచేసేవాడని తెలియకుండా వున్నదా? రెండవది, శివరావు అనేటటువంటి అసిస్టెంట్ ఇంజనీరు ఆయన గేట్ పాస్ మీద సంతకం పెట్టి గవర్నమెంటు లారీని తీసుకొని చక్కగా చీకటి బజారుకు తీసుకుపోయినాడు. ఆయన భాగస్వామిగాబట్టి ఆ లారీ బయటికి పోగలుగుతుంది. ఎందుకంటే అసిస్టెంటు ఇంజనీరు శివరావుకు తప్ప ఇంకెవరు ఆ గవర్నమెంటు లారీ తీసేదానికిలేదు. ఆయన సంతకం పెడితే తప్ప ఆ లారీని అవతలకు పోనివ్వరు. అటువంటప్పుడు ఈనాటికి అతనిని ప్రభుత్వం ముద్దు పెట్టుకొంటున్నారు అందుచేత వీళ్ళందరినీ ఆ ప్రక్కఉంచి వెంకయ్యనాయుడిని తొలగించినామంటే ఘనతలేదు. అసలు వారు వెంకయ్యనాయుడుతో ఒకరితోనే వొప్పించుటకు కుట్రచేసి ఆయనతో డబ్బు 80 వేల రూపాయలు కట్టించి వీరంతా తమకు తెలియనట్లుగా నగ్నసత్యాన్ని కప్పిపెడుతున్నారు. వీరందరిపై ఇమ్మీడియేట్ యాక్షన్ తీసుకోకపోతే ఇక గవర్నమెంటు స్టోరు మిగిలిఉండదని మనవిచేస్తున్నాను.

స్వంతంగా వ్యవసాయం చేసుకుంటాను అని ఏ భూస్వామి ఐనా ముందుకువస్తే కౌలుదారు ఎగరలుకోవాలి. ఏ భూస్వామి ఊరుకుంటాడు? కౌలుకు ఇస్తాను అనే భూస్వామి ఎవరు వుంటాడు? ఇప్పటికే వెళ్లగొట్టారు. కళా వెంకటరావుగారి పుణ్యమా అని మేము భూసంస్కరణలు తేబోతున్నాం అని ఊరూవాడా చెబుతూ పోతే భూసంస్కరణలు వచ్చేది లేదు. చచ్చింది లేదు కాని కౌలుదారులను మాత్రం వెళ్లగొట్టారు. ఇప్పుడు మరొక కన్సెషన్ ఇస్తున్నాడు. ఈ చట్టం వచ్చిన ఆరు నెలల లోపల స్వంత వ్యవసాయం చేసుకుంటాను అంటే కౌలుదారు వదులుకోవాలి. మరల ఎగిరిమెంటు చేసుకుంటే ఆరు సంవత్సరాలు చెల్లుతుందట. మరల ఎగిరిమెంటు చేసుకుంటారా ఎవరైనా? ఎందుకు చెబుతారు మంత్రిగారు? కృష్ణాజిల్లాలో తీసుకోండి. అక్కడ లిఖితమైన కౌళ్లు ఎంతమందికి ఉన్నాయో చెప్పండి. రిజిస్టర్డ్ కవుళ్లు ఎక్కడా లేవు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం తీసుకుంటారు. అలవాటు చేస్తున్నట్లు ఉంటుంది. కౌలుదారులు బలంగా ఉన్నచోట్ల, ఎంతోకాలంగా కౌలుచేస్తున్నానని భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడితే, కమ్యూనిస్టుపార్టీయో మరొక పార్టీయో కౌలుదారులకు అండగా నిలబడితే, అటువంటి అవకాశం కూడా లేకుండా చట్టం వచ్చిన ఆరు నెలలలోపల దరఖాస్తు పెట్టుకొంటే వదలివేయాలి అంటున్నారు. కౌలుదారీ చట్టంద్వారా కాగితాల మీద హక్కు ఇవ్వడం తప్ప, కౌలుదారులకు అవకాశం కలిగించామని చెప్పడం తప్ప, కౌలుదారులను వాస్తవానికి వెళ్లగొట్టే పరిస్థితి ఉంది తెలంగాణా చట్టంలో నెం. 8 కిందఅనుకుంటాను 10 సంవత్సరాల కౌలు ఉంది. 10 సంవత్సరాలకు కౌలు ఇస్తే తెలంగాణాలో చెల్లుతుంది. ఆంధ్రపాంతంలో 6 సంవత్సరాలకే ఉండాలి. ఈ తేడా స్పష్టంగా కనపడుతోంది. ఆంధ్రపాంతంలో స్వంత వ్యవసాయం చేసుకుంటాను, పంట ఆఖరుకు నా పొలం వదిలిపోవాలంటే కౌలుదారు పోవాలి. తెలంగాణా చట్టం కిందఒక సంవత్సరం ముందుగా కౌలుదారుకు నోటీసు ఇవ్వాలి. ఈ అవకాశం ఆంధ్రపాంతంలో ఎందుకు ఇవ్వలేదు? ఆంధ్రపాంత చట్టంలో కూడా కౌలుదారును వెళ్ళగొట్టాలంటే ఒకసంవత్సరం ముందుగా నోటీసుఇచ్చే బాధ్యతను ఉండాలి. ఆంధ్రపాంతచట్టంలో ఇప్పుడు పరిహారంపెట్టినదాని పరిహారం ఫిక్స్ చేసిన రెంట్ కట్టాలి అన్నారు. గ్రోస్ ఫార్మర్స్‌లో 30 శాతం, 25 శాతం భూమిని బట్టి పెట్టారు. తెలంగాణాచట్టంలో డబ్బు లేకపోతే ఆ రోజున మార్కెట్టులో ఉన్న ధరను అనుసరించి ఏ సరుకును ఇచ్చినా దాని క్రింద తీసుకోవాలని ఉంది. కమోడిటీ కాని కాష్ కాని అని ఉంది. కౌలుదారుకు మార్కెటు రేటునుకట్టి సరుకును ఇచ్చే అవకాశం ఇచ్చారు. ఆ అవకాశం ఆంధ్రపాంతంలోను కౌలుదారులకు ఎందుకు ఇవ్వకూడదు? మొత్తం ఇదంతా చూస్తే, బలిసిన వర్గాలకు కౌలుదారులకు మేలు చేయ బోతున్నాం అని పదే పదే చెప్పే మంత్రివర్గం తెచ్చిన ఈ బిల్లు కంటె 10-15 సంవత్సరాల క్రితం తెచ్చిన తెలంగాణా చట్టం 50 రెట్లు, వంద రెట్లు మెరుగ్గా ఉందని చెప్పవలసి ఉంది. అంతకంటె అభ్యుదయకరమైన చట్టం తెచ్చేబదులు అంతకంటె తక్కువ పద్ధతిలో తెస్తున్నారు. ఈ చట్టంలో రాష్ట్రపతి సవరణ ప్రకారం కరువు వచ్చినా, వర్షాభావం వచ్చినా, వరదలు వచ్చినా తగ్గించాలని

చెప్పారు. తెలంగాణా చట్టంలో స్పెసిఫిక్‌గా కరువు కాటకాలు వచ్చినప్పుడు తగ్గించాలని మాత్రమే కాక ప్రభుత్వం కరువును ప్రకటిస్తే ఏ మొత్తంలో శిస్తు రెమిషన్ ప్రకటిస్తారో, ఆ మొత్తంలోనే కౌలులో కూడా రిమిషన్ ఇవ్వాలని చెప్పారు. వరదలవల్ల వారుల వల్ల భూసారం తగ్గిపోతే రెండు మూడు సంవత్సరాలు తరువాత ఆ కారణంగా కూడా తగ్గించాలని చెప్పారు. ఇంత అభ్యుదయకరమైన చట్టం గురించి రాష్ట్రపతి సవరణలలో ఎందుకు చెప్పరు? భూసారం తగ్గిపోయిన కారణంగా కరువు వస్తే ఏ పద్ధతిలో రెమిషన్ ఇస్తారో దానిని ఆధారంగా కౌలుదారుకు కౌలు ఆటోమెటిక్‌గా తగ్గించే పద్ధతి ఎందుకు పెట్టరు? ప్రొవిజి పిటిషన్ పెట్టుకోవాలట. ఎవరు తీసుకుంటారు? ఎప్పుడు విచారణ అవుతుంది? పైగా కోర్టులకు 15 రోజుల ముందు తెలియచేయాలి అంటున్నారు. తహసిల్దారు చూసేది ఎప్పుడు? రిమిషన్స్ ప్రభుత్వం ప్రకటిస్తూనే ఉంది కదా. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్క మొరిగినట్లు ఉంటుంది ప్రభుత్వం ప్రకటించడం కూడా. కరువు వచ్చి తిరిగి వర్షాలు వచ్చిన తరువాత కరువు అంటారు. పరిస్థితి నిర్ణయమే ఆలస్యమైనపుడు, ప్రభుత్వం ఏ మేరకు శిస్తు రిమిషన్ ఇస్తుందో ఆ మేరకైనా ఎందుకు చేయరు. ఈ సంవత్సరం గోదావరి జిల్లాలలో జరిగింది ఏమిటి? బడ్జెటు చర్చలలో కూడా పదేపదే చెబుతూ వచ్చాం. 1969,1970 సంవత్సరాలలో వరదలు వచ్చి పంటలు పోతే, ఈ రోజు రైతులనుంచి వసూలు చేస్తున్నారు. లేకపోతే భూములు వదిలిపెట్టండి అని ఛేదఛారీని వెళ్ళగొట్టడం చూస్తున్నాం కరువు కాటకాలు కారణంగా కౌలు తగ్గించే విషయంలో ఆంధ్ర ప్రాంత చట్టానికి తెలంగాణా చట్టానికి తేడా ఉందనేది స్పష్టం. మరొక చిత్రం ఏమిటంటే-మినహాయింపులు. పండ్ల తోటలకు మినహాయింపు, బీడు భూములకుకూడా మినహాయింపు. ఏ భూమి ఐనా ఎక్కువగా ఉంటే ప్రభుత్వపు గడ్డికి ఉంచాను అంటే కౌలుదారీ చట్టం క్రిందకు రాకపోతే వేసవానికి వచ్చేది ఏమిటి? సీలింగ్ చట్టంలోకూడా పండ్లతోటలను మినహాయించాలని అనుకుని ఎక్కడో నాలుగు చెట్లు వేసి పండ్ల తోట అంటాడని దానికి కూడా మార్జిమం పెట్టారు. కౌలుదారీ చట్టంలో తోటలు, బీడు భూములు. దేవాదాయ ధర్మాదాయ భూములు-ఇవేవీ చట్టం పరిధిలోనికి రాకపోతే వచ్చే భూములు ఏమిటి అనేది ఆలోచించాలి దీని విషయంలో రెండు ప్రాంతాలకు వర్తించేటట్లు సమగ్రమైన చట్టాన్ని రాడికల్‌గా తీసుకురావలసి ఉంటుంది. చాలా కొద్ది వ్యవధిలో దీనిని తీసుకువస్తున్నారు. దీనికి సీలింగ్ చట్టంతో సంబంధం ఉంది. తెలంగాణా చట్టంతో సంబంధం ఉంది. వీటిని కో-ఆర్డినేట్ చేసుకుని చూస్తేనే తేడా తెలుస్తుంది. తెలంగాణా చట్టంలో ప్రొటెక్టెడ్ టెనన్సీ అనేది ఉంది. ఆంధ్ర ప్రాంతంలో ప్రొటెక్షన్ ఏమి ఉంది? లాండ్ సీలింగ్ చట్టం క్రింద భూమి అదనంగా ఉంటే కౌలుదారు క్రింద ఉంటే కౌలుదారు ఖరీదు చేసుకోడానికి అవకాశం ఉంది. తెలంగాణా చట్టంలో కట్టే భూమి శిస్తు బేసిస్ మీద దానికి ఇన్ని రెట్లు రెంట్ అని దానికి ఏ ఐదు రెట్లో ఇస్తే భూమి కొనుక్కోవచ్చునని ఉంది.

4-40 p.m, దరఖాస్తు పెడితే తప్పనిసరిగా యివ్వాలన్నారు. ఆంధ్ర యాక్టు వచ్చేసరికి

ప్రొడ్యూసు మీద అన్నారు. తెలంగాణాలో 18 సంవత్సరాలవరకు యిన్‌స్టాల్మెంట్సులో కట్టినట్లయితే ఆ భూమి యివ్వవచ్చునన్నారు. మన దానిలో 10 యాన్యువల్ యిన్‌స్టాల్‌మెంట్స్ అన్నారు. ఏ రూపంలో చూసినప్పటికి తెలంగాణా ఆక్టుకు యింకా సవరణలు తీసుకువచ్చి విప్లవాత్మకంగా అనండి రాడికల్‌గా అనండి, ఏ మాట ఉపయోగించినప్పటికి ఆ విధముగా తేవలసిన పరిస్థితులలో లేలేదు సరికదా అంతకంటె అధ్వాన్నమైన పరిస్థితిలో ఉందనేది స్పష్టంగా కన్పిస్తున్నది. కొనెంటు కొనుగోలు చేసినప్పుడు కాస్ట్ ప్రయిస్‌కు రెట్టింపు—దానిలో మరొకటి ఉంది. పేదలకు యిండ్ల స్థలాలు యిస్తామని పదే పదే చెబుతున్నారు. అట్టఅడుగున ఉన్న జాతులకు యిస్తామని చెబుతున్నారు తెలంగాణా ఆక్టులో స్పష్టంగా ఉంది ఎవరైనా సరే కౌలుదారి భూమిలో పేదల యిండ్లు ఉంటే వారిని ఎవిక్టు చేయడానికి వీలు లేదని స్పష్టంగా ఉంది, ఇప్పుడు సెక్షను చెప్పలేనుగాని చానిలో స్పష్టంగా ఉంది. దేవస్థానం భూములలో దేవుడు సొంత వ్యవసాయం చేయలేడు కదా. అక్కడ పేదవారు యిండ్లు వేసుకుంటే దానికి రేట్సు నిర్ణయించి సోషల్ వెల్ఫేరు నిధులనుంచి యివ్వడానికి బదులు బుల్‌డోజర్సును పోలీసులను తీసుకువచ్చి దున్నించి ఆక్షను పెడుతున్నది. ఆక్షనులో ఎవరు కొనగలరు? భూస్వాములు కొంటారు, స్పెక్యులేషను చేసే బిజినెస్ చేసేవారు కొంటారు. తెలంగాణా ఆక్టులో పేద వర్గాలు వేసినటువంటిది ఖాళీ చేయించడానికి వీలులేదు, హక్కు యిచ్చినామని స్పష్టంగా ఉంది. ఇండ్ల స్థలాలు కనీసమైన హక్కు యివ్వడానికి రాజా సాగినూర్య నారాయణరాజుగారు మాకు సంబంధం లేదు, ఫాట్టం శ్రీరామమూర్తిగారిని అడిగి తెచ్చుకోండని బుల్‌డోజర్సుతో పని చేయిస్తున్నారు. వారికి యిండ్ల స్థలాలు యివ్వడానికి రయారుగా లేరు. ఉపన్యాసాలలో మాత్రం దళితవర్గాలని, షెడ్యూలు కులాలని, షెడ్యూలు జాతులని, హరిజనులని గిరిజనులని పేర్లు మాత్రం బ్రహ్మాండంగా పెట్టారు. ఇండ్ల స్థలాల విషయంలో మాత్రం భూమి యివ్వడం లేదు. వారికి యిండ్లు లేకుండా చేసే కార్యక్రమం పుచ్చుకుంటున్నారు. వారికి యిండ్లు యివ్వడానికి అవకాశం యివ్వాలి. కాస్టు ప్రైస్ నిర్ణయించి ఆది తగ్గించాలి. ఆంధ్ర తెలంగాణా ఆక్టులను సమన్వయం చేయాలి. ఇంటిగ్రేషన్ కావాలంటే పేదలకు సహాయం చేయాలంటే పేదల సంపూర్ణ విశ్వాసం చూరగొనాలంటే సమగ్రమైన చట్టం తేవాలి. వెంటనే భూ సంస్కరణల చట్టం తీసుకు వచ్చి సమన్వయం చేయాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

Rao:—Sir, I raise a point of order.

Mr. Speaker:—At this stage ?

Sri C.V.K.Rao:—The point of order concerns about this thing. The Bill has gone to the President for his approval with amendments. Well, from the President it has come back to this House with the message to the Speaker. And that covers under Rule 132 of the Rules of Procedure. In rule 132:

"Where a Bill which has been passed by both the Houses of the Legislature of the State is returned to the Assembly under Art. 200 and 201 of the Constitution with a message requesting that the Assembly will reconsider the Bill or any specific provisions there of or will consider the desirability of introducing such amendments as may be recommended in the message, the speaker shall endorse the message on the Bill and shall communicate the same to the Assembly."

Under this.....the Speaker has got powers. Now, the President's message to the Governor is placed before this House.

In sub rule (2) of 132, it is like this "After the Speaker has communicated the message to the Assembly, any member may move that the Bill be taken into consideration. Thereafter the ordinary procedure of the Assembly in regard to Bills shall, so far as may be and in so far as such procedure is not inconsistent with the provisions of this rule, apply."

So, for consideration of that, after a Message has been received, what are the amendments that are to be made, etc., a Member has to move. Under Rule 132 (3) also it reads like this— "where such message relates to any specified provisions of a Bill or the desirability of introducing particular amendments in the Bill, the point or points recommended for reconsideration or the amendments recommended shall be put before the Assembly by the Speaker and shall be discussed and voted upon in the same manner as amendments to a Bill or in such other ways as the Speaker may consider most convenient for their consideration by the Assembly."

These are the amendments. These amendments are now moved in the form of amendments to the Bill, and as such it is an amending Act to a particular thing. It is specicfially said that Amendments to the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1970 as passed by the Legislature. Therefore, if the Minister has now

placed it before this House as an amending Act to that particular Bill because the President has suggested certain changes for consideration....

Mr. Speaker :—Where is the Act? The Bill was sent for his consent. That is all.

Sri C.V.K. Rao :-We have Passed the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1970. It was that particular piece of legislation we are amending. That Act we are amending in view of the President's suggestions. So, it is as though we are considering amendments to an Act. The whole thing has to be properly looked out.....

Mr. Speaker:—It is not all like that. The Amending Bill was sent to the Governor as passed by the Houses for the consent of the Governor and the President. At that stage, it has been sent back suggesting some Amendments and for consideration of the House. That Bill has not become an Act. It is still there as a Bill. That has come back from the president for consideration of the House and that is before the House now.

Sri C.V.K. Rao:—That has come before this house. Entire 4-50 p.m.
thing has to be moved. It is said that the Bill did not receive any assent at all. When that is the position, naturally the Bill has to be introduced with those amendments.

Mr. Speaker:—We have a precedent in this House. It is with regard to the Land Reforms Bill.

Sri C.V.K. Rao:—At that particular moment I was not in the House fortunately or unfortunately. But I was only guided by the Rules that have been framed. When it has come back any Member, not necessarily the Member of the Treasury Benches have got to move. He has got to adopt a procedure as though he adopts a procedure with regard to Bills. He has got to introduce the Bill here. Particular amendments have to be taken into account. We must discuss this. See Rule 132, sub rules 1, 2, 3. We know that the Government in view of its enormous strength is not so much worried about the procedure, it has got to follow. But I would request the Government to have respect to Law. The Chair would like to be guided by the House. If the Chair gives an Order and if any Member would like to seek a clarification the Chair does not question it.

Sri Ch. Parasurama Naidu:—Mr Rao is casting a slur on the Chair itself. Whether it is legal or illegal the Hon. Speaker is permiting it to get through.

Sri C.V.K. Rao:—The Members would like to change their place as and when it suits their convenience. How can the hon Speaker help it?

(శ్రీ) జె. వెంగళరావు :—మాకు శ్రమ లేకుండా వారి ప్రక్కనే వున్నారు. పరసు రామనాయుడుగారు.

Sri C.V.K. Rao (Turning to Sri Ch. Parasurama Naidu):—This old man is coming into trouble with me Sir. I want to draw your attention. It is up to you. I leave the matter to you. You ask the Government to go ahead with it. Even then we can carry on the discussion. There is a definite provision on this. Sir, I abide by your ruling Sir.

Mr. Speaker:—This is not the first time that we are taking this sort of thing for consideration in the House. Last time also we followed the same procedure. This is most convenient way that I have found. I am adopting the samething. This is not at all new. I hope we can proceed with the work.

(శ్రీ) యమ్. వి. కృష్ణారావు :—మూవ్ చేశాము. డిస్కషన్ అవుతున్నది మరల ఏమి కన్సిడరేషను?

(శ్రీ) సి. వి. కె. రావు :—ఏ విషయమైనప్పటికి న్యాయ విధానములో వెళ్లాలి కదా. ఇప్పుడైనా కాని, రేపు అయినా కాని అయిపోయిందని కాదు. ప్రజాస్వామ్యానికి యిబ్బంది కాకూడదు. ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—బాగానే దృష్టికి తీసుకువచ్చారు. బాగానే వుంది.

(శ్రీ) యం. ఓంకార్ :— అధ్యక్షా; ఈసవరణలు గుడ్డిలో మెల్లలా వున్నప్పటికి నేను వీటిని బలపరచడం జరుగుతుంది. కాని ఒక విషయం మాత్రం చెప్పవలసి వస్తున్నది. 1956 లో చేసిన చట్టం యిది. 1970 లో ఒకసారి సవరణ జరిగింది. 1974 లో ఇంకొక సవరణ జరుగుతున్నది. అంటే సుమారు 18 సం.ల జీవితం వుండినది. 18 సం. ల జీవితంలో ఈ చట్టం మూలంగా బాగుపడిన కౌలుదారు

లొక్కరైనా వున్నారా అనేది నా ప్రశ్న. అసలు ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత పెద్దఎత్తున కౌలుదారులను తొలగించి, వారితో కొన్ని ఒప్పందాలను తీసుకొని ఏమైనప్పటికీ కూలికనో, జీతానికనో వున్నట్లు భూస్వామే సొంత సాగు చేస్తున్నట్లు ఎవరైనా వచ్చి అడిగినపుడు చెప్పే ఏర్పాటు చేసుకొన్నారు. కనీసం పాలుకి వున్నట్లుగాగాని, కూలికి చేస్తున్నట్లుగాకాని చెప్పుకొనే స్థితిలేకుండా కౌర్రరైజు చేసి చేశారు. వరల్డ్ బ్యాంక్ వారు పశ్చిమ గోదావరిజిల్లాలో సర్వే చేస్తే తేలినది ఏమంటే నూటికి 80 మంది కౌలుదారుల నుంచి తొలగించబడ్డారని, ఆంధ్రదేశంలో కౌలుదారి చట్టం మూలంగా ఏ కౌలుదారు లాభపడలేదని స్పష్టముగా, వైట్ అండ్ బ్లాక్‌లో ప్రకాసిపెట్టారు. ఈ సవరణ శవానికి శృంగారం చేసినట్లుగా వుంది. బేఖలయిన కౌలుదారులందరిని తిరిగి వారి భూముల మీద కూర్చోపెట్టే స్థితి రావడంలేదు. ఒరిజినల్ చట్టం పాస్ అయిన 18 సం.ల తరువాత రాజకీయంగా చూసినపుడు ఈ నాడు ఏస్థితి అంటే వ్యవసాయంలో పెట్టుబడిదారీ భూస్వామ్య సంబంధాలు పెరుగుతున్న దశ, పాలకవర్గం సోషలిజంను ప్రబోధం చేస్తున్న దశ. ఈ దశలో భూస్వామ్య విధానం రద్దు అనేది చాల ముఖ్యము. ఈ కౌలుదారీ చట్టాన్ని ఈవిధంగా యిప్పుడు తీసుకురావడం అంటే భూస్వామ్య విధానం రద్దు చేయడానికి సిద్ధముగా లేము అని చెప్పుకోవడానికి ఇంకొక రూపం తప్ప ఇంకేమి కాదు. ఇప్పుడున్న కౌలుదారులను తాము దున్నే భూములకు యజమానులుగా చేసే నిర్దిష్టమైన ప్రతిపాదన ఇందులో కన్పించడం లేదు. కొందరు డబ్బే యిచ్చి కొనుక్కోవచ్చునన్నారు. కౌలుదారులనేవారు దీనిక్రింద ఎవ్వరూలేరు. ఎవరైనా మిగిలితే, పట్టా అయితే గియితే అన్నట్లుగా వుంటుంది. ఈనాడు కౌలు పద్ధతి రెండురకాలుగా వున్నది. ఇదివరకు జమీందారులు వున్నప్పుడు వేరలకు సాగుచేయడానికి యిచ్చేవారు. ఇప్పుడు అది కాదు అమలులో వున్నది. దానికి విరుద్ధముగా వున్నది. లాండ్‌లార్డు వేదవారి భూములను, తీసుకొని పెద్దఎత్తున చెరుకు, పొగాకు, ప్రత్తి వేస్తున్నారు. ఎదురు తిరిగింది. భూస్వాములే కౌలుకు తీసుకొని చేసే పరిస్థితి వస్తున్నది. ఎందుకు వస్తున్నది అంటే వ్యవసాయంలో కేపిటలిస్టిక్ ఔట్ లుక్ చూపించబడుతున్నది. కొన్ని రోజులైనవ్వటికి ఆ భూమిను తీసుకొనేదానికి ఉపయోగిస్తుందనేది నిర్దిష్టము, నిర్వివాదమైన అంశం. భూస్వామ్య విధానమును రద్దుపరచడానికి కొన్ని గీటురాళ్లు తీసుకోవాలి. ఎవరైతే కౌలుదారులుగా వున్నారో వారందరిని ఆయా భూములకు యజమానులుగా చేయాలి. స్వయంగా కాయకష్టం చేసేవారిని మాత్రమే రైతుగా గమనించాలి. పాలేళ్ళను పెట్టుకొన్నా తాను కూడ స్వయముగా సాగుచేసేవారయితే ఫరవాలేదు.

మిస్టర్ స్పీకర్:— దున్నేవారికే భూమి అంటారు.

శ్రీ యం. ఓంకార్:— పాలేళ్ళతో పాటు తాను కూడా శారీరకంగా కష్టం చేస్తే ఫరవాలేదు. పాలేళ్లను పెట్టి బయట కులాసాగా తిరుగుతున్నవారు పరాన్నభుక్కుల్లాగ భూమిని కలిగివుండడానికి వీల్లేనివారు. అటువంటివారు

ఇప్పటివరకు జరిగిన పరిశీలనలలో ఇట్లా వున్నట్లు తెలుస్తున్నది. రెండుకార్టు పండే మాగాణి అయితే 10 ఎకరాలు, ఒక కారు పండే మాగాణి అయితే 15 ఎకరాల వరకు మించినవారు శారీరకంగా కష్టం చేయలేరు ఎక్కడైనా ఎక్సెప్షన్స్ వుండవచ్చు. కనుక ఆరకంగా 10, 15 ఎకరాలపైన వున్నవారిదగ్గర కౌలుదారులను అందరిని వెంటనే ఆభూములకు పట్టేదారులుగా ప్రకటించవలసి వుంటుంది. దీనికి క్రిందవున్నవారు అంటే 5—15 ఎకరాల లోపల భూమిగల రైతుల దగ్గర కౌలుదారులుగా వున్నట్లయితే ఆభూస్వాములకు మార్కెటురేటు కాకుండా కొంత నష్టపరిహారం యిచ్చి ఆభూమి ఈ కౌలుదారులకు దక్కేటట్లు చూడవలసివుంటుంది. ఇంతవున్న చిన్నవారు — ఉదాహరణకు బడిపంతుళ్లు, నౌకర్లు, విధవరాండ్రు, అనాథలు ఏదో రెండు మూడు ఎకరాలు వున్నవారు కౌలుకు ఇస్తే వారు స్వయంగా సాగుచేసుకుంటూ కౌలుదారుకు భూమి లేకపోతే సగం ఇవ్వవలసి వుంటుంది కౌలుదారుకు సగం భూమికి మార్కెటు రేటు కట్టవలసివుంటుంది భూభాగంలో అది కూడా చేసుకోలేనప్పుడు గవర్నమెంటు మార్కెటు రేటు కట్టి భూమిని తీసుకుని కౌలుకు ఇవ్వాలి. ఈ రకమైన మార్పులు చేస్తే తప్ప అటు కౌలుదారుకు, ఇటు మన ప్రజల అవసరాలు తీర్చడానికి వ్యవసాయంలో మార్పులు తేవడానికి ఉపయోగపడవని నివేదిస్తున్నాను. దేవస్థానపు భూముల విషయంలో ఒక మాట చెప్పాలి కొన్ని చోట్ల దేవస్థాన ట్రస్టీలు, భూస్వాములు కూర్చుని చెలాయిస్తున్నారు. వాటిలో అన్ని రాజకీయాలు ప్రవేశిస్తున్నాయి ఇదివరకు ఎసంబ్లీలో వాగ్దానం చేసినట్లుగా దేవుడికి యేదో ఏదైనా ఏర్పాటు చేసి ఆ భూమిని భూస్వామి జాబితాలో చేర్చకుండా, భూస్వామిని తొలగించి వేద వారికి ఇచ్చేటట్లుగా సమగ్ర శాసనం తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—అధ్యక్షా, ఒకవిషయం గురించి బిల్లు ప్రవేశపెట్టిన మంత్రిగారు స్పష్టం చేయవలసివుంది. బ్రిటిష్ వారు మన దేశం వదలిపోయినా వారి మనస్తత్వం మనలో పోలేదని పదే పదే మనవిచేస్తున్నాను అది దీనిలో కూడా ప్రతిబింబిస్తున్నది. సమగ్ర ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత అంతా కలసి పోవటానికి ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి ప్రయత్నం చేస్తున్న ఈ రోజుల్లో ఇంత కాలం అయిన తరువాత కూడా ఒక సమగ్రమైన కాంప్రెహెన్సివ్ టెనన్సీ యాక్టు ఎందుకు తీసుకురావడంలేదో మంత్రిగారు సమాధానం చెప్పవలసి వుంది దానిలో వున్న ఇబ్బందులు ఏమిటో కూడా చెప్పవలసివుంది. హైక్కి క్యాన్సిల్ యాక్టు విషయం వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. ఈ ప్రాంతంలో ఒక చట్టం, ఆ ప్రాంతంలో ఒక చట్టం వుంది, రెండూ కలసి ఒక కాంప్రిహెన్సివ్ యాక్టు తీసుకువస్తామని చెప్పారు. అటువంటి ప్రయత్నం మంచిదే, అలా చేయాలనీ కోరుతున్నాము, అటువంటి ప్రయత్నం టెనన్సీ యాక్టు విషయంలో ఎందుకు చేయలేదో మంత్రిగారు చెప్పాలి. నేను కొన్ని ఎమెండ్ మెంట్స్ ఇచ్చాను. సెక్షన్ 10 లో ఒక విషయం చెప్పారు. "Every lease subsisting at the Commencement of the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Act, 1974, shall be deemed to

be in perpetuity." ఇప్పటికే కౌలుదారు వుంటే అది శాశ్వత కౌలుగా భావించవలసివుంటుందని చాని అర్థం. ఇకనుండి ఎంత దారుణకాండ దేశంలో బయలుదేరుతుందో వూహించండి. దాదాపు నూటికి 80 మంది కౌలుదార్లు వ్రాతపూర్వకంగా కౌలుకు లేనివారు, రేపటినుండి భూఖామందులు భూమిని తీసుకోటానికి ప్రయత్నం చేస్తారు. ఇప్పటికీ కౌలుదారుగా చెలామణి అయితే శాశ్వతంగా వంశపారంపర్యంగా వారు కౌలుదారులవుతారు. భూస్వాములు ఇప్పటికే మొదలుపెట్టి వుంటారు, పోలీసుల బలంతోకాని, స్వబలంతోకాని వారిని నెట్టివేసి భూములను ఆక్రమించుకునే ప్రమాదం వుంది. ఈ ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించి తగిన ఏర్పాట్లు చేయవలసివుంది చేసిన చట్టంలో కౌలు వ్రాసుకున్నప్పుడు 6 సంవత్సరాలు మినిమం పీరియడ్ వుండాలనివుంది ఈ కౌలు ఇన్ రైటింగ్ వుండాలని చెప్పారు. ఇది 56 లో పాస్ చేసిన యాక్టు 1956 లో పాస్‌చేసినప్పటికి కౌలుదారుకు రక్షణ వుండటానికి, వారి ఉపయోగపడటానికి చేసిన యాక్టుగా లేదు వారు గోలు చేస్తున్నారని ఏదో ఆఫ్ హార్టెడ్‌గా చేసిన లెజిస్లేషన్. 14 సంవత్సరాలు చేసిన ఎక్స్‌పెరిమెంట్‌లో లక్షలాది కౌలుదార్లు దెబ్బతిన్నారు. తరువాత 70 లో సూచన ప్రకారం మార్పులు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రెసిడెంటుగారికి కొన్ని సూచనలు చేయడానికి 4 సంవత్సరాలు పట్టింది. 1956 లో యాక్టు చేసిన తరువాత 18 సంవత్సరాలకు మొదటి ఎమెండ్‌మెంట్ తీసుకువస్తున్నాము. ప్రతిదీ వ్రాత మూలకంగానే వుండాలని 1956 లోనే పాస్ చేశారు. కాని అప్పటినుండి ఇప్పటివరకూ కూడా ఇన్ రైటింగ్‌లో వున్నవి చాలా కొద్ది. పది ఇరవై పరసెంటుకు మించి వుండవు. కాబట్టి ప్రొవిజన్ చేయవలసిన అవసరం వుంటుంది 1956 వ సంవత్సరంలో ఎవ్విరి లీజ్ షుడ్ బి ఇన్ రైటింగ్ . అని షల్‌ను మేండేటరి వర్డుగా ఉపయోగించారు. తరువాత ప్రపోజ్డ్ ఎమెండ్‌మెంట్‌లోకూడా షుడ్ బి ఇన్ రైటింగ్ అని పెట్టారు. 1956 నుండి చాలావరకు ఓరల్‌గా జరుగుతున్నాయి గనుక నోటి పూర్వకంగా, ఓరల్‌గా వున్న లీజులు చెల్లవు అనే ఒక ప్రొహిబిటరి క్లాజు వుంటేతప్ప మేండేటరి క్లాజుకు అర్థం వుండదు లేకపోతే పాత పద్ధతే వుంటుంది. ఇంకా స్ట్రెయిన్‌గా వుంటే ఈ చట్టం పాస్‌చేసిన తరువాత వ్రాతపూర్వకంగా కౌలు దారుకు కౌలు ఇవ్వకపోతే, ఎవరు ఓరల్‌గా లీజ్‌కు ఇస్తారో వారిని పనిష్ చేయడం కూడా జరుగుతుందనే సూచన చేస్తేనే రేపు తీసుకొనే కౌళ్లు వ్రాత పూర్వకంగా వుంటాయి లేకపోతే పాత పద్ధతినే నడుస్తాయి కనుక అటువంటి ప్రొవిజన్ ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. మన ప్రభుత్వం పాస్ చేసిన మీదట, మన ప్రెసిడెంటుగారు ఒక మెసేజ్‌లో రికమెండ్ చేశారు. ఒక సందేశం ఇచ్చారు. అది ఆదేశం కాదు ఆదేశం అయితే మంచిదే, కళ్లుమూసుకొని పాటిస్తాము. కాని ఇవి సందేశం ఇచ్చే రోజులుకావు. సందేశం ఇచ్చినప్పటికీ స్వంత తెలివి ఉపయోగించుకొని ఎమెండ్‌మెంట్స్ చేసుకోవచ్చు. ప్రపోజ్డ్ ఎమెండ్‌మెంట్స్ కొన్ని యథార్థానికి దూరంగా వున్నవి కన్పిస్తున్నాయి ప్రపోజ్డ్ ఎమెండ్‌మెంట్స్ ఎక్కడో ఢిల్లీలో కూర్చుని చేసిన ఎమెండ్‌మెంట్స్, భూమి అంటే తెలియని వారు చేసివుండవచ్చు. ఈ యాక్టులో సెక్షన్ 21 జి. జి,

అని ఒక క్లాజు పెట్టారు. ఇది మన రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన అమెండ్ మెంటు కాస్త యథార్థానికి దగ్గరగా వున్నట్లు కన్పిస్తున్నది. జి. జి. 2 చూస్తే పర్సనల్ కల్టివేషన్‌ను డిఫైన్ చేస్తూ Section (g g) "Personal cultivation" means cultivation of land by a person on his own account—అన్నారు. ఇప్పుడు ప్రపోజ్డ్ ఎమెండ్ మెంట్‌లో అది తీసేసి ....

(i) by his own labour or by the lobour of any member of his family; or

(ii) by servants on wages payable in cash or in kind or both but got in crop-share, or by hired labour, under his personal supervision or under the personal supervision of any member of his family: and the experssion 'cultivate personally' shall be construed accordinlgy; అని రాష్ట్రపతి సూచనచేశారు. దీనిలో ఒక ఇబ్బంది వుంది పెద్దభూస్వాము అను దృష్టిలో పెట్టుకోకుండా చిన్న చిన్న కమతాల వారిని దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. ఎంకొక డిఫికల్టీ ఏమంటే, ఒక్కొక్క కుటుంబంలో విడోస్ సోల్ మెంబర్స్ వుంటారు. ఈ కుటుంబాలలో బంధువులు లేనివారు కొంతమంది ఉండవచ్చు. వారికి కొద్ది ల్యాండు వుండవచ్చు. ఆ ల్యాండును పర్సనల్ కల్టివేషన్ క్రింద వారి బంధువులు గాకు డా, కుటుంబ యాజమాన్యములో ఉంటేనే పర్సనల్ కల్టివేషన్ అని నిర్వచనం యిస్తే, కుటుంబసభ్యులు లేనివారు కొంతమంది ఉంటారు కొద్ది భూమి కలిగినవారు. వారి సంగతి ఏమిటి? కుటుంబ సభ్యులు లేరుగాబట్టి బంధువులు చేయడానికి లేదు. కాబట్టి పర్సనల్ కల్టివేషన్ లేదని నిర్వచనము వస్తే చిన్నచిన్న భూకమతాలు కలిగినవారు బాధపడవలసిన అవసరము ఉంటుంది. కాబట్టి రాష్ట్రపతిగారిది యదార్థానికి దూరముగా కనబడుతున్నది వారి రికమండేషన్ మేరకు యాక్సెప్ట్ చేయవలసిన అవసరము లేదు. మన స్టేటు గవర్నమెంటు అమెండుమెంటు బాగా ఉందని అభిప్రాయపడుతున్నాను. అలాగే చాలా రియాల్టీకి దూరముగా ఉందని ప్రెసిడెంట్ వద్దనుండి వచ్చింది క్లాజు 10, (4) మన రాష్ట్ర ప్రభుత్వమువారు చేసినటువంటి అమెండుమెంటు గాకుండా కొత్తరకమైన ప్రతిపాదనలు చేశారు. కౌలుదారుడు తనకు ఉన్నటువంటి కౌలు హక్కును మార్టిగేజ్, చార్జి క్రియేట్‌చేసే హక్కును తనయందు పెట్టుకోవచ్చును అని కొత్తరకమైన హక్కును కొవెంటుకు యిస్తూ చెప్పారు. ఇందులో కౌలుదారుడు భూమిని తనఖా పెట్టేదిగాదు, భూమిపైన తనకుగల కౌలుదారు హక్కును పెట్టుకోవచ్చును. ఇది మన భారత దేశములో జరిగేటటువంటిదిగాదు, ఫారిన్ కంట్రీస్‌లో ఎక్కడైనా జరుగవచ్చు. లీజ్‌హైటు అనేది It is the interest in the land of a lessee. అది ఎంత కాలము వుంటుందో ఎవరు చెప్పలేరు, అనేక కండిషన్స్‌మీద ఆధారపడి వుంటుంది. చిన్న ఉదాహరణ చెబుతాను. సాధ్యమైనంతవరకు కో-ఆపరేటివ్ సొసైటీస్ బ్యాంక్సుగాని యెవరుకూడా నా కౌలుదారు హక్కును తనఖా పెడతాను అంటే రూపాయికూడా యివ్వరు. అది యెంతకాలము వుంటుందో తెలియదు. ఒకవేళ ఒప్పుకొని డబ్బు యిచ్చేవారు వుంటే, వెంటనే ల్యాండు

5-10 p.m.

లార్డు చెంనెటు లాలూచీపడి వాలంటరీ సరండరు చేస్తే ప్రొటక్షన్ లేదు. 5, 6 సంవత్సరాల హక్కు వుండినా వేయి రూపాయలు యెవరు యివ్వరు. ఇచ్చినా తిరిగి ఒకవేళ ఆ రకంగా డబ్బు యివ్వకుండా చేస్తే యిట్ షెల్ బి లాఫుల్ ఫర్ ది గవర్నమెంటు. అంటే ఒకవేళ డబ్బు తీసుకొని పారిపోతే ఆ భూమి మీద అతనికి గల హక్కును వేలం వేసి డబ్బు రాబట్టి జమ కడుతారు. అతనికి వాలంటరీ సరండరుకు ప్రొవిజన్ యిచ్చారు. వాలంటరీ సరండరు చేసి పోతాడు కాబట్టి యిది అన్‌రియలిస్టిక్ అండ్ రిస్కీ థింగ్. దానివల్ల కౌలుదారుకు లాభము లేకపో గా చాలా కాంప్లికేషన్స్ వచ్చే ప్రమాదం వుంది కాబట్టి యీ రికమండేషను మన హౌస్ ఒప్పుకునే అవకాశము లేదని భావిస్తున్నాను. ఇంకొకటి ముఖ్యమైన సూచన చేయదలచుకున్నాను. ఇదివరకు మన చట్టములో ఒక లోపం వుంది. భూమిపైన కౌలుదారు వుంటే భూమిని వశం చేసుకోడానికి ల్యాండులార్డు తహసిల్దారు దగ్గిఅ ఎవిక్షన్ ప్రొసీడింగ్సు పెడతాడు తహసిల్దారు దగ్గిఅపిటిషన్స్ వేసిన తరువాత అయిదారు సంవత్సరాలలో తేలినపిటిషన్ వుండదు. తహసిల్దారుకు చేసే తిరిక, అవసరము. తీరుబడి లేదు. దే ఆర్ మోర్ రిసిప్షన్ ఆఫీసర్సు. పొరపాటున ఏమైనా చేస్తే ఆర్. డి ఓ. కు అపీలు, సంవత్సరాల తరబడి వుంటున్నవి. ఈ భూకామందులు కొత్త రకం పద్ధతి కనిపెట్టారు. ఏదో రకంగా కొట్టితిట్టి చెనెంట్సును భూమి నుండి తరిమి వేయడం. కోర్టుకు పోతే వాలంటరీ సరండరు అని స్టాండు తీసుకుంటారు. వాస్తవంగా స్వాధీనములో వున్నదా లేదా, పది మంది అటు సాక్ష్యం, పది మంది యిటు సాక్ష్యం, పది సంవత్సరాలు అయినా తేలేది కాదు ఈ అమెండుమెంటు మాత్రం కొంతవరుకు ఉపకరము. Clause 14 says: A cultivating tenant may terminate his tenancy and surrender his holding at the end of any agricultural year after giving to the land lord and the Special Officer at least three months notice expiring with the end of such agricul tural year; and the surrender of such holding shall take effect only after it is accepted by the Special Officer on being satisfied after making such inquiry as he thinks fit that such surrender is voluntary and genuine : ఇక్కడ స్పెషల్ ఆఫీసరు, డిస్ట్రిక్టు మున్సిఫ్ డిసైన్ చేశారు. ఇందులో కల్టివేటింగ్ చెనంటు తన భూమిని ల్యాండులార్డుకు యిచ్చాడు అంటే మున్సిఫ్ కోర్టుకు వెళ్లి పిటిషన్ దాఖలు చేసుకోవాలి, యీ విధంగా సరండరు చేశాను అని, అది త్రీ మంత్స్ నోటీసు యివ్వాలి. Three months prior notice both to the landlord and the tenant. ఆయన డిసైడ్ చేసిన తరువాత అది వాలంటరీ సరెండరు అని ఆయన కన్విన్స్ అయి డిక్లేరు చేసిన తరువాత ఎఫెక్ట్‌లోకి వస్తుంది, అని సారాంశం. దానిలో చిన్న డిఫికల్టీ వుంది. చెనంటు కోర్టుకు వెళ్లడు, బలవంతంగా వాలంటరీ సరండరు చేయాలంటే చెనంటు కోర్టుకు వెళ్లడు, ప్రతిదానికి కోర్టుకు వెళ్లి తేతప్ప సరండరు ఎఫెక్ట్‌లోకి రాదు అంటే మళ్లీ కోర్టు వకీళ్లపాలు చేసినట్లు అవుతుంది. ప్రాక్టికల్‌గా చూస్తే, నేను సజెస్ట్ చేసిన అమెండుమెంటు ఏమంటే- ఈ పద్ధతి గాని మరొక పద్ధతి గాని That is after obtaining written acknowledgement from the land-lord. అంటే భూమి అతనికి ముట్టింది అని

ఎన్నలైజ్ మెంట్ తీసుకుంటే అదే సరండర్ గా వస్తుంది ఏ డేటు అయితే మెన్షన్ చేస్తారో అప్పటి నుండి సరండర్ క్రింద వస్తుందని నా అమెండుమెంటును సూచించాను దానివల్ల యిప్పుడు ప్రభుత్వానికి ఏమి నష్టము లేదు, పైగా ఇంకొక రకమైన సౌకర్యం వుంటుంది. అలాగే ప్రొవిజో యిచ్చారు, "Provided that where any holding is cultivated jointly by joint tenants or members of Hindu undivided family, unless the surrender is made by all of them, it shall be ineffective in respect of such joint tenants or members as have not joined in the notice for surrender, ఇందులో జాయింటు టెనంట్సుకు డిఫినేషన్ ఏమీ లేదు ఇద్దరూ సంతకం చేస్తే సరండరు ఎఫెక్ట్ లోకి వస్తుంది అన్నారు, హిందూ అన్ డివైడెడ్ ఫ్యామిలీవారు అందరు సంతకం చేయాలంటే డిఫికల్టీ ఎస్తుంది జాయింటు హిందూ ఫ్యామిలీలో మేనేజర్ Manager of Joint Hindu Family is recognised under Hindu Law, జాయింటు హిందూ ఫ్యామిలీ తరపున మేనేజరు ఏమైనా చేయవచ్చును లా ప్రకారముగా, జాయింటు హిందూ ఫ్యామిలీలో అందరు సంతకం పెట్టాలంటే ఫాదర్ వూళ్లో కల్టివేషన్ చేస్తూ వుంటాడు, ఒకడు అమెరికాలో మెడిసిన్ చదువుతుంటాడు, ఒకడు హైదరాబాదులో వుద్యోగం చేస్తూ వుంటాడు, యింకొకడు కలకత్తాలో వుంటాడు, అన్ డివైడెడ్ ఫ్యామిలీ పార్టిషన్ జరగదు. They are all members of a Joint family. They are construed as Members of the Hindu Joint Family వారంతా వచ్చి సంతకం పెట్టాలంటే ప్రాక్టికల్ గా జరిగేది కాదు. కాబట్టి మేనేజరు ఆఫ్ హిందూ జాయింటు ఫ్యామిలీ తరపున చట్ట ప్రకారముగా ఆయనకు రైట్సు వున్నవి కాబట్టి ఆయన ఒక సంతకం చేస్తే యీ సరండరు ఎఫెక్ట్ లోకి
5-20 p m ఎస్తుందని అమెండుమెంటు తీసుకుంటే ఎవరికి నష్టం వుండదు ఇంకొక సూచన చేస్తాను. క్లాజు 14 సబ్ క్లాజు 2 రిపిటిషను. 1956 ఆక్టులో 'A tenant shall surrender a part of it only' అని ఉన్నది. మన రాష్ట్ర ప్రభుత్వము అమెండుమెంటు ఏమీ చేయలేదు అయినప్పటికి రిపీటు చేశారు. ఇది ఇక్కడ ఉండనవసరములేదు. అది డిలీటు చేయవచ్చు. ఇంకొక అమెండుమెంటు ఉంది హిందుజాయింటు ఫామిలి విషయంలో ప్రభుత్వం ప్రాక్టికల్ మైండుతో ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. నారాయణ :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఆంధ్ర ఏరియా కౌలుదారు సవరణ చట్టముకు సంబంధించి కొన్ని క్లారిఫికేషనులు కావాలి. లేకపోతే అనుమానాలకు ఆస్కారం కలుగుతుంది. ఇప్పటివరకూ మనం రాష్ట్రానికంతటికి ఒక సీలింగు ఆక్టు చేసి అమలు చేయబోతున్నాము. సీలింగు ఆక్టులో తెలంగాణాలో ఉన్నరక్షిత కౌలుదారులకు రక్షణ ఇచ్చారు ఆంధ్రప్రాంతంలో ఉన్న కౌలుదారులకు భూమిపైన హక్కు ఉన్నదనే విషయం చెప్పలేదు. 1970 లో చేసిన శాసనానికి ఇక్కడ సవరణ ఉంచారు. కౌలుదారులను ఇప్పటికి ఆంధ్రప్రాంతంలో తొలగించే పద్ధతి ఉంది రక్షిత కౌలుదారుగా హక్కులేదు. 6 సంవత్సరములు గడువుకు మించి కౌలుచేసే పద్ధతిలేదు. గడువు

ముగిసిన 6 సంవత్సరాల తరువాత తొలగించాలనే ప్రపోసుగాక, గడువు పూర్తయిన తరువాత తానే తొలగిపోవాలని ఉండు ంటే పోతే నాలుగు నెలలకు ముందుగా భూస్వామి నోటిసు ఇచ్చి తొలగి చాలనేది ఉంది. అట్లు తొలగించడానికి ఇందులోకొన్ని కారణాలు చెప్పారు. యీ రోజు 1956 హోల్డింగు ఆక్టు ప్రకారంగా లొలగించిన భూమిలో తీసుకుంటే మూడు కుటుంబాలకు మించరాదు అన్నారు. యీ నాడున్న క్షేత్రంసైజు వేరు, ఆ నాడున్న క్షేత్రం సైజు వేరు. యీ ఆక్టుకు ఆ ఆక్టుకు క్లాష్ ఉంది. 1972 లో పాస్ చేసిన శాసనంలో అమ్మడానికి కాని, దానంచేయడానికి కాని అవకాశము ఏమీ లేదు, ఆంధ్రపరియా కౌలుదారి బిల్లులో పట్టాదారు, కౌలుదారు భూమి స్వాధీనం చేసుకోవాలంటే రెండు శక్తులద్వారా చేయవచ్చు. అతను సేద్యంలో ఉన్నది మూడు కమతములకు మించకుండా ఉండాలి. రెండవది స్వంత సేద్యం చేయడానికి కాని అమ్మడానికి కాని ఉద్దేశించబడాలి. 1972 ఆక్టులో అవకాశంలేదు. దీనిలో అమ్మడం సేద్యంచేయడం అంటె నాన్ ఫ్యూజనుగా ఉంది, అన్నిటికన్నా ముఖ్యంగా, 1972 సీలింగ్ ఆక్ట్ పాస్‌చేసుకున్న ఈ దశలో తెలంగాణాలో రక్షిత కౌలుదారులు 38 E క్రింద పట్టేదారులు అయిపోయిన ఈ దశలో—కౌలుదారులు తెలంగాణా, ఆంధ్రలో ఒకేతీరు కాబట్టి ఆంధ్రప్రదేశ్ అంతాకూడా ఒకే రకమయిన కౌలుదారీ ఆక్టు ఉండడం కౌలుదారి న్యాయం. తెలంగాణాప్రాంతంలో పూర్వకౌలుదారులనుకౌలుదారి చట్టంవలన రక్షణ ఉంది. అదేరకంగా ఆంధ్రలో కూడా పేదలు వంశపారంపర్యంగా కౌలుకు చేస్తున్న వారికి కూడా యీ హక్కు ఉంటే బాగుండేది. ఈ చిన్న సవరణవలన కౌలుదారులకు రక్షణ ఉండదు. ఇప్పుడు కొత్తగా కౌలుదారు కావడానికి సీలింగు ఆక్టు ప్రకారంగా అవకాశం లేదు. ఇప్పుడు యీ సవరణల తీరు చూస్తే ఏ వాస్తవికమైన కౌలుదారుకు రక్షణ కలిగించకపోగా, భూస్వాములు బోగస్ కౌలుదారులను సృష్టించుకొని సీలింగు ఆక్టునుండి తప్పుకోడానికి మార్గముకలిగించేందుకు దోహదకారి అయ్యే ప్రమాదమున్నందున మంత్రిగారు దాని పూర్వపరాలను దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri. Ch. Parasurama Naidu :— Mr. Speaker Sir, I do not belive in opposition for its own sake. I find that the commending provisions are to a very great extent wholesome. These amendments have been suggested by the President of India who is a constructive revolutionary and not a destructive spoiler. He is the grand father of the present leaders and the father of the labour movement in India and so after giving great thought I have read all the provisions. I could see that much thought has been bestowed and all these amendments are suggested and very wholesome suggestions have come. For the good of my friends, for the enlightenment of my good friends, on this side, I will just try to enlighten them. I will just try to explain.

After all, the right of resumption under Clause 10 'every lease subsisting at the commencement of the Andhra Pradesh Tenancy Act 1974' would be deemed in perpetuity. So, as a matter of number of tenancies now existing which were existing in the year 1956, they are continuing since 1956. They were not affected. They were not allowed to be affected. These people get permanent lease that is, permanent occupancy right. After all, the tenants in the entire Andhra Pradesh have only permanent occupancy right. My good friends, allowed the words "Bhuswamy" "Bhu Kamandu" to dominate their thinking, to colour their thinking and to cloud their thinking. These versions are long ago exploited. Yet they use these versions, for already there is on the Statute, the Ceiling Act and there is coming into being the Tenancy Act. A tenant who is already on land in the year 1956 becomes a permanent tenant; that person who gets the lease in the year 1974 after this Act is passed, he also cannot be affected. He also gets land in continuity. It gets alienated automaitcally, whatever be the period prescribed between the Parties. Even if they have stipulated one year for the lease, it still becomes a lease for 6 years and it becomes automatically alienated. In this the right of resumption is exercised but this right of resumption can be exercised only under two particular circumstances. One for the purpose of personal cultivation and the second is for the purpose of affecting sale. But, in all cases of sale, the tenant do not give the option to purchase it; that it has to be given the prior right to purchase. What is the price? the price rise is 5 times. If Rs. 50 is the rise for an acre, 5 times come to Rs. 250/-.

5.30. p.m. So it is a very fair price. After all, Sir, there is what is known as the Constitutional guarantee for compensation with regard to acquisition of property. The tenant can exercise his option for the purpose of purchase if the owner wants to sell the land. Then with regard to right of resumption, it is only for purposes of personal cultivation - that too, who can exercise it? Only that person whose family holding is not more than the holding under the Ceiling Act, under the Agricultural Holdings Act; even then a person who owns land which is less than the land covered by the Ceilings Act, he can exercise this right-and that too, when he exercises that right he cannot take back all the land, he can take back only half of that land and even then he can take back such part of the land as would make the area of the land in his possession, equal to the ceilings, equal to that provided by the Ceiling Act. Beyond that, he cannot resume. There are ever so many objections, stipulations and restraints upon that. A fair consideration has been given to the tenant. There seems to be a forgetfulness on the part of my friends who claim to be great revolutionaries,

with regard to Marxist doctrines, but still for purposes of these debates, for purposes of the mob and the platform they are considered to be leftists; at least they claim to be. But the whole truth is this land does not belong to a landlord as such. There seems to be a confusion between the historical process in Telangana and in Andhra. We in 1908 got the occupancy right from the Zamindars. There is Andhra Estates Land Act. Under that permanent occupancy rights were conferred upon us. There was a Ryotwari Tenancy Act whereas in the year 1950 with regard to Jagirdars a provision has been made for the acquisition of land for the conferment of pattas and so on. Therefore, these two cannot be confused and the persons with whom we are now concerned are pattedars under the Estates Land Act and those pattedars also cannot own or possess or cultivate land under the Ceilings Act beyond a certain extent. It is accepted; it is already a statute and it remains in force and all of us wanted enforcement. Therefore there is absolutely nothing like "Bhookamandu" or "Bhooswami" whose interests the Congress is serving. Although I have my own criticism in other respects, here in this respect they have absolutely done nothing. One of the great leaders of India had made the suggestions with the greatest goodwill for the lower sections of the people.

With regard to the right of surrender, it has been conferred upon the tenant at his will and it is stated as though that surrender can be taken from by mischief or some other means; that cannot be; the tenant shall give a notice-not only notice to the lessor but notice to the officer also. So there cannot be any imposition of a surrender upon the tenant, upon the person concerned and even then after resumption by the man the court has been asked to determine the benefits. If a Tahsildar has made any allegation the District Munsif has been asked to judge and then surrender should be done only through an officer and no eviction can take place except with the consent of the officer.- "Not-withstanding anything contained in Sections 10, 11 and 12, no landlord shall be entitled to terminate the tenancy and evict the cultivating tenant except by application made in that behalf to the Special Officer . . . ." So there canot be any eviction at all. Permanent occupancy right is conferred. With all these things I do not understand how my friends are getting confused and flurried. If no tenancies are there at all, it is to their credit; they have created such a situation. It is they who have frightened the pattadars to take care and not to lease land. After all they are the persons who have been given patta right. When my friends succeed and come to the treasury benches and hold the reins of power, they can bring any Bill or decree any legislation, nationalising land, etc.- but that will never come about in India-I may declare from the house-tops that dictatorship will never come in this country. Therefore within the bounds of

fair play to all sections of the population here is a good piece of legislation I hope my good friends will reconsider and accept these provisions and will try to implement them to do Justice to the poor tenancy.

శ్రీ వి. శ్రీకృష్ణ :— కనస్ట్రక్టివ్ రివల్యూషనరీ అని చెప్పారే—వాటి ఎసెంటు ఇచ్చిపుచ్చుకోవటంటి లాండు సీలింగు యాక్టును కూడా ఇదే యాటిట్యూడ్ అవలంబిస్తారా ?

Sri Ch. Parasurama Naidu:—Sir, whenever there is a constructive suggestion, I accept it.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ సెనస్సీ లెజిస్లేషను విషయంలో అగ్రికల్చరల్ సీలింగు లెజిస్లేషను ఇంప్లిమెంటు చేసిన తరువాత ప్రెసిడెంటు యొక్క సూచనను అమలు పెడతామని గవర్నమెంటు పాలసీ అయి ఉన్నది. బహుశా అది కాబినెట్‌లో కూడా చర్చించారని అనుకొంటున్నాను. సెనంటుకు ప్రొటెక్షను కలుగ జేస్తున్నాము అనుకునేటప్పుడు సెనంటు చేతులలో భూమి ఉండాలి కదా. ఇక అటువంటి భూమి ఎక్కడ ఉన్నది, ఎంతమంది సెనెంట్సు మిగుల్చుతున్నారు. ఎంతమంది సెనంట్సు లాండ్ లార్డ్సుగా ఉన్నారు, తినడానికి భూమి చేతిలో ఉన్నవాళ్లు లేక భూమిని కౌలుకు దున్నేవాళ్ళు, అనేటటువంటి విషయం నిర్ధారణ కావడానికి అగ్రికల్చర్ సీలింగు అనేది ఇంప్లిమెంట్ కాలేదు ఇది ఇంప్లిమెంట్ అయిన తరువాత ఈ అమెండ్ మెంట్సు తీసుకొనివస్తున్నామని ప్రభుత్వము ప్రకటించింది. ఆ విధంగా ప్రకటించి, ఇప్పుడు ఆకస్మికముగా— ఎప్పుడూ ఈ అధికారములో ఉన్న మనుష్యులకు లోపల ఒకటి ఉంటుంది. బయట ఒకటి ఉంటుంది చేసేది ఇంకొకటి. కనుక వారి ఉద్దేశము బాగా జాగ్రత్త పడమని, ఇంకా జాగ్రత్తపడమని కోరుతున్నారు అన్న మాట ఈ లాండ్ సీలింగు అనేది ఏయే దశలలో పర్యవసించింది ? అది ఒక హాట్ కాచింగ్ మిషన్ క్రింద పాలక వర్గము ఉపయోగించింది ఇక డబ్బు సంచులు పుండనే ఉన్నాయి. ఇది ప్రచారానికి, హాటు కాచింగ్ అపోజిషన్ వాళ్లు వేద వాళ్ల ప్రతినిధులు గనుక వారు ఈ వేదవాళ్లను తమ వైపు త్రిప్పుకోకుండా ఈ సంస్కరణ పెడుతున్నాము అనే దృక్పథముతో భూసంస్కరణలు తెచ్చిపెట్టింది. ఆ భూసంస్కరణలు ఇంకా ఇంప్లిమెంట్ కాలేదు. అని ఇంప్లిమెంటేషన్ అయిన తరువాత కౌలుదారుడు అటువంటి భూసంస్కరణలవల్ల భూమి హక్కుదారుడు అని నిర్ధారణ అవుతాడు. భూమిని అక్రమంగా సంపాదించుకొని అక్రమంగా ప్రజలను పీడిస్తూ దేశాన్ని అక్రమంగా చేస్తున్న మనుష్యులను. విధానాన్ని అరికట్టడానికి భూసంస్కరణలు ఆ పరిస్థితిలో భూమి సేద్యములోకి రావడానికి, పండ పండడానికి, ప్రజల అవసరాలు తీర్చడానికి, నిరుద్యోగము నిర్మూలించడానికి ఈ భూసంస్కరణలు. అవి ఇంకా అమలులోకి రాకుండా ఈ నాడు కౌలుదారి వ్యవహారము గురించి మాట్లాడుతున్నారు ఈ లోగా భూసంస్కరణలు ఏ విధంగా చక్కపెడుతున్నారు. ఈ ప్రభుత్వము అండగా ఉన్న మా జిల్లాలో ముఖ్యమైనటువంటి కపిలేశ్వరం

5-40 p.m.

జమీందార్లు వందల ఎకరాలు తమ గుప్పిట్లో మనుష్యులకు బినామీ ట్రాన్స్‌ఫర్లు చేసేటటువంటివి ఉన్నాయి. అది ఇందిరాగాంధికికూడా చెప్పింది అనుకొంటున్నాను. ఒక్క రోజే అన్నీ చేసినవి ఉన్నాయి. ఏ విధంగా వాళ్ల దగ్గరనుంచి, వాళ్లు ఇవ్వని డబ్బు ఇచ్చినట్లుగా తదుపరి వేరే నోటులో వ్రాయించుకోవడం—ప్రభుత్వము చేతిలో కావలసిన ఇన్‌ఫర్మేషన్ ఉన్నది. అది ప్రభుత్వము ప్రోత్సహిస్తున్నటువంటిది. అది ఒక మూల జరుగుతున్నది ఇది జరిగేటప్పుడు ఒరిజినల్‌గా ఈ భూసంస్కరణలు అమలులో పెట్టేటప్పుడు అది అమలుపెట్టి తదుపరి ఈ సెనెన్సీ లెజిస్లేషన్, కౌలుదారుకు రక్షణ కల్పిస్తుందని అన్నారు. వారు రెండు రకాలు—రక్షిత కౌలుదారు, రక్షితరహిత కౌలుదారు. ఆంధ్రలో ఉన్నటువంటివాళ్లు రక్షిత కౌలుదార్లు తెలంగాణా సెనెన్సీ రూల్సు మనము చేసినాము. కాని ఆంధ్ర తెలంగాణా రెండు కలిసి పెట్టబోతున్నాము కదా. కనుక ఈ సెనెన్సీ రిఫారమ్సు అన్నీ కూడ సంపూర్ణంగా ఎందుకు అమలుజరపడం లేదు? ఇకపోతే ఒక గ్రుడ్డి సంస్కరణ తీసుకువచ్చి పెట్టారు. అది 70 లో పెట్టారు. 1970 లో ఉన్నటువంటి సంస్కరణకు ఈనాడు ప్రసిడెంటు ఆమోదముతో మార్పులు తీసుకువచ్చి పెడుతున్నాము అని పెడుతున్నారు. ఇది ఎంత మాత్రము కౌలుదారుకు రక్షణ కలుగజేస్తుంది? ఎక్కడ ఎంత మంది కౌలుదార్లు ఉన్నారు అని అడుగుతున్నాను కౌలుదారు అనేవాడు ఆంధ్రలో లేనే లేడు. ఒక్క మా జిల్లాకు సంబంధించి ఉద్ధారకుడు ఉన్నాడు. ఎవరిని ఉద్ధరిస్తున్నాడు. వాడిని వాడు ఉద్ధరించుకొంటాడు. ఈ భూమిని ఈనాడు తన ఇష్టము వచ్చినట్లు, బ్యూడల్ విధానములోవలె చేస్తున్నాడు. కౌలుదార్లను తమ కానిసలుగా చూస్తున్నారు, ఎంతోమంది కౌలుదార్లకు ఏ విధమైన రక్షణ లేకుండా ఉన్నది, భూస్వాములు ఈనాడు కౌలుదారుకు యివ్వవలసిన రక్షణ యిస్తున్నారా? ఏ పద్ధతిలో ఉన్నారు అనే అంశము విషయంలో ప్రభుత్వము ఎటువంటి సమాచారాన్ని అందజేయదలచుకోలేదు. ఆకస్మికముగా యిప్పుడు ఏదో భర్తలు పోయో లేకపోతే యుద్ధమునుంచి వచ్చిన వాళ్లో లేక సరాసరి వాళ్ళ భూములు వాళ్ళు కౌలుకు చేసుకొంటాము, స్వయముగా దున్నుకొందాము అనుకొన్నప్పుడు కొన్ని పరిస్థితులలో కౌలుదారుని నిర్మించినప్పుడు ఆ భూమి తీసుకోడానికి ఒక సంస్కరణ కావాలని వాళ్ళకు రక్షణ యిస్తున్నట్లు కొన్ని సంస్కరణలు తదుపరి యితర సంస్కరణలు ప్రభుత్వము తెచ్చి పెట్టింది. వాస్తవానికి చూచినట్లయితే, ఈ కౌలుదారు రక్షణకు సంబంధించిన మొత్తము ఈ బిల్లు, కాపసము తీసుకొనేటట్లయితే పంచ పాండవుల కథ క్రింద పచ్చి ఆఖరుకు గుడ్డి సున్న ప్రభుత్వము పెడుతున్నదన్న మాట ఇకపోతే ఆ రక్షణ ఇంకొక స్వరూపములో మనము చూడాలి అనేటట్లయితే ఇక్కడ ఒకదానికొకటి సంబంధం ఉన్నది. కౌలుదారుకు పోయేటటువంటి భూమి వివరం తెలిలేదు కదా? అది ఏ విధంగాను ప్రభుత్వ ప్రకటనలో లేదు. అసలు ఈ కౌలుదారుకు జరిగిన అన్యాయాలు ప్రభుత్వ దృష్టిలో ఉండాలి కదా. అది ఈ ప్రభుత్వ దృష్టిలో లేనే లేదు. కౌలుదార్లకు రక్షణ కలుగజేస్తారు అనేది ఉండాలి, కాని అది లేనే లేదు.

కౌలుదారు అనేటటువంటి ఆసామి లేనే లేడు. ఆస్థి అంతా కూడ యిప్పుడు భూస్వామి పెట్టుబడిదారి వర్గము చేతిలో పెట్టినాడు భూస్వామి కూడ లేడు. భూస్వామి పెట్టుబడిదారుల వర్గములో యిప్పుడు చేరినాడు. అతనిని రక్షించడానికి ఈ ప్రభుత్వము ఈ సంస్కరణలను పెట్టింది ఏ కౌలుదారైనా ఎక్కడైనా మిగిలి ఉంటే వాడిని ఎట్లా నామరూపాలు లేకుండా చేయాలని, రక్షణ పెట్టుబడిదారులకు కలుగజేసేటటువంటి సంస్కరణ క్రింద తయారైంది ఆ భూస్వాములు పెట్టుబడిదారులు అంతా కూడ ఈ పాలకవర్గము యంత్రాంగము, కీలక స్థానములో కూర్చొన్నారు. ఎవరైనా దారి తప్పి వచ్చినట్లయితే వాళ్ళ నోటికి సంకెళ్ళు పెట్టి ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఈ శాసనము తెచ్చి పెట్టిందంటే భూస్వాములను, పెట్టుబడిదారులను మేలుకొమ్మని చెప్పడానికి తెచ్చి పెట్టింది కనుక యిందులో తీసుకువచ్చినటువంటి ప్రొవిజన్సుకు ప్రసిడెంటు యొక్క మెస్సేజ్ ప్రకారం ప్రొవిజన్సు మనము తీసుకొనేటట్లయితే, వీళ్లు చేసినటువంటిది చాలా స్లిప్‌షాడ్‌గా ఉన్నాయి గాని మరేమి కాదు. మన అనుభవము కూడ ఉన్నది ఈ పేద శ్రామిక వర్గాన్ని గ్రామాలలో రక్షించేటటువంటి అవకాశము మనకు ఉన్నది. దేశములో చాలా మార్పులు వచ్చాయి. ఆంధ్రలోను, తెలంగాణాలోను ప్రజా అనుభవాన్ని ఆధారము చేసుకొని తిరుగుబాటు వచ్చింది ఈనాడు ప్రధాన వ్యవసాయ రాష్ట్రమైన మన రాష్ట్రములో భూమి లేకపోయినా జానిసగాపడి పనిచేస్తూ విశేషమైన పంట పండిస్తున్నవారికి కల్పించే రక్షణ ఈ నామ మాత్రమేనా అని అడుగుతున్నాను. ఆలులేదు, సూలులేదు, కొడుకు పేరు సోమలింగడు అన్నట్లు, కౌలుదారుడు లేడు. లాండ్ లార్డ్స్ పెట్టుబడిదారుల క్రింద మూరిపోయినటువంటి ఈ దేశములో ఈనాడు కౌలుదారు రక్షణను ప్రసిడెంటు యిస్తున్న సలహాల ననుసరించి కొన్ని అవకాశాలు ఏర్పరచినటువంటి ఈ వ్యవహారము చూచినట్లయితే చాలా హాస్యాస్పదముగా కనపడుతుందని చెప్పవలసియుంటుంది.

5-50 p.m. ఇపుడు "personal cultivation" means cultivation of land by a person on his own account" అది చేంజ్ చేసిన అమెండ్‌మెంట్. 1956 యాక్టుకు మన ప్రభువులు చేసిన అమెండ్‌మెంట్ ఇపుడు ప్రెసిడెంట్‌గారు సెలవిచ్చింది ఏమిటంటే—"personal cultivation" means cultivation of land by a person on his own account—

(i) by his own labour or by the labour of any member of his family; or.... .

కాని ఇది ఏమిటి? "(ii) by servants on wages payable in cash or in kind or both but not in crop-share, or by hired labour, under his personal supervision or under the personal supervision of any member of his family; and the expression 'cultivate perronally" shall be constructed accordingly. "—వీరు డిస్కవర్ చేసింది ఏమిటో అర్థంకావటంలేదు. రైతాంగంనుండి వచ్చిన—రైతుల నోట్స్‌తో వచ్చిన యీ ప్రభుత్వం వారికి, యీనాడు కౌలుదార్లకు రక్షణ కలుగజేస్తున్నాము అని చెబుతున్నవారికి—తమ మనస్సులో ఒక క్లీయర్

లింకింగ్ ఉండాలికదా ? In (i)—"by his own labour or by the labour of any member of his family." ఇప్పుడు ప్రెసిడెంట్‌గారి సూచన మీద వీరు తీసుకు వచ్చినది ఏమిటి ? "(i) by his own labour or by the labour of any member of his family." It is the same. ఇందులో మార్పు ఏమి ఉన్నదో నాకు అర్థం కావటంలేదు. రెండవ ఐటమ్ క్రింద—There was "any of his relatives." ఇక్కడ ఏమిటంటే—"any member of his family." They moved 'any of his relatives' and put "any member of his family" అన్నది తీసిపారేసి మనవాళ్లు పెట్టింది ఏమిటంటే—

I am unable to understand this kind of funny thing. As if there is some extraordinary thing, the Government brought this sort of amendment.

I feel, this is a piece of legislation which is not going to mean any good to country side tenants and landless labour. Therefore, landless labour is not going to get any thing out of it. They are not going to get any land or going to become land owners. The Government say that they brought this legislation for saving them. Let them first save themselves from their old friend Jaya Prakash.

I close with this, Sir.

శ్రీ కె. రంగదాస్:— అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్ బిల్లు కేవలం ఆంధ్ర ప్రాంతములో కొందరు పెద్దమనుష్యుల దయాదాక్షిణ్యం శాశ్వతంగా వీరిమీద ఉండటానికి పెట్టింది తప్ప, నిజానికి పేదవారికి, ప్రత్యేకించి కౌలుదార్లకు ఉప యోగపడే రీతిగామాత్రం లేదు. వీరు వల్లించే సోషలిజమ్ ఎప్పుడైనా కత్తికి బాగా పదునుపెట్టి చేయగలిగితే తెలంగాణా ప్రాంతానికే వరిస్తుంది తప్ప ఆంధ్ర ప్రాంతానికి సరిపోదు. ఇంతకంటె చాల ప్రోగ్రెసివ్‌గా ఉన్నటువంటి మన తెలంగాణా టెనన్సీ యాక్టు దృష్టిలో పెట్టుకొని అందులో ఉన్న ప్రకారంగా అమెండ్‌మెంట్స్ తీసుకువచ్చి ఆంధ్రప్రాంతానికి ఎందుకు వర్తింపజేయరో అర్థం కావటంలేదు. ఇది ఇంటిగ్రేటెడ్ స్టేటుగా ఉండాలి, ప్రత్యేక రాష్ట్రం మాకే ఎత్తకూడదు— అని మన మంత్రులు అంటూవు టారు. మీరు యీ ప్రభుత్వాన్ని చేపడదామని అనుకోకముందే తెలంగాణా పద్ధతి ప్రోగ్రెసివ్‌గా కౌలుదారి చట్టము తయారుచేశామో దాని అడుగుజాడలలోనైనా నడవటానికి యీ ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయరో అర్థం కావటంలేదు. నిజంగా- ఆప్రకారంగా మీరు చేసేదానికి పూనుకొంటే మీరు యీ సీట్స్ మీద కూడ ఉండకపోవచ్చును అనే భయంతో చేయటంలేదేమో నని అనుకొంటున్నాను. మసి పూసి మారేడుకాయ చేసే పద్ధతిలో యీ ఆమెండ్‌మెంట్స్ తెచ్చి -కౌలుదార్లకు ఏదో రక్షణ కల్పిస్తు న్నట్లు చూపిస్తున్నారు తప్ప దీనివల్ల కౌలుదార్లకు ఏమాత్రం లాభం చేకూరదు. టేంట్లో 15 వ క్లాజులో చూపించారు. భూ భాగమందు ఎప్పుడైనా కౌలుదార్ల స్వాధీనంలో ఉన్న భూమి విక్రయించదలచుకొంటే-4 మాసాలముందుగా ఒక నోటీసు ఇవ్వాలట. భూ భాగమందు తన ఇష్టము వచ్చినధర నిర్ణయించి- యీ ధరకు మీకు విక్రయిస్తాము, తీసుకొంటారా— అని అడిగితే ఆ ధరకంగా నిర్ణయించిన

ధరకు అ కౌలుదారు సమ్మతించి తీసుకొంటాను అని అంటే సరే—లేక, తీసుకోను అని అనినా, లేక జవాబు ఇవ్వకపో యిన, ఆ సైజ్ము దాటిన తర్వాత — అతడికి ఇచ్చిన నోటిసులో కనపరచిన మేరకు ఇంకా ఎవరి్నా అమ్ముకోటానికి అతడికి అధికారము ఉంది అని ఇందులో ఉంది. అమెండ్ మెంట్స్‌లో దీనికి 5 సైజ్స్ అని ఏదో పెట్టారని చెప్పారు. నిజానికి ఇంటిగ్రేటెడ్ స్టేటు కావాలని కోరుతున్న యీ మంత్రివర్గము కాస్త ముందుకు వెళ్ళి తెలంగాణా సెనస్సీ యాక్టును యథాతథంగా ఆంధ్రప్రాంతానికి వర్తించేటట్లు చేస్తే బాగుంటుంది. అప్పుడే మీ నిజాయితీ చూపించుకొన్నవారు అవుతారు అని నేను అనుకొంటున్నాను మొత్తం రాష్ట్రానికి సంబంధించి మనం సీలింగ్ యాక్టు పెట్టుకొన్నాము. ఆ సీలింగ్ యాక్టు త్వరలో అమలుపెట్టబోతున్నామని మంత్రివర్గం అంటున్నది. అది అమలు జరుగుతుందని మనం కలలు కంటున్నాము. అది వస్తుందో రాదో భగవంతునికి తెలుసు. అది రాకముందు ఇటువంటి పేలవమైన అమెండ్ మెంట్స్ తీసుకురావటంకంటె తెలంగాణా సెనస్సీ యాక్టును దృష్టిలో పెట్టుకొని ఆ రకమైన అమెండ్ మెంట్స్ తెచ్చి, మొత్తం ఆంధ్ర ప్రదేశ్ అంతటికి తెలంగాణా సెనస్సీ యాక్టు వర్తింపజేస్తే బాగుంటుంది అందుకు ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతూ, మీ సోషలిజమ్‌ను పెడత్రోవన పెట్టకుండా, సక్రమమైన మార్గములో పెట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

6-00 p.m.

(శ్రీ) వంక సత్యనారాయణ (పెనుగొండ) :— అధ్యక్షా, ఇప్పుడు మన ప్రెసిడెంట్ గారి సలహాలతో అమెండింగ్ బిల్లు మన హౌస్ ముందుకు ఎందుకు తీసుకువచ్చారో మంత్రిగారు తమ వివరణలో చెప్పలేదు. హరి బరిగా తీసుకువచ్చారు. బడ్జెట్ జరుగుతున్న సంసర్భంలో ఏదో కొంప మునిగిపోతున్నట్లుగా ఈ బిల్లు పాస్ చేయకపోతే ఆంధ్ర దేశ్‌లో సెసెంట్స్‌నందరిని ఏకోమ్మఖంగా లేవదీస్తున్నట్లుగా ప్రభుత్వంవారు వారిని ఆదుకోవడం కోసం ముందుకు వచ్చినట్లు అట్మాస్‌ఫియర్ క్రియేట్ చేయడం కోసం తీసుకువచ్చినట్లుగా కనబడుతున్నది. ఇందులో గాఢమైన అనుమానం ఉన్నది. అది కాదని మంత్రిగారు చెపితే చాల సంతోషం. మనం పాస్ చేసిన లాండ్ రిఫారమ్స్ బిల్లు 9 వ షెడ్యూల్‌లో వేస్తామనే పేరుతో అక్కడ పార్లమెంట్‌లో ఎజెండాలో ఉన్న తరువాత కూడ పాస్ కానీయకుండా ఉండడం, అలాగే మనం పాస్ చేసి చాలా కాలం అయింది. ఈ లోగా ఎలీనేషన్స్ జరిగిపోతున్నాయి. వాటికి భవిష్యత్‌లో చట్ట స్వరూపం యివ్వడం కోసం ఈ బిల్లు అని నాకు అనుమానం యున్నది. ఇప్పుడు లాండ్ లార్డ్స్ అందరు గ్రామాలలో తమ భూములను అమ్మేస్తున్నారు. వాళ్లచేత నోట్లు వ్రాయించుకొంటున్నారు. నోట్లు వ్రాయించుకొని కౌలుకు యిచ్చినట్లుగా బినామి కౌలు యిచ్చి వ్యవసాయం చేస్తున్నారు. అందులో మిగిలినది ఏమైనా ఉంటే జమ కట్టుకుంటున్నారు. కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో యిట్లా ఎక్కడైతే కాస్తో కూస్తో లాండ్ రిఫారమ్స్ బిల్లు వల్ల భూమి మిగులుతుంది అనుకున్నామో ఆ ప్రాంతాలలో వారు నూటికి 80 మంది ఏదో రకంగా ఈ ఫారమ్‌లో అమ్మివేయడం జరిగింది భూమి వారి స్వాధీనంలో ఉంచుకోవడం కోసం వారు పాసోట్స్ వ్రాయించుకొన్నారు. పంపిణి చేస్తున్నారు. డబ్బు మాత్రం

తీసుకొన్నారు. బినామి కౌలుదార్లను చేతులలో పెట్టుకొని కూర్చున్నారు. ఇది వాస్తవమైన పరిస్థితి. మనం పాస్ చేసిన చట్టం 9 వ షెడ్యూల్‌లో చేరిన తరువాత బిల్లు ఎక్జిక్యూషన్‌లోకి వచ్చేటప్పటికి ఫస్ట్‌క్లాస్‌గా డిఫెన్స్ పెట్టుకొని వీరంతా మా కౌలుదారులు. గతంలో అమ్మేశాము. అది చెల్లాలని ఫర్‌దర్ లిటిగేషన్‌లోకి తీసుకువెళ్లడం కోసం బాగా ఉపయోగం పెట్టడం కోసం మన ప్రభుత్వం వారు ఆ భూస్వామ్య వర్గానికి చక్కని సేవ చేయడం కోసం యింత త్వరపడి ఈ బిల్లు తీసుకువచ్చారు. అనే అనుమానం నాకు కలుగుతున్నది. ఇప్పుడు ఎలిసేషన్స్ అన్నీ జరిగిపోతున్నాయి గదా. వాటిని అపు చేయడం లేదు సభ్యులందరు చెప్పినట్లుగా కౌలుదారులు అన్ రికార్డ్ ఎంతమంది ఉన్నారు? ఉన్నారా? ఎవరు ఉన్నారంటే గ్రామాలలో పెద్ద భూస్వాముల చేతులలో ఉన్న భూములు. కౌలుదారుల చేతులలో ఉన్నప్పటికి అవి కోర్ట్‌కు రావడానికి వీలు లేదు. వస్తే మరుక్షణమే లేవదీసి పడేస్తారు. పోలీసులను తీసుకువచ్చి గెంటేస్తారు. ప్రభుత్వం వారికి రక్షణగా ఉంటుంది. పోతే సెక్రటేరియట్‌లో పని చేస్తున్నవారు, లేకపోతే వితంతువులు, మైనర్‌లు సమాజంలో అట్టే పలుకుబడిలేకుండా ఉన్నవారి భూములు మాత్రం కౌలుదారుల చేతులలో ఉన్నవి. ఈ నాడు రాష్ట్రం మొత్తం మీద భూమి అంతా భూస్వాములే దున్నుతున్నారా అంటే కాదు. వాస్తవంగా కౌలుదారులు ఉన్నారు. చట్టరీత్యాగానేని పేపర్ మీద గాని కౌలుదారులు కారు. పీస్ ఆఫ్ ఎసిడెన్స్ కూడ లేదు. మీకు ఏమైనా మనస్సు ఉంటే కౌలు చేసేవారికి రక్షణ యివ్వాలంటే యాజ్ యిటీజ్‌గా ఆధారాలు లేకపోయినప్పటికి భూములు దున్నే వారు కౌలుదారులు కనుక భూస్వామి దున్నడం లేదు కనుక వారికి రక్షణ యిచ్చే మార్గం ఆలోచించి ఫుల్‌ప్లెడ్జ్‌డ్‌గా అమెండ్‌మెంట్ తీసుకువచ్చి ఉంటే బాగా ఉండేది. 1958 లో పాస్ చేసిన చట్టానికి అమెండ్‌మెంట్ 1970 లో ప్రవేశపెట్టాము. దానికి 1974 లో ప్రెసిడెంట్ గారి సలహాలు పెట్టి మనం డిస్‌కస్ చేస్తున్నాము, చాల కన్‌ఫ్యూజ్‌డ్ స్టేట్ ఆఫ్ అఫెయిర్స్‌లో ప్రభుత్వం పడి యున్నది. అలాగే మన్మల్లందరిని కూడ కన్‌ఫ్యూజన్‌లో పెడుతున్నది. గతంలో మనం పాస్ చేసిన భూసంస్కరణల చట్టం ద్వారా వచ్చిన లాభాలను కాజేయడం కోసం, దెబ్బగొట్టడం కోసం భూస్వామ్య వర్గం చేసే ప్రయత్నానికి సహకారంగా ఉండడం కోసం. మీ కేమి భయం లేదు, మేము ఈ బిల్లు పాస్ చేశాము. 9 వ షెడ్యూల్‌లో పడేయలేదు. ఈలోగా దారులు వెతుక్కోవడం కోసం మార్గాలు చూపించే చట్టం తీసుకువస్తున్నాము. అందులో మీకు కావలసిన మార్గాలు ఉన్నాయి అని యిన్‌డైరక్ట్‌గా భూస్వామ్య వర్గానికి సేవ చేయడం కోసం అనుకూలమైన చక్కని అమెండ్‌మెంట్ యిందులో ప్రవేశపెట్టారు. అసలు ఈ బిల్లును విత్‌డ్రా చేయండి. భూ సంస్కరణల చట్టాన్ని 9 వ షెడ్యూల్‌లో పడేయండి. మీ శక్తి అంతా వినియోగించి, ఆ ఇందిరమ్మ మీద ప్రెజర్ తీసుకువచ్చి, మీ పేరుతో మెజారిటి వచ్చినది పేదవారికి భూములు ఆశ చూపించారు. వారు అది నమ్మి ఓట్లు వేశారు. అని దానిని 9 వ షెడ్యూల్‌లో వేస్తే భూస్వాములు తప్పక మిగిలిన భూములు అయినా కొద్దిమందికి యివ్వడానికి అవకాశం యున్నది. కాబట్టి 9 వ షెడ్యూల్‌లో చేయించుకొని తరువాత

ఎక్జిక్యూషన్‌కు పూనుకోండి. అనంతరం ఈ బిల్లు వస్తే అర్థం యున్నది. అలా కాకుండా దానిని అలా అల్లే పెట్టి దీనిని తీసుకువస్తే భూస్వాములకు లిటిగేషన్ పెంచడం కోసం, భూములు ఎవరికి దక్కకుండా కౌలుదారులకు అమ్మివేశాము. ఈ చట్ట ప్రకారం చెల్లుతుంది. ముందే నోట్లు వ్రాసుకున్నాము. యిదిగో ఆధారాలు అని చెప్పడానికి వీలుగా ఉంటుంది. ప్రధానమైన బిల్లు ఉన్నది. అది ఎక్జిక్యూషన్‌కు చేస్తే అదే పదివేలు. అందుచేత దయ ఉంచి దీనిని విత్‌డ్రా చేసుకొని ఆ భూసంస్కరణల చట్టంకోసం ప్రయత్నం చేస్తే బాగా ఉంటుందని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అధ్యక్షా, సభ్యులు చాల సూచనలు చేశారు. దాదాపు 7, 8 మంది సభ్యులు దీనిని సమగ్ర చట్టం ఎందుకు పెట్టరు, ఆంధ్ర తెలంగాణ అని యింకా రెండు చట్టాలు కొనసాగించడం ఏమిటి అని చెప్పడం జరిగింది. చాలమంది సభ్యులకు తెలుసును. 1962 వ సంవత్సరంలో, యూనిఫైడ్ చట్టం, ఆంధ్రప్రదేశ్ కౌలుదారు చట్టాన్ని పెట్టాలని ప్రయత్నం చేయడం జరిగింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జాయింట్ సెలక్ట్ కమిటికి రెఫర్ చేయడం, రీజినల్ కమిటికి కూడ తెలియజేయడం జరిగింది. రీజినల్ కమిటిలో, ఆంధ్రప్రదేశ్‌కు ఒక చట్టాన్ని పెట్టడానికి, తెలంగాణ చట్టం ఉన్నది కాబట్టి తెలంగాణ చట్టం ఉంచండి అని వారు చెప్పడం, దానిమీద ఆ చట్టం తీసుకురాలేకపోవడం జరిగింది. అయితే కౌలుదారులకు ఎక్కువ రక్షణ కలిగించాలనే ఉద్దేశ్యంతో 1970 సంవత్సరంలో 1956 లో చేసిన చట్టానికి సవరణలు తీసుకురావడం జరిగింది. ఆ సవరణలు తీసుకువచ్చి రెండు సభలు ఆమోదించిన తరువాత రాష్ట్రపతి ఆమోదానికి వెళ్ళినప్పుడు వారు కొన్ని క్లారిఫికేషన్స్‌తో మెసేజ్ పంపించడం జరిగింది. ఇదేదో హరిబరీగా తీసుకువచ్చారని విమర్శించడం జరిగింది. హరిబరిగా తీసుకురావడం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. తమ అందరికి తెలుసు. కాన్‌స్టిట్యూషన్‌లో 201 ఆర్టికల్ ప్రకారం ప్రెసిడెంట్ మెసేజ్ వచ్చిన తరువాత 6 నెలలో మనం యిక్కడ అసెంబ్లీలో చట్టం క్రింద అమెండ్‌మెంట్ చేసుకోవలసిన అవసరం యున్నది. ప్రెసిడెంట్ మెసేజ్ ఈ హౌస్‌కు యిచ్చిన తరువాత ఆరు నెలలు కావస్తున్నది. అందుచేత మనం ఈ ఆరు నెలల లోపల ఆమోదించవలసి యున్నది కాబట్టి తీసుకురావడం జరుగుతున్నది తప్ప హరిబరిగా తీసుకురావడం కాదు. మనం లాండ్ సీలింగ్ యాక్ట్ చేసి ఉన్నాము. చాల రాడికల్‌గా భూసంస్కరణలు చట్టాన్ని మనం యిక్కడ ఏర్పాటు చేసుకొన్న సంగతి
6-10 p.m. సభ్యులందరకు తెలుసు. దీనికి ప్రెసిడెంటు కూడా ఎసెంట్ యివ్వడం, యింకా కొన్ని సూచనలు చేస్తూ, ఆ సూచనలను మనం ఆమోదించడం అదంతా కూడా జరిగింది. ఇప్పుడు దీనిని అమలు జరపాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గట్టి పట్టుదలతో వున్నది. అయితే, ప్రతి వాయా కూడా కోర్టుకుపోయి యీ చట్టాన్ని అమలు జరుపకుండా చూస్తారని, అలా చేయకుండా వుండడానికి నైన్త్ షెడ్యూలులో చేర్చాలని మనం భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నైన్త్ షెడ్యూలులో చేర్చడానికి గత పార్లమెంటు సమావేశంలో వారు ప్రవేశపెట్టారు. అనుకూ

వచ్చే సమావేశంలో యిది నైన్త్ షెడ్యూల్‌లో చేర్చుతారనే ఆశాభావంతో వున్నాం. అయితే యిది ఎవరు అడ్డుకున్నప్పటికి, ఎవరికి ఏ అభిప్రాయాలు వున్నప్పటికి ఆ విధంగా కాదని మాత్రం మనవిచేస్తున్నాను. నైన్త్ షెడ్యూల్‌లో చేర్చడం, చేరిన వెంటనే లాండ్ రిఫార్మ్స్ బిల్లును మనం తప్పనిసరిగా అమలు జరపడం జరుగుతుంది. అది అమలు జరిగినప్పుడు చాలా సమస్యలు పరిష్కార మవుతాయని కూడా ఆశిస్తున్నాం. ఎందుకంటే – భూపరిమితులు మనం పెడుతున్నాం కాబట్టి, కౌలుదారీ సమస్యలు చాలావరకు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు బాగా భూమి వున్నవారు యీ కౌలుకు యివ్వడం జరుగుతున్నది. మనం పరిమితి పెట్టిన తరువాత, మిగిలిన భూములను ఎట్లాగూ పేదవారికి మనం యివ్వడానికి అందులో ఏర్పాటు చేసుకున్నాం కాబట్టి, లాండ్ రిఫార్మ్స్ బిల్లు అమలులోకి వస్తే చాలా సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశాలున్నాయి. ఇప్పుడు తీసుకువచ్చింది–ఆరు నెలలలోగా ప్రెసిడెంటు యిచ్చిన సజెషన్స్‌ను మనం అమెండుమెంట్సుగా తీసుకురావలసి వుంది కాబట్టి కాన్‌స్టిట్యూషన్ ప్రకారం–మనం తీసుకొచ్చాము. దీనిలో కూడా, కౌలుదార్లకు వీలయినంతవరకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే మనం ఏర్పాటు చేశాము తప్ప యిది భూస్వాముల రక్షణ కొరకు ఏర్పాటు చేయడం జరగలేదు. అయితే తెలంగాణా చట్టానికి, ఆంధ్ర ఏరియాలో వున్న చట్టానికి తేడాలు వున్నాయి. నాగిరెడ్డిగారు చెప్పిన విషయాలున్నాయి. అయితే, ఇప్పుడు లాండ్ రిఫార్మ్స్ సీలింగు యాక్టు వస్తే చాలావరకు యీ సమస్యలన్నీ తీరడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను. పోతే, నాగిరెడ్డిగారు సూచించినట్లుగా బినామీ కౌళ్లు వున్నాయి. అనేక రకాలైన కౌళ్లు వున్నాయి. చాలా తక్కువ మంది ఎగ్రిమెంటు వ్రాసుకుని కౌలు చేయడమనేమాట నిజమే. అయితే, ఆ భూమిలో ఎవరు వున్నారనే విషయం మనకు తెలుస్తుంది. భూమిలో వున్నవాడు కౌలుదారు అనే విషయం మనకు తెలుసు కాబట్టి, అటువంటి కౌలుదార్లు ఎంతమంది వున్నారు అనేది సి. వి. కె. రావుగారు చెప్పినట్లుగా తప్పనిసరిగా ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి ఆ కౌలుదార్లకు రక్షణ కల్పించడానికి ప్రయత్నం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, వెంకటరత్నంగారు చెప్పారు – పర్సనల్ కల్టివేషన్ అని. సి. వి. కె. రావుగారు ఎలాబొరేట్‌గా చాలా సూచించారు కూడా. మొట్ట మొదట దీనిలో రెలెటివ్స్ కూడా చేయడానికి అవకాశం వున్నదని వున్నది. కాని, ఇప్పుడు రెలెటివ్స్ అనేది తీసివేసి ఫామిలీ మెంబర్స్ అన్నాం. ఫామిలీ మెంబర్సు, రెలెటివ్స్ ఒకటి కాదు. రెలెటివ్స్ అంటే దూరపు బంధువు కూడా కావచ్చు. కాని, ఫామిలీ మెంబర్ అని అంటే – భార్య, కుమారులు ఫామిలీ వున్నవారేతప్ప యితరులు చేయడానికి వీలులేదు; దానిప్రకారంగా ఇప్పుడు తీసుకువచ్చామని మనవిచేస్తున్నాను. ఇది యదార్థానికి దూరంగా వున్నదని కూడా చెప్పారు వెంకటరత్నంగారు, యదార్థానికి దూరంగాలేదు. ప్రెసిడెంటు యిచ్చిన సజెషన్సును బట్టి యీ అమెండుమెంట్సు తీసుకురావడం జరిగింది. దాని ప్రకారం కూడా కౌలుదారుకు రక్షణ వుంది. ఇదివరకుకంటె కూడా కొంత సౌకర్యం

పర్చాటు చేయాలనే ఉద్దేశంతో చేశాము పోతే నారాయణగారు మాట్లాడుతూ, కమతాలు అన్నారు ఇదివరకు లాండ్ హోల్డింగు వున్నప్పటికి ఇప్పుడు సీలింగు యాక్టు ప్రకారంగా సీలింగు ఏరియా టు థర్డు-10నుంచి 14 ఎకరాలలో వున్నటు వంటి సీలింగు ఏరియా కాబట్టి, సీలింగు ఎరియా క్రిందకు వస్తుంది, టు థర్డ్సు సీలింగ్ ఏరియా లేదు, కౌలుదార్లు చేస్తున్న ఏరియాలో 50 పర్సెంటు ఏది ఎక్కువ అయితే అది తీసుకోవడం వుంది కాబట్టి ఇది కౌలుదారు రక్షణకు అవకాశం కల్పిస్తుందని మూవిచేస్తున్నాను

పరశురామనాయుడుగారు సరెండర్ విషయం చెప్పారు. దీనిలో మిస్‌చీఫ్ జరగడానికి అవకాశం వుండవచ్చు, లేదా బలవంతంగా చేయవచ్చు. అటువంటిది జరుగుతుందని చెప్పడంజరిగింది దీనికి స్పెషల్ ఆఫీసర్ వున్నాడు, ఆస్పెషల్ ఆఫీసర్ వెరిఫై చేసి దానిలోవున్న యదార్థాన్ని తెలుసుకున్న తరువాతనే ఆ సరెండర్‌ను అంగీకరించడం జరుగుతుంది ఏదో బలవంతంగా. ఇతర పద్ధతులలో సరెండర్ చేసుకుంటే అది సరెండర్ కాదు, స్పెషల్ ఆఫీసర్ వెరిఫై చేసారు, స్పెషల్ ఆఫీసర్ అంటే తహసిల్దారు ఎవరో కాదు, జుడిషియల్ ఆఫీసర్ అని అమెండ్ మెంటులో పెట్టడం జరిగింది లోగడ అమెండ్ మెంట్‌లో వుంది కాబట్టి, న్యాయం చేయడానికి ఎక్కువ అవకాశాలు వుంటాయి.

పోతే రంగదాసుగారు ఇదిపెద్దమనుషులను వారియొక్కదయాదాక్షిణ్యాలు పొందడానికి ప్రభుత్వం ఆదరాబాదరాగా తీసుకువస్తున్నటువంటిదని ఆరోపణ చేశారు, ఏపెద్దమనుషుల దయాదాక్షిణ్యాలను ప్రభుత్వం ఆశించడం లేదని మనవి చేస్తున్నాను. వారిని బలపరచాలనిగాని, వారికి మద్దతు యివ్వాలనే ఉద్దేశంగాని లేదు, పేదవారికి సహాయము చేయాలని, పేదవారికి రక్షణ కల్పించాలనే ధ్యేయంతో ప్రభుత్వం యీకార్యక్రమం తీసుకుంది.

అధ్యక్షా, వంకా సత్యనారాయణగారు చెప్పారు— భూస్వాములేదో చేస్తున్నారు, భూసంస్కరణల చట్టాన్ని అలస్యం చేస్తున్నారు, అది అలస్యంచేయడం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వల్ల వారికి కొంత స్థోమతు కలుగుతున్నది; ఇది ముందుకు పోకుండా చేయడానికి యీ కార్యక్రమం తోడ్పడుతుంది అనే అనుమానం వారు వెలిబుచ్చారుకాని ఆవిధంగా జరగదు, ఎందుకంటే పేదవారికి సహాయం చేయాలనే ధ్యేయంతో ప్రభుత్వం యీ కార్యక్రమం తీసుకున్నదే తప్ప భూస్వామ్యవర్గాలను బలపరచాలనే ఉద్దేశముతో మాత్రంకాదని మనవిచేస్తున్నాను అందుచేత తప్పనిసరిగానైన్త్ షెడ్యూలులో మన లాండ్ రిఫార్మ్స్‌ను యాక్టు ఇంక్లూడ్ అవుతుంది. ఇమీడియేట్‌గా దానిని ఇంప్లిమెంట్ చేయడానికిఅన్ని కార్యక్రమాలు తయారుచేసివున్నాం. షెడ్యూలులో చేర్చగానే, వెంటనే ఇక్కడ స్విచ్ ఆన్ చేసి ఇంప్లిమెంట్ చేస్తాం, చేసినప్పుడు, దాదాపు యీ సమస్యలన్నీ. యీ అపోహాలన్నీ తొలగిపోతాయి,

శ్రీ వంకా సత్యనారాయణ:— కరెంటు లేదు; లైట్సు వెలగడంలేదు, స్విచ్ఆన్ చేసి చేస్తామంటున్నారు.

శ్రీ యం వి కృష్ణారావు:— అధ్యక్షా, ఇంత బ్రహ్మాండంగా వెలుగు వుంటే వారు వెలుగు లేదంటే ఎలా? తప్పకుండా వెలుగుతాయి. అందుచేత పేదవారికి సహాయం చేయాలని, ఏ మేరకంగా వారి జీవన ప్రమాణాన్ని పెంచాలని, వారికి వీపనభృతి కల్పించాలని, వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమమిది. అందుచేత ముఖ్యంగా కౌలుదార్లకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో యీ అమెండుమెంట్సు పెట్టాము. కాబట్టి గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని నేను కోరుతున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి:— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు వంకా సత్యనారాయణగారు అడిగినదానికి డైరెక్టు ఆన్సరు చెప్పలేదు అదేమంటే—ఇప్పుడు భూస్వాములు కౌలుదార్లను అమ్మినాము అనే పేరుతో యీ చట్టాన్ని అవకాశముగా తీసుకుని అమ్ముతున్నారు; రేపు భూసంస్కరణల బిల్లు వచ్చినప్పుడు ఆ అమ్మకాలన్నీ చెల్లకుండాపోయి ఆ భూమి తరువాత వారి భూమి అంతా లెక్కలోకి వచ్చి ఎక్సెస్ భూమి సీలింగు యాక్టు క్రిందకు వస్తుందా రాదా? వారు అది చెప్పాలి.

శ్రీ యం. వి. కృష్ణారావు:— ఇదివరకు ఆర్డినెన్స్ జారీచేయడం జరిగింది. పది ఎకరాలకంటే ఎవరూ అమ్మకూడదని ఆర్డినెన్స్ జారీచేయడం, తరువాత చట్టం చేయడం జరిగింది. అందుచేత, వారు ఏమీచేయడానికి వీల్లేదు. అటువంటిది చేస్తే ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ కె. నారాయణ:— అధ్యక్షా, మూడు క్లారిఫికేషన్స్ కావలసి వున్నది. ఒకటి— యీ శాసనం క్రిందకు వచ్చే కౌలుదార్లస్థానం సీలింగు యాక్టులో ఏమి స్థానం వుంటుంది? రెండవది— ఆంధ్ర ఏరియాలో, ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లుగా కౌలు రిజిస్టరుగాని, రికార్డు ఆఫ్ రైట్సుగాని లేవు. ఇవాళ భూములు లగ్గించుకొనడానికి కొత్తగా కౌలు కాగితం సృష్టించరుంటే, యీ సవరణ— సెక్షన్ 15 క్రింద— ఆయన అమ్ముతున్నాను అంటే దానిని నిరోధించడానికి మీవద్దవున్న మెజర్స్ ఏమిటి? మూడవది— తెలంగాణా, ఆంధ్రప్రాంతాలకు సంబంధించి యీనాడు ఒకే యాక్టు చేయడానికి అవకాశం వుంది ఎందుకంటే— తెలంగాణాలో వుండే రక్షిత కౌలుదార్లందరూ కూడా పట్టేదార్లు అయిపోయినారు. మిగిలిన కౌలుదార్లు— వారు తెలంగాణాలో వున్నా, ఆంధ్రలో వున్నా వారి స్థానం ఒకేవిధంగా వుంది, అటువంటప్పుడు ఆంధ్ర ఏరియా కౌలుదారీ శాసనమని, విడిగా వేరువేరుగా చేయవలసిన అవసరమేమిటి? ఇంకొకటి— ఆంధ్ర ప్రాంతంలో కొత్తగా యీ 10 సవరణ (2) క్రింద కౌలుకు యివ్వడానికి ఏమైనా అవకాశం వుందా? ఎందుకంటే— ఆంధ్రకుగాని, తెలంగాణాకుగాని ఒకే విధమైన స్థానం వుంటుంది తప్ప ఆంధ్రరాష్ట్రమంతటికి 1972 సీలింగు యాక్టు వచ్చిన తరువాత, దానిక్రింది ఆంధ్రలో కొత్తగా కౌలుకు యివ్వడానికి అవకాశం యిచ్చి,

తెలంగాణాకు యివ్వకూడదనేది లేదుకదా! అయితే రాష్ట్రమంతటికి ఒకే కౌలు చారి శాసనం చేయడానికి అభ్యంతరమేమి?

6-20 p.m. (శ్రీ ఎం. వి. కృష్ణారావు —సీలింగు యాక్టుక్రింద భూపరిమితులు విధించాము. ఆ పరిమితిపోగా మిగిలిన భూమి కౌలుదారుక్రింద వుంటే అది కౌలు దారుకే చెల్లుతుంది.

(శ్రీ వంకా సత్యనారాయణ .—సీలింగు యాక్టు ప్రకారం ఏ కౌలుదారు ఉంటే ఆ కౌలుదారుకు చెల్లదు, అక్కడ మనం ప్రయారిటీస్ పెట్టాము—ముందు హరిజనులకివ్వాలనీ, తరువాత .. ....

(శ్రీ ఎం. వి. కృష్ణారావు :—కౌలుదార్లు వేరేవారైవుంటే వారికి ప్రిఫరెన్సు యివ్వవచ్చు.

(శ్రీ కె. నారాయణ :—ఆంధ్రలో కౌలుదారులంటూ నిర్ధారణ చేయబడ లేదు. అది యిప్పుడు చేరిస్తే క్రొత్తగా కౌలుదారులనేవారు పట్టుకొస్తారు, ఒక్క ఎకరం కూడా పంచటానికి ఉండదు. దీనివల్ల సీలింగు యాక్టు చచ్చిపోవుతుంది.

(శ్రీ ఎం. నాగిరెడ్డి .—లాండు సీలింగు యాక్టు ప్రకారం—అమ్మకాలు చేసినది ఎక్కౌంటులోకి వస్తుంది. వచ్చిన తరువాత ఎంత మిగిలితే అంతా ప్రయారిటీ ప్రకారం—రెండెకరాలనుంచి యిస్తూ రేట్సుకూడా గ్రేడెడ్‌గా నిర్ణయించడం జరిగింది. ఆ పద్ధతి వస్తుంది తప్ప బినామీగా వున్నవారికి లాండ్ లెస్ పూర్‌గా వున్నాడు కాబట్టి అతనికే పోతుంది అనలేదు. మిగిలిన భూమిని ప్రభుత్వమే ముందుగా తీసుకొని ప్రయారిటీస్ ప్రకారం పంచవలసివుంటుంది.

(శ్రీ వంకా సత్యనారాయణ —ఈ బిల్లు ద్వారా భూస్వామి ప్రయారిటీ యిచ్చి కౌలుదారుకు అమ్ముకోవచ్చు అని ఉన్నది. ఈ బిల్లు పాస్ కాగానే—స్విచ్ ఆన్ చేస్తాము, లైట్లన్నీ వెలుగుతాయి, భూమి అందరికీ పంచేస్తాము అంటున్నారు మంత్రిగారు. జనరలుగా భూసంస్కరణల చట్టం ప్రకారం సీలింగు యూనిట్‌కంటే ఎక్కువ వుంటే అమ్ముడానికి వీలులేదు అని వున్నది. రిజిస్ట్రేషను జరగదు కానీ బినామీగా యిప్పటికే వారు చేసేసుకున్నారు. పంటలో కూడా పుచ్చుకొని జమకట్టుకొంటున్నారు. ఇది పాసైన తరువాత, ఇప్పుడు అమ్మినట్లుగా రికార్డు సృష్టించి వున్నారు కాబట్టి క్లెయిమ్సు వస్తాయి ఈ బిల్లు ప్రకారం వారే అర్హులవుతారు—యిది బినామీ ట్రాన్సాక్షన్సు. దీనివల్ల ఒరిజినల్ బిల్లువల్ల వచ్చే బెనిఫిట్ పోతుంది. ఈ బిల్లువల్ల యీ కాంప్లికేషను వస్తుందని కూడా నేను ఇందాక చెప్పాను. దానికిమంత్రిగారి నుంచి సమాధానం కావాలి.

(శ్రీ ఎం. వి. కృష్ణారావు :—లాండు రిఫారమ్సు యాక్టు పెట్టేముందే భూములను ఎలియనేట్ చేసుకోకుండా ఆపుచేశాము. అది అట్లాగే ఉన్నది యిప్పటికి కూడా. ఆ పరిమితికి ఎక్కువవున్న భూమి వేరవారికి పంచిపెట్టాలనేది లాండు రిఫారమ్సు యాక్టులో ఉన్నది. పరిమితిలు విధించినప్పుడు,

భూఖామందులంచా కూడా గరిమితుంలోకి వచ్చినప్పుడు మిగిలిన భూములు వేదవాళికి పంచిపెట్టడం జరుగుతుంది. కనుు, ఇప్పుడు దానిని గురించి తర్జన భర్జన చేసుకోవలసిన అవసరంలేదు. బినామీ ట్రాన్సాక్షన్సు జరుగుతున్నాయి, అవి లీగలైజు అవుతాయి అనే అభిప్రాయం వారు చెబుతున్నారు. కాని, బినామీ ట్రాన్సాక్షన్సు యిప్పుడుడేకాదు, యిదివరకు కూడా జరుగుతూనే ఉన్నాయి. దానిని గురించి ఏమి చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. పరిమితులను మించిన భూమి వున్నప్పుడు దానిని తీసుకొని వేదవారికివ్వడానికి ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకొంటుంది.

(శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :—బినామీ ట్రాన్సాక్షన్సు—ట్రాన్సఫర్సు జరిగి పోయాయి, యింకా జరుగుతున్నాయి. ఇప్పటివరకూ అవి లోపాయి కారీగా జరిగాయి. వాటికి వాలిడిటీ లేదు. ప్రొటెక్షన్ లేదు, కానీ, దీని ప్రకారం వాటికి లీగల్‌గా ప్రొటెక్షను దొరికే అవకాశం ఉన్నది. అటువంటి అవకాశం లేకుండా చేయడానికి యీ ప్రభుత్వం దగ్గర ఏమి ఉన్నది?

Sri Ch. Parasurama Naidu :—Will the hon. Minister be pleased to clarify that the Land Ceiling Act is alive and with full strength and as such whether the provisions there of with regard to alienation are subsisting? If they are still subsisting and if the Act does not repeal them whether provision of sale contemplated there is not subject to the over-riding provision already been made therein.

(శ్రీ ఎం ఓంకార్ :—అధ్యక్షా, కల్టివేటింగ్ టెనెంట్ అంటే నిర్వచనం యీ విధంగా ఉన్నది.

"Cultivating tenant" means a person who cultivates by his own labour or by that of any other member of his family or by hired labour under his supervision and control, any land belonging to another under a tenancy agreement express or implied, but does not include a mere intermediary : దీని అర్థం—ఇంతకు ముందు ఎన్నాళ్లనుంచి సాగు చేస్తున్నాడనికాని, సాగును ఎస్టాబ్లిష్ చేసుకోడాకి రుజువు చేసుకోవలసిన విషయాలు కాని వేగ్‌గా వున్నాయి. దీనిని బట్టి భూస్వామి తాను అమ్మిన భూమిని—కల్టివేటింగ్ టెనెంట్ అని చెప్పుకోడానికి పూర్తయిన అవకాశం యీ బిల్లులోని ప్రొవిజనుద్వారా ఏర్పడుతున్నది దీనిద్వారా యిల్లీగల్ అమ్మకాలన్నీ కూడా చెల్లడానికి అవకాశం లేదని మంత్రిగారు అంటారా?

(శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, రిజంప్షన్ ఆఫ్ లాండ్ క్లాజు వచ్చేటప్పటికి, లాండ్ హోల్డింగుకు తక్కువ వుంటే—తక్కిన భూమిని తీసుకోడానికి అధికారం ఉంటుందని లాండు సీలింగు యాక్టులో చెప్పారు. ఇక్కడకు వచ్చేటప్పటికి యీ లాండు సీలింగుకు మించి వున్నవారు కౌలుదారులకు అమ్మడానికి వీలులేదని ప్రొహిబిషను పెట్టలేదు. లాండులార్డు కౌలుదారుకు ఫస్ట్ ప్రిఫరెన్సు యిచ్చి అమ్మవచ్చునని ప్రయారిటి యిచ్చారు. లాండు సీలింగుకు మించి వుండినవారు అమ్మడానికి టెనెంటుకు ప్రయారిటి ఉంటుందని క్లారిఫై చేస్తే....రిజంప్షన్ ఆఫ్ లాండ్ వరకు ప్రయారిటీ ఆఫ్ సేల్—

రైట్ ఆఫ్ ప్రిఎంప్షన్ టు ది పెనెంట్—అది క్లారిఫై చేస్తే యీ డౌటు లేకుండా పోతుంది ఈ యాక్టువల్ల లాండు లార్డుకు ఒక రైటు వస్తుంది అది క్లారిఫై చేస్తే యీ డౌటు లేకుండా ఉంటుంది.

6.30 p.m. (శ్రీ ఎం. నాగిరెడ్డి :—క్లాజులలో కొత్తగా పెట్టిన నె. 15 (2) ఈ విధంగా ఉంది.

If the cultivating tenant exercises his option to purchase the land and there is an agreement between the landlord and his cultivating tenant in regard to the price payable, the landlord shall sell the land to such cultivating tenant in accordance with such agreement.

ఎవరిపేరనైనా బినామీగా పెట్టినట్లయితే, బినామీదారుభూస్వామికి లిఖిత పూర్వకంగా భూస్వామి అమ్మడానికి, కౌలుదారు కొనడానికి అంగీకరించినట్లు చూపించినట్లయితే సీలింగు చట్టం క్రింద భూస్వామికి ఇచ్చే కాంపెన్సేషన్ ఎంతో భూస్వామికి వస్తుంది కదా? సీలింగు చట్టంలో చెప్పిన దాని భిన్నంగా భూస్వామి బినామీ కౌలుదారు చేరి ఎగ్రిమెంటు చేసుకున్నామని అంటే ఏమిచేస్తారు? ఈ విధంగా భూస్వామి సర్ప్లస్ లాండ్‌ను వదిలించుకుని ఎక్కువ డబ్బు చేసుకోవడానికి అవకాశం ఇచ్చినట్లే కదా? సీలింగు చట్టం చేసిన సందర్భంలో బినామీ విక్రయాలు కాని ఎగ్రిమెంట్లు కాని చేసుకున్నప్పటికి ఈ భూమిని కూడా లెక్కలోనికి తీసుకుంటామని అన్నారు. అనంతా లెక్కలోనికి తీసుకునే సర్ప్లస్ లాండ్‌ను తీసుకుంటామని అన్నారు బినామీ కౌలుదారు ఉన్నప్పుడు అటువంటి సర్ప్లస్ లాండ్‌ను ఈ చట్టం క్రింద కౌలుదారుకు అమ్ముకోడానికి వీలుంది కదా? ఎలియనేషన్స్‌పై ఉండే ప్రొహిబిషన్‌కు వీటికి ఎట్లా వర్తిస్తుందో చెప్పండి.

(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఎలియనేషన్స్‌ను ప్రొహిబిట్ చేస్తూ మనం చేసిన చట్టంలో అట్లాగే ఉంది. దాని ప్రకారం పది ఎకరాలు పైగా ఉన్నవాడు అమ్ముకోడానికి అవకాశం లేనప్పుడు ఇబ్బంది ఏమీ లేదు. ఆ చట్టం అమలులోనే ఉంది కదా. బినామీ వాటి విషయం. అటువంటివి ఇప్పుడు కాదు. ఇది వరకూ ఉన్నాయి. బినామీ అయినప్పుడు చెల్లవు.

(శ్రీ వంకా సత్యనారాయణ :— బినామీగా ఎప్పుడు జరుగుతున్నాయి అంటున్నారు. సీలింగు చట్టం వచ్చిన తరువాత బినామీ చేసుకున్న వాటిని ఈ చట్టాన్ని ఉపయోగించుకుని లీగలైజ్ చేసుకోడానికి ఇంకా కాంప్లికేషన్స్ క్రియేట్ చేయడానికి ఈ బిల్లు ఉపయోగిస్తుందని మేము అంటున్నాం. దానికి మంత్రిగారు సమాధానం చెప్పడంలేదు. బినామీ బినామీయే అంటున్నారు. దానిని లీగలైజ్ చేసుకోడానికి ఈ బిల్లు ఉపయోగపడుతుంది. స్పష్టంగా ఒక ఉదాహరణ చెబుతాను. మా గ్రామంలో ఒక ఆసామికి 100 ఎకరాలు భూమి ఉంది. సీలింగ్ చట్టం ప్రకారం ఆయనకు వచ్చేది 10 ఎకరాలు. మిగతా 90 ఎకరాలు సీలింగ్ చట్టం ప్రకారం పోతుంది. బినామీగా 20 మందికి అమ్మివేస్తాడు. వారు సెమ్మదిగా తీర్చుకుంటారు. ఈ బిల్లు రాగానే వారందరిని కౌలుదారులుగా ట్రీట్ చేసి వారికే అమ్ముతాడు, కౌలుదారులు కొనుక్కోడానికి

హక్కు ఇందులో ఉంది దాదా కౌలుదారు కౌలుచేసే భూమిని కొనుక్కోవడం. భూస్వామి అమ్మడం లేనట్లయితే క్రిందు లీగల్. అందువల్ల అటువంటి బినామీ ట్రాన్సాక్షన్స్‌కు ఈ చట్టం రక్షణ ఇస్తుంది కాదంటే కోర్టుకు వెడితాడు. మరల లిటిగేషన్ భూస్వాములు చేసే బినామీ ట్రాన్సాక్షన్స్‌కు మీరు ఈ బిల్లు ద్వారా ఓకే చేస్తున్నారు. ఇది డైరక్ట్‌గా ప్రతిపక్షం చార్జి చేస్తున్నాం.

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు —10 ఎకరాలు పైగా ఉన్నవాడు అమ్మడానికి లేదు ఆ ప్రొవిజన్ అట్లాగే ఉంది

(శ్రీ) ఎమ్ నాగిరెడ్డి :—సెం 15 (2) చదివి చూడండి Will the Ceiling Act override this? That is a bill not yet assented to by the President. This is being assented to by the President. Will this override the Ceiling Act or the Ceiling Act override this? మీకు అర్థమయే ఉంటుంది సీలింగ్ చట్టానికి ప్రెసిడెంటు ఎసెంట్ ఐనది కాని ఇంకా 9 ఏ షెడ్యూల్‌లో చేర్చలేదు. అక్కడ ఉన్న సెం. 15 (2) సీలింగ్ చట్టంలోని ఎలినియేషన్స్ ప్రొహిబిషన్‌ను ఓవర్ రైడ్ చేస్తుందా? లేక అదే దీనిని ఓవర్ రైడ్ చేస్తుందా? లీగల్ ఇంప్లికేషన్స్ ఏమిటి?

(శ్రీ) ఎమ్ ఓంకార్ . భూస్వామి రిజంప్షన్ చేసేటప్పుడు సీలింగ్ చట్టానికి సంబంధించి ప్రస్తావన ఉంది. మిగతా చోట్ల సీలింగ్ చట్టానికి సంబంధించిన ప్రస్తావన లేదు. నాట్ విత్ స్టాండింగ్ ఎనీథింగ్ అన్ అదర్ యాక్ట్స్ అని భూమి మిగులు నిషేధ చట్టం వర్తించకుండా కట్టుదిట్టమైన హామీలు ఇక్కడ ఇవ్వబడ్డాయి అది స్పష్టంగా కనిపిస్తూనే ఉంది సెం 15 (2) రిట్రీవేటింగ్ సెనంట్ డిఫినిషన్ బట్టి తేలేది ఏమిటంటే భూస్వామి వద్ద కొన్న ప్రతివాడు కల్టివేటింగ్ సెనంట్ కావచ్చు అమ్ముకున్న భూస్వామి చట్టబద్ధంగా అమ్ముకున్నట్లే అవుతుంది ఈ రకంగా ఇక్కడ పెట్టిన తరువాత బినామీ ట్రాన్స్‌ఫర్స్ తొలగించి ఎదో చేస్తామనుకోడం పొరపాటు. ఈ చట్టం భూస్వాములు అక్రమంగా అమ్ముకోడాన్ని రక్షించడానికే తప్ప మరేమీ కాదు

(శ్రీ) సి.వి.కె రావు :—ఇది మంత్రిగారి పోర్టుపోలియో కాదు ముఖ్య మంత్రిగారి పోర్టుఫోలియో. ఈయన స్టడీచేస్తారని ఆయన ఈయనకు అప్పగించారు. ఈయన స్టడీ చేయలేదు. The Department is not sure. They never expected that we would go so deep into the whole thing. They are not clear in their mind. Why not adjourn and have a discussion later on?

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—మంత్రిగారికైనా ఆఫ్‌హాండ్‌గా చెప్పడం కష్టం కావచ్చు. తమరు ఇప్పుడు సమావేశాన్ని ఎడ్జర్న్ చేసి ఎడ్వకేటు జనరల్ గారి సలహా తీసుకుని ఆయనను ఇక్కడకు కూడా రప్పించి చేస్తే బాగుంటుంది. వారు ప్రవేశపెట్టిన చట్టాన్ని వారే నాశనం చేయడం బాగాలేదు. వారికి పుట్టిన బిడ్డ గొంతుక వారే కోయడం మంచిదికాదు.

(శ్రీ సి.వి.కె. రావు :—వారికి పుట్టిన బిడ్డను మరొక సుప్రుం వద్ద పోశే స్తున్నారు.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—1972 లో ప్రొహిబిషన్ ఆఫ్ ఎలిసియేషన్స్ చట్టం చేస్తాం. అది అన్నింటిని కవర్ చేస్తుంది. దాని ఇంప్లికేషన్స్ గురించి అనుమానం అక్కరలేదు.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇందులో ఆ చట్టం ప్రస్తావన ఉందా ?

(శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—దానికి ప్రసిడెంటు ఎసెంట్ ఇచ్చారు. 9 వ షెడ్యూల్‌లో చేర్చడానికి ఆగి ఉంది. ఇప్పుడు అమ్ముకోడానికి లేదు.

(శ్రీ వంకా సత్యనారాయణ :—దీనిప్రకారంగా అమ్ముకోవచ్చు.

(శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :— దానికి లోబడే చేసుకోవాలి.

(శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :—సీలింగ్ చట్టం ప్రకారం మిగులు భూమిదారుడు కౌలుదారుకు అమ్మాను అని చెప్పే హక్కు ఉందా లేదా అనేది క్లారిఫై చేయండి.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—కాంగ్రెసు హరిజన సభ్యులు మాట్లాడరు, ఎందు చేత ?

6.40 p.m. (శ్రీ ఎస్. వెంకటరత్నం :—అధ్యక్షా. మన గౌరవనీయులైన మంత్రి గారు చెప్పినదానిలో చిన్న ప్రాబ్లము వచ్చింది ప్రొహిబిషన్ ఆఫ్ ఎలియనేషన్స్ ఆక్టులో అమ్మడానికి వీలులేదని అన్నారు. ఈ ఆక్టులో అమ్మడానికి వీలుంది. రెండూ కూడా స్టేటు గవర్నమెంటుకు సంబంధించిన యాక్టులే. స్టేటు గవర్నమెంటు పాసుచేసినప్పుడు ఒక ప్రొవిజన్ రెండవ ప్రొవిజన్‌కు అడ్డం రాకుండా ఒక ప్రొవైజో ఏర్పాటుచేసుకోవాలి. మొదట పాసుచేసినది సెంట్రల్ ఆక్టు అయినట్లయితే అది దీని మీద ఓవర్-రైడ్ చేస్తుంది. రెండు యాక్టులకు కాన్‌ఫ్లిక్ట్ వచ్చినప్పుడు దట్ కాన్‌ఫ్లిక్ట్ షుడ్ బి రిజాల్వ్డ్. ఆ డిస్టింక్షన్ కాస్త మనస్సులో పెట్టుకుని క్లారిఫై చేయాలి.

Sri C.V.K. Rao :—The Chief Minister also is not in the House, He will be able to throw some light on this thing.

6.43 p.m Mr. Speaker :—It is not necessary. I will adjourn the House now and we will meet at 7 p.m. again.

(The House re-assembled at 7.00 p. m. with Mr. Speaker in the Chair).

7.00 p. m. Mr. Speaker:—Now, once again I will give an opportunity to Mr. Nagi Reddy or one of you. Please raise the points, what you wanted specifically.

Sri C.V.K. Rao:—I raise a point of order. Now, this piece of legislation as is known is brought in a complete hasty manner. That is why so much of worry is created to the opposition. And now, I would like to bring to the notice of the Chair that this was a legislation done in 1970 and what is more, the President gave his message perhaps in 1972. And then, the amending Bill is brought before this House in 1974. What is more, in the meantime the Assembly was suspended. After the Assembly was suspended, what was the fate of this Bill? And as such this Bill can have no holding whatsoever. A fresh piece of legislation has to be brought before the House. The thing has totally lapsed. That is my point of order.

Mr. Speaker: -I will answer your point of order. I am very clear on that. It won't lapse like that.

"There is no express provision in the Constitution regarding the effect of dissolution on a Bill which has been passed by the two Houses of Parliament and sent to the President for assent. It has, however, been held that such a Bill does not lapse on dissolution of Lok Sabha." That applies to the Assemblies also. "Further, if such a Bill is returned by the President for reconsideration, the successor House can reconsider it and if it is passed by the successor House (with or without amendments), it will be deemed to have been passed 'again'."

So, there is no point of order.

Sri C.V.K. Rao:—Who made that observation?

Mr. Speaker: –This is from the Practice and Procedure of Parliament (Kaul & Shakder) on a similar point raised, the decision was given. And later on, on some other occasion, it went to the Supreme Court and the Supreme Court also held this opinion:

Sri C.V.K. Rao: -What was observation made by the Supreme Court, Sir?

Mr. Speaker: –"It is significant that whereas Clause (3) deals with the case of a Bill pending in the Legislature of a State, Clause(5) deals with a Bill pending in the Legislative Assembly of a State or pending in the Legislative Council; and that clearly means that a Bill pending assent of the Governor or the President is outside cl.(5). If the Constitution-makers had intended that a Bill pending assent should also lapse on the dissolution of the Assembly a specific provision to that effect would undoubtedly have been made. Similarly, if the Constitution makers had intended that the dissolution of the Assembly should lead to the lapse of all pending business, it would have been unnecessary to make the provisions of cl (5) at all. The

cases of Bills contemplated by Clause 5 would have been goverened by the English convention in that matter and would have lapsed without a specific provision in that behalf. Therefore, it seems to us that the effect of Clause (5) is to provide for all cases where the principle of lapse on dissolution should apply. If that be so, a Bill pending assent of the Governor or President is outside Clause(5) and cannot be said to lapse on the dissolution of the Assembly.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఇందులో ప్రధానముగా మనకు కొట్ట వచ్చినట్లు కన్పించేది 15 వ సెక్షను. దీనిలో మొదట any landlord intending to sell the land leased to a cultivating tenant shall first give notice to such cultivating tenant of his intention to sell such land, and requiring him to exercise his option to purchase the land. The particulars to be specified .. ....'' అని అన్నారు కాబట్టి ఏ భూస్వామి అయినా తన భూమిని లీజ్ కి యిచ్చిన అతనికి, కల్టివేటింగ్ టెనెంటుకు అమ్మాలి అంటే నోటీసు యివ్వాలని ఫస్ట్ పేరాలో చెప్పారు రెండవదానిలోకి వచ్చేటప్పటికి టెనెంటు తన ఆప్షన్ ని కోరుకోవచ్చు టెనెంటు, లాండ్ లార్డ్ ఇద్దరూ అగ్రిమెంటుకు వస్తే ఆ భూమిని ఇన్ స్టాల్ మెంట్స్ మీద టెనెంటుకు అమ్మి వేయవచ్చును అన్నారు. ఇన్ స్టాల్స్ మెంట్స్ ఎట్లా వుండాలి, వాల్యూ ఎంత.....

Mr. Speaker :—He should have the intention and declare his intention to sell that land. That is prohibited by the earlier Act which we have made i. e., Prohibition of Alienation of Agricultural under Clause 5.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—సీలింగ్ ఆక్టులో అమ్ముకోడానికి వీలులేదని ప్రోహిబిట్ చేశారు. ఎంతవరకు అంటే 10 ఎకరాల పైవారు అని పెట్టారను కోండి. సీలింగ్ ఆక్టు ప్రకారము బీనామీ విక్రయాలు చేసినపుడు, ఏకకమైన అమ్మకాలు చేసినపుడుఅవన్నీ లెక్కలోకి తీసుకొనకుండా, అతనిపేర ఏదయితే భూమి వుందో దానిని అకౌంట్ లోకి తీసుకొని ఎక్సెస్ లాండ్ ని పంపకము చేస్తాము అన్నారు. దానికి ఒక పద్ధతి నిర్ణయించారు. రేటు విషయము గ్రేడెడ్ గా పైకి వచ్చేటప్పటికి తక్కువ అన్నారు. ఆ పంపకము కూడ హరిజనులకు, గిరిజనులకు ప్రాధాన్యత యిస్తామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :—పంపకము చేయడానికి హక్కు లేదు కదా.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—దానిని ఓవర్ రైడ్ చేస్తూ కల్టివేటింగ్ టెనెంటు వున్నట్లయితే వారికి అమ్ముకోడానికి లాండ్ లార్డుకి హక్కు వుంది. యిందాక వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు 100 ఎకరాల పెద్ద రైతు వుంటే 90 ఎకరాలు అమ్ముకొని 10 ఎకరాలు వుంచుకొన్నారనేది వస్తుంది. ఈ టెనన్సీ ఆక్టు ప్రకారం చూస్తే ఎంత వున్నా కాని అమ్ముకోనడానికి హైము లిమిట్ లేదు. సీలింగ్ ఆక్టుకు లోబడి చేయాలనే ప్రొవిజో యిందులో లేదు. సీలింగ్ ఆక్టుకు

లోబడి ఈ ఆక్టు వర్తిస్తుందనే ప్రొవిజో ఏమీ దీనిలో లేనపుడు ఈ కొనన్సీ ఆక్టు ప్రకారము కొనంటుకి అమ్ముకొన్నాననే కారణముతో లాండ్ లార్డు అమ్ముకొనడానికి అవకాశము స్పష్టముగా దీనిలో కన్పిస్తున్నది. దీనిని ఓవర్ రైల్ చేయడానికి, ఈ రకముగా కొనెంటుకు అమ్ముకొనడానికి వీలు లేకుండా సీలింగ్ ఆక్టుకు లోబడి వుండే ప్రొవిజను ఇందులో ఏమి వుంది? ప్రభుత్వము దీనిని ఎట్లా అడ్డు పెడతారు? కొనెంటుకు అమ్ముకొన్నాను అంటే ప్రభుత్వము చేయగలిగినది ఏమి వుంది? దీనిలో సీలింగ్ ఆక్టును ఓవర్ రైడ్ చేసే పరిస్థితి వుంది. వెంకటరత్నంగారు ఒక పాయింటు రెయిజ్ చేశారు. ఈ సీలింగ్ ఆక్ట్ స్టేటు గవర్నమెంటు ఆక్టు. కొనన్సీ ఆక్టు స్టేటు గవర్నమెంటు ఆక్టు. సెంట్రల్ ఆక్టు వచ్చి ఓవర్ రైడ్ చేసే సమస్య లేదు. సబ్జెక్టు టు ది కండిషన్స్ ఆఫ్ ది సెంట్రల్ ఆక్టు అనడానికి లేదు. సీలింగ్ ఆక్టుకు లోబడి ఈ కొనన్సీ ఆక్టు అమలు జరుగుతుందనేది దీనిలో లేదు. ఈ రెండూ స్టేటు ఆక్టులు అయినప్పుడు అమ్ముకొనడానికి వీలు కాదు అని స్టేటు గవర్నమెంటు అన్నప్పటికి ఏ కారణాలవలన సవాలు చేయడానికి అవకాశము వుంది? భూస్వాముల వత్తిడి వల్లనో, కుట్ర వల్లనో దీనిని తీసుకువచ్చారేమో అన్పిస్తున్నది దీనిని యిప్పుడు తీసుకురావడము అనవసరము. దీనిని భూస్వాములు ఉపయోగించుకొనడానికి అవకాశము యిస్తున్నది. అందువల్ల ఈ ప్రొవిజను తీసి చేయడమైనా జరగాలి లేకపోతే సీలింగ్ ఆక్టుకు లోబడి ఈ ఆక్టు వుంటుందనే ప్రొవిజను అయినా వుండేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) యన్. వెంకటరత్నం :—అధ్యక్షా, నాగిరెడ్డిగారు చెప్పినదే కాకుండా right of tenant to purchase the land, not right of the land owner to sell. That is what is called right of pre-emption in Law, అని వుంది. యిప్పుడు కొనెంటు పర్చేజి చేసుకోవాలంటే ఈ కొనెంటూ, వేరే కొనెంటూ అనే వర్డ్ యిప్పుడు రాదు. కొనెంటు అనే పేరు పెట్టి ఎవరైనా అగ్రిమెంటు లాండ్ లార్డ్‌తో కావడానికి అవకాశము వుంది.

Mr. Speaker :—Any landlord intending to sell the land leased to a cultivating tenant shall first give notice to such cultivating tenant of his intention. That intention is prohibited. He cannot do that.

Sri N. Venkatarathnam :—Not under this Act.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—సీలింగ్ ఆక్టుక్రింద ప్రొహిబిట్ చేయబడినది ఈ ఆక్టు అవకాశము యిస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :—లేదు. There is another thing. You see clause. 9.

Clause 9 is very clear. 7.10 p. m.

శ్రీ యం నాగిరెడ్డి —ఇదివరకు ఫోర్స్‌లో వున్నదానికి వుంది దానిని ఓవర్‌రైడ్‌చేస్తూ ఇది ఫోర్సులోకి వస్తుంది ఇంతవరకు ఫోర్స్‌లో వున్నవి ఈ యాక్టు ముందు చెల్లవు

Mr. Speaker :–Ceiling Act has not come into force. Prohibition of alienation has come into force.

శ్రీ వంకా సత్యనారాయణ :—భూస్వాములు పది ఎకరాల లోపు వుంచే అమ్ముకోవచ్చునని వుంచే సరిపోతుంది ఆయాక్టు ప్రకారం సీలింగ్‌లోపు అమ్ముకోటానికి అవకాశం వుంది. అది ఇక్కడ స్పష్టంగా వుండాలి.

శ్రీ యం ఓంకార్ –మొత్తన్ని ఎమెండ్ మెంట్ బిల్లును సమగ్ర దృష్టితో చూచి నప్పుడు మూడు ప్రధానమైన సెక్షన్స్ దృష్టిలో పెట్టుకొని దీనియొక్క రిపర్కషన్స్ చూడాలి. దీనికి కాస్త ముందు ప్రోహిబిషన్ ఆఫ్ ల్యాండ్ ఎలియనేషన్ యాక్టు వుంది. దాని తరువాత చేసింది లాండ్ సీలింగ్ యాక్టు కూడా వుంది. ఆ రెండూ వున్న తరువాత 74 వ సంవత్సరంలో దీనిని చేస్తున్నాము 72 లో చేసిన యాక్టులో ఒక ప్రొవిజన్ వుంది నాట్ విత్ స్టాండింగ్ కంట్రైనింగ్ ఎనీ అదర్ యాక్టు వగైరా–వగైరా అని దానిలో చెప్పారు అవి అమలులో వున్న తరువాత వుయ్ ఆర్ మేకింగ్ దిస్ న్యూ ఎమెండ్ మెంట్ కంపారిటివ్ స్టడీ కోసం మూడు సెక్షన్స్ రిఫర్ చేస్తాను ఒకటి రిట్రెంచింగ్ కొనెంట్ అంటే ఏమిటి అని సెక్షన్ 1 సబ్ సెక్షన్ 2 లో చెప్పారు రెండు సెక్షన్ 12 లో Resumption of possession of land leased to a tenant by landlord in certain cases అనే చోట ఇదివరకు వున్నవాటిని సవరిస్తూ స్పష్టంగా ఏమి చెప్పారంటే ఆంధ్ర ప్రదేశ్ లాండ్ రిఫార్మ్స్ సీలింగ్ ఆన్ ఎగ్రికల్చర్ హోల్డింగ్స్ యాక్ట్ 72 అని దాని రిఫరెన్స్ ఇచ్చి దాని దృష్ట్యా సీలింగ్ పరిమితి మూడింట రెండు వంతులను మించి భూమి వుండకూడదు బేదఖలు చేసి తిసికున్నవి కలుపుకోంటే అని స్పష్టంగా చెప్పారు. ఇక్కడ ల్యాండ్ సీలింగు యాక్టు మెన్షన్ చేశారు. సెక్షన్ 15 చూస్తే దానికి సంబంధించిన సబ్ సెక్షన్ చూస్తే భూస్వామి అమ్ముకోటానికి, రిట్రెంచింగ్ కొనెంట్ కొనుక్కోటానికి... రిట్రెంచింగు కొనెంట్ అంటే ఎవడైనా కావచ్చు ప్రొహిబిషను ఆఫ్ ల్యాండ్ ఎలియనేషన్ గురించికాని, లేక తరువాత పాస్ అయిన ల్యాండ్ సీలింగు యాక్టు గురించి కాని సేవింగ్ దీనిలో ఎక్కడా లేదు. యాటోమేటిక్‌గా కోర్టులో లిటిగేషన్‌కు ఆస్కారం వుంటుంది అంతిమ ఫలితం ఏమంటే బెనిఫిట్ ఆఫ్ డౌట్ క్రింద కాని, లేకపోతే చేసిన యాక్టు కాబట్టి వాటిని తప్పనిసరిగా ఇది ఓవర్‌రైడ్ చేస్తుంది ప్రొహిబిషన్ ఆఫ్ లాండ్ ఎలియనేషన్ యాక్టు ముట్టుకోటానికి వీలులేదనే స్పష్టమైన విశ్వాసం మంత్రిగారికి వున్నప్పుడు ఒక సబ్ సెక్షన్ యాడ్ చేయవచ్చును కదా. వారికి ఇంత మొండి పట్టుదల ఎందుకు? కావాలంటే నాలుగురోజులు టైమ్ తీసుకోమనండి.

Atleast whatever protection is given under the Acts earlier, they must be saved. ఆ దృష్టితో చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు:— ప్రభుత్వం కూడా తమ పాలసి స్టేటుమెంటులో ఎగ్రికల్చరల్, సీలింగు యాక్టులు ఇంప్లిమెంటేషన్‌కు వచ్చిన తరువాత, ల్యాండ్ ఎనన్సి బిల్లుకు ఎమెండ్ మెంట్ ప్రపెసిడెంటు ఇచ్చిన సూచనల దృష్ట్యా అమలు చేస్తాము అని ఎనౌన్సు చేశారు. స్పష్టమైన పిక్చర్ ఎనెంట్ విషయంలో, లాండ్ విషయంలో లేదు. అందుచేత దీనిని హర్రీగా చేయడం దురుద్దేశంతో కూడుకున్నది కనుక, ఇది సమగ్రమయినదికాదు కనుక దీనిని వాయిదా వేయడం మంచిదని సూచిస్తున్నాను

(శ్రీ) ఎన్. వెంకటరత్నం:—ఇందాక మాట్లాడుతుంటే మధ్యలో ఇంటరప్షన్ వచ్చింది. 15 లో సెంబర్ వన్ (I) Any land lord intending to sell the land. Landlord's intention to sell the land. ఎనెంట్ లాండ్‌లార్డు ఒక ఎగ్రిమెంటుకు ఎంటర్ అయితే "If the cultivating tenant exercises his option to purchase the land there is an agreement between the landlord and his cultivating tenant in regard to price payable, the landlord shall sell the land to such cultivating tenant in accordance with such agreement. కోర్టు వ్యవహారం వస్తే లాండ్‌లార్డు ఈ యాక్టు ప్రకారం నేను అమ్మకతప్పదు, అమ్ముతానన్నాను అతను కొంటానన్నాడు అని అంటాడు. అలా అన్న తరువాత హి మస్ట్ సెల్ ది లాండ్. అతను అమ్మను అనటానికి వీలులేదు. ఒకసారి ఎనెంట్‌కు ఆప్షన్ ఇచ్చిన తరువాత, కొంటాను అని అన్న తరువాత లాండ్ లార్డు తిరిగి అమ్మను అనటానికి హక్కులేదు.

మిస్టర్ స్పీకర్:— అది ఎరైజ్ అయ్యేది అమ్ముతాను అనే ఇన్ ఎనెన్స్ డిక్లేర్ చేసిన తరువాతనే కదా.

(శ్రీ) ఎన్. వెంకటరత్నం:— చేస్తాడు, Because he has got a right.

(శ్రీ) వంకా సత్యనారాయణ:— ఆ ఇన్ ఎనెన్స్ ఎవరికి తెలియపర్చాలి?

మిస్టర్ స్పీకర్:— ఎనెంట్‌కు ..... ఆ ఇన్ ఎనెన్స్ ప్రొహిబిట్ చేసింది కదా లాండ్ ఎలియనేషన్ యాక్టు?

Sri N. Venkataratnam:— Though, prohibition is made in other Act, it does not apply to this Act.

Mr. Speaker:— Clause 9 of the Act will prevent the landlords.

Sri N. Venkataratnam:— It cannot Sir, unless it is specifically said.

Sri Ch. Parasurama Naidu:— I will explain the position, Sir.

Mr. Speaker:— Let us hear what Mr. Naidu says.

(శ్రీ) ఎన్. వెంకటరత్నం:— అట్లా చేయడానికి వీలులేదు. మాకు తెలిసినంత వరకు ఆ యాక్ట్, ఆ ప్రొవిజన్స్ ఆ యాక్టు వరకే వర్తిస్తాయి అన్‌లెస్ ఇట్ ఈజ్ స్పెసిఫిక్‌ల్లీ మేడ్. దానిలో వున్న ప్రొహిబిషన్, ఈ యాక్టుమీద వర్తించటానికి వీలు లేదు. దానిలో ప్రొహిబిషన్ వుంది కాబట్టి ఆ ప్రొహిబిషన్ దీనికి వర్తిస్తుందని తమరు చెబుతున్నారు. ఆ యాక్టులోని ప్రొహిబిషన్ వర్తిస్తుందని మనం

అనుకుంటే రిజమ్షన్ ఆఫ్ ల్యాండ్‌కు పబ్లిక్యులర్‌గా ఆ యాక్టులో చెప్పవలసిన పనిలేదు కాని మనం మెన్షన్ చేశాము. లాండ్‌లార్డుకు తమ లాండ్ హోల్డింగ్ కన్న తక్కువగా వుంటే ఎంత ల్యాండ్ మిగతాదిరావాలో అంతవరకూ రెజ్యూమ్ చేసుకోవచ్చునని వుంది. ఆ ప్రొహిబిషను దీనిమీద వర్తించాలి అని దీనిలో స్పెసిఫిక్‌గా వుండాలి.

Sri Ch. Parasurama Naidu :--Mr. Speaker, Sir, there appears to be any amount of confusion.

Mr. Speaker:— Do not add any more.

Sri Ch. Parasurama Naidu:—The point here is, it is only a process of expression or intention or willingness to choose. Nothing more than that. I am prepared to offer my land and he is prepared to take that. They have been given freedom. This does not authorise sale as such. Simply it is a matter of negotiation. Beyond that there is no problem. It is not said like.. "Notwithstanding anything laid down or said in the Ceilings Act or the Land alienation prohibitionAct" If it was like that, then only that Act can be repealed otherwise it would not. The learned Speaker was pleased to read out Section 9 of the Act. My friends mis-understood that it was in force. So, Section 9 is prohibitive of other provisions that comes into force contrary to it. It is so clear and we need not ourselves be overwhelmed by that sort of confusion.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, సెక్షన్ 15 (2) లో యఫ్ "If the cultivating tenant fails to exercise his option ..

మిస్టరు స్పీకరు :—ఎలియనేషన్ ఆఫ్ ప్రొహిబిషన్‌లో వున్నటువంటిది...

(శ్రీ) వంకా సత్యనారాయణ :—అనాటికి ఫోర్స్‌లో వున్నంతవరకు అది చెల్లుతుంది. అది తప్పకుండా ఫోర్స్‌లోకి వస్తుంది. అయితే కొత్తగా ఫోర్స్‌లోకి వస్తుంది, పాసు చేస్తున్నాముగదా.

మిస్టరు స్పీకరు :—ఫోర్స్‌లోకి వచ్చినా the Clause 9 of the Alienation Act over-rides the provision.

7.20 p.m (శ్రీ) వంకా సత్యనారాయణ :—ఎలాగ? ఇది ఫోర్స్‌లోకి వచ్చిన తరువాత యాక్టులోని ఆ క్లాజు ప్రకారముగా the landlord shall be entitled to sell the land to any other person at a price not less than the price offered to the cultivating tenant.

As per the Act, the landlord can sell the land to the tenant అమ్మి వేస్తాడు.

Mr. Speaker :—Prohibition of alienation of lands would not go. There is clause 5.

Sri V. Satyanarayana :—No, Sir.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఎట్లా ? చెనంటు అని ప్రూవ్ చేసుకుంటాడు. యాజ్ యిట్ యిజ్‌గా సెక్షన్ 5 ఫోర్స్‌లో వుంది. అయినప్పటికి బినామి చెనంట్సుకు యిచ్చారు, యీ క్లాజు ఆధారము చేసుకొని ఒమ్మివేస్తారు.

మిస్టరు స్పీకరు : -అమ్మకూడదని ప్రొహిబిషన్ వుందిగదా

శ్రీ వంకా సత్యనారాయణ :—ఎప్పటికి ? ఇది అమ్మాలని వుంది. అది అమ్మకూడదని వుంది.

మిస్టరు స్పీకరు : —ఇందులో ఏమి వచ్చినప్పటికి కూడా 9 వల్ల యిది వర్తిస్తుందిగాని అది వర్తించదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఎన్ని సేవింగు క్లాజెస్ పెట్టినప్పటికి యిది పాసు చేసిన తరువాత యిది అమలు జరుగుతుంది.

శ్రీ యం. నాగిరెడ్డి : — ఇంతకుముందు సీలింగు యాక్టు పెట్టేప్పుడు యిది వరకు ఏ యాక్టు వున్నప్పటికి చానిని ఓవర్ రైడ్ చేస్తూ యిది అన్నారు. ఇదివరకు సీలింగు యాక్టును ఓవర్ రైడ్ చేయడానికి పెట్టవలసిన అవకాశం వుంది. పాత వాటిని ఓవర్ రైడ్ చేయడానికి వీలు లేకుండా దీనిలో వుంది తప్ప అమలులో వున్నటువంటి యాక్ట్సును ఓవర్ రైడ్ చేస్తూ సీలింగు యాక్ట తప్ప, రాబోయే యాక్టులను గురించి ఫోర్స్‌లో పెట్టాలని దీనిలో ఎక్కడ వుంది ?

మిస్టరు స్పీకరు :—ఎందుకు లేదు. Till such time this is repealed, this will be in force whatever enactment you may make.

శ్రీ యం నాగిరెడ్డి :—అలాగయితే కాంప్లికేషన్స్ ఎందుకు ? ప్రొవిజో పెట్టి ల్యాండు సీలింగులోని సెక్షన్ 9 ని యిది ఓవర్ రైడ్ చేయదని పెట్టుమనండి. నమితి ప్రెసిడెంటు ఎన్నిక కావాలంటే ...

మిస్టరు స్పీకరు :- అవి అన్ని చెప్పకండి....

శ్రీ యం. నాగిరెడ్డి :—మూట మీద వచ్చి చెల్లుతుందని ఒకరు చెల్లదని అంటే తరువాత ప్రభుత్వం అమెండుమెంటు తెచ్చింది. మా వుద్దేశము అదేగాని హైకోర్టు తీర్పు ప్రకారము వెళ్లవలని వచ్చింది అన్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, సెక్షన్ 9 చదివి విన్పించారు. యీ యాక్టు పాసు చేసే ముందు కొన్ని యాక్ట్సు పాసు చేశారు. ఆ యాక్ట్సు పాసు చేసేప్పుడు యీ యాక్టు మనస్సులో లేదు, కాబట్టి యీ యాక్టులో ల్యాండు సీలింగుకు విరుద్ధమైనటువంటి ప్రొవిజన్స్ వుండవచ్చు. అంతకుముందు చేసిన యాక్టులు. యీ ఆక్టుతో రద్దు అయిపోతాయని యిందులో ఎనాక్ట్‌మెంటు, కాని దీని తరువాత పాసు చేసే యాక్టులు అన్ని కూడా దీనిని మనస్సులో పెట్టుకొని చేసే యాక్ట్సు. ఈ యాక్టును యిందులో వుదహరించకపోతే కావాలని చెప్పి యీ ప్రొవిజన్స్‌ను చాటవేసినట్లు అవుతుంది. ల్యాండు సీలింగు యాక్టు స్టాండర్డుగా తీసుకుంటే, అంతకుముందు పాసు చేసిన యాక్ట్సు. యివి దృష్టిలో

పెట్టుకొని చేసినవి కావు. యీ యాక్టులో వున్న ప్రొవిజన్స్ నిరుద్ధంగా వుంటాయేమోనని యిందులో సెక్షన్ 9 యాడ్ చేశారు. ఇక నుండి పాసు చేసేవి యివి దృష్టిలో పెట్టుకొని చేసేవి. ఈ యాక్టును పలకరించకుండా చేస్తే యింటెన్షనల్‌గా యీ యాక్టును బైపాస్ చేసి, చేసిన దానికి ప్రత్యేకమైన రైట్స్ వస్తున్నాయి సెక్షన్ 15 నుండి.

Mr. Speaker :—This is the Act of 1956 we are amending.

Sri N. Venkataratnam :—I wish to explain further ..

Mr. Speaker:—Let us hear Sri Pulla Reddy.

(శ్రీ పాగ పుల్లారెడ్డి (గద్వాల్) :—అధ్యక్షా, ఇదివరకు మనము ఒక సీలింగు యాక్టును పాసు చేసుకున్నాము, అది 9వ షెడ్యూల్‌లో యాడ్ అవడానికి పార్లమెంటులో వుంది. మనకు ప్రెసిడెంటు నుండి వుత్తర్వు వచ్చింది, యీ అమెండుమెంట్సు కన్సిడర్ చేయండి యీ సెనన్సీ యాక్టులో అని. ప్రెసిడెంటుగారు యిచ్చిన తాఖీదు ప్రకారముగా తీసుకువచ్చి అమెండుమెంట్సు ఆలోచిస్తున్నాము. ఏదైతే సీలింగు యాక్టు చేశామో, దాని ప్రొవిజన్స్ దీనివల్ల డిఫీటు అవుతాయేమో అని గాకుండా జాగ్రత్త పడడం మంచిది అని యీ హౌస్‌లో చాలామంది అంటున్నారు. నా అభిప్రాయములోకూడా సీలింగు యాక్టు అనేది ల్యాండ్ హోల్డింగ్సును రెడ్యూస్ చేసే యాక్టు. ఒకసారి ల్యాండు హోల్డింగ్సును రెడ్యూస్ చేసి సైజబుల్ ల్యాండు హోల్డింగ్సు ఏర్పాటు అయిన తరువాత, సెనన్సీ యాక్టు వుండిన రైతుల రక్షణ కొరకు ప్రవేశపెడితే బాగుంటుంది, నిక్రమంగా వుంటుంది. అయితే ప్రెసిడెంటుగారి ఆర్డరు ప్రకారముగా యీ అమెండుమెంటు చేయవలసి వుంది, కనుక నేను మీకు చిన్న సూచన చేస్తున్నాను. సెక్షన్ (1) లో "it shall come into force at once" అని వుంది. దానిని అమెండు చేసి, దిస్ అమెండుమెంటు అంచే, యిదివరకు వుండిన యాక్టు ఫోర్స్‌లో, వుంటుంది, అది రివీల్ చేయడం లేదు. These amendments shall come into force on such date as the State Government may, by notification in A. P. Gazette....appoint.

(శ్రీ యం. నాగిరెడ్డి :—అట్లా అంచే రేపే చేయవచ్చు.

(శ్రీ యం. వి. కృష్ణారావు :—దీనిలో It is mentioned like this : "It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint."

(శ్రీ పాగా పుల్లారెడ్డి :—అది వుండినప్పుడు యీ డౌట్ పడయితే నోటిఫై చేస్తామో After the Ceiling Act comes into force, హౌస్ యొక్క అండర్ స్టాండింగ్‌తో after the ceiling Act is included in the 9th Schedule and communicated to our House, then we will notify this date. అప్పుడు సరిపోతుంది. బ్యాలెన్సింగు వుంది, ఈ అండర్‌స్టాండింగుతో దీనిని అవుట్ యిట్ యాజ్ యిజ్ యాక్సెప్టు చేయడం సముచితమని భావిస్తున్నాను.

Mr. Speaker :—Let us have commitment from the Minister.

Sri p. Ramachandra Reddy (Sangareddy) :—It is nobody's intention that the very purpose or aim of the Ceiling Act should be defeated. I wish to submit that Hyderabad Tenancy Act was there in operation in the Telangana area and under Section 38 (d) and (e) a tenant can purchase and tenant can become owner of the land. That is in operation. So, this Clause is similar to that Clause. Therefore, I request the Minister to keep in view Section 38(d) (e) of Hyderabad Tenancy Act, while giving clarifications or explanation and see whether there was any deviation or not. This is the Clause which is existing in half of the State under different Act. But anyway it is the intention of this side of the Legislators also that the aim of the Land Reforms Act should not fail. If there is any alternative let the Members suggest to the Government. Anyway it is already there under 38 D and E in Telangana area. There is nothing wrong in extending it to Andhra area. 7-30 a.m.

Sri M. Omkar :—There is lot of difference between both these definitions.

(శ్రీ యం. వి. కృష్ణారావు— ఇందులో ఇప్పుడు నాగిరెడ్డిగారు ఇతర పెద్దలూ ఓవర్ రైడు చేస్తుందా లేదా అనే దానిగురించి చెప్పారు. In Act 13 of 72 'Act to prohibit alienation of agricultural lands, certain persons in the State of Andhra Pradesh'.

ఆక్టు పెట్టాము. క్లాజు అయిదులో—'No person whose holding as on the date of commencement of this Act or at anytime thereafter exceeds the specified shall alienate such holding any or any part thereof by way of sale, lease for a period of six years, gift, exchange etc అనేది స్పెసిఫిక్‌గా అంటే

In case of wet land 4 hectares (10 acres) and in case of dry land it is 10 hectares (25 acres). ఇది మనం ఆక్టులో పెట్టాము. క్లాజు 9 లో Provisions of this Act shall have effect notwithstanding anything inconsistent therewith in any other law for the time being in force or any custom, usage or agreement or decree of order of a court tribunal or other...."

అని పెట్టాము ఇప్పుడు ఆక్టు అయింది. ఆక్టు 56 కు ఎమెండుమెంటు వస్తున్నది క్లాజు 17 లో 56 ఆక్టులో పెట్టిందే.

Act to override contracts and other laws. Provisions of this Act shall have effect notwithstanding anything inconsistent therewith contained in any pre existing law, custom, usage; agreement or decree

or order of a court. 56 లో పెట్టాము. ఇప్పుడున్న ఆక్టు ఉంటే ఇది ఓవర్ రైడ్ చేస్తుంది. 72 లో ఆక్టుకు సంబంధించినంతవరకూ ఏమి పెట్టినా ఇది ఓవర్ రైడ్ చేస్తుంది అనేది ఉంది. క్లియర్‌గా ఉంది.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—74లో పాస్ చేసిన క్లాజుకు లైఫ్ ఉంటుందా ఉండదా దానికి విరుద్ధమయిన క్లాజు ఉంది దీనిలో.

(శ్రీ) యం. వి. కృష్ణారావు :—పది ఎకరాలకు పయిన ఉంటే అమ్మడానికి వీలులేదు. అని ఎగ్జిస్టింగు ఆక్టులో ఉంది. ఇప్పుడు మనం అమెండు చేస్తున్నాం ఇది దేనికోసమో అనే ఇంటెన్షను లేదు. ప్రొసిడెంటుగా మెసేజి ప్రకారంగా అమెండుమెంటు పెట్టాము. (శ్రీ) పుల్లారెడ్డిగారు చెప్పినట్లుగా ఉంది. It shall come into force on such date as the State Government may by notification in Andhra Pradesh gazette ...'' అని ఉంది, వెంటనే ఫోర్సులోకి రావడంలేదు.

Sri C. V. K. Rao:— It shall come into force at once. No change.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—సెక్షను 17 క్లాజులో ఆక్టు టు ఓవర్ రైడ్ కాంట్రాక్ట్ అండ్ అదర్ లాస్ అనే చానిలో The provisions of this Act shall have effect notwithstanding anything inconsistent thereof contained in any pre-existing law, custom, usage, agreement or decree order of a Court. నోచేంజ్ అన్నారు. దీనిని ఇది ఓవర్ రైడ్ చేస్తుందా లేదా? పాత చానిమీద అంటే యీ ప్రొవిజనుకూడా ఉంది కదా. నో చేంజ్ అన్నప్పుడు ఇదివరకున్న ఆక్టులు చట్టాలుకూడా చానికి అనువర్తించవు అని చానిలో ఎలా గయితే సీలింగు ఆక్టులో ఎగ్జిస్టెన్సులో ఉన్న లాస్ అనువర్తించవు అని సీలింగు ఆక్టులో పెట్టామో ఈ ఆక్టులో కూడా ఇదివరకు చేసినవి దీనికి వర్తించవు అనేది ఉంది. లాండులార్డును ఒకడినే ప్రొహిబిట్ చేస్తూ పెట్టారు, ఆక్టులో కొనెంటు కొనడానికి హక్కు ఉంది. కొనెంటు బినామి అవుతాడా కాదా అనేది అలా ఉంచండి. కొనెంటు కొనడానికి హక్కు ఇచ్చిన తరువాత లాండులార్డుకు నాకు ఏమి సంబంధం కొనెంటు కొనడానికి హక్కు వుంది నేను కొన్నాను అంటారు. కొనెంటు లాండు లార్డు భూమి కొంటాడు. సీలింగు ఆక్టులో భూస్వామి ముందున్న లాండు అమ్మరాదని ఉంది. ఇప్పుడు కొనెంటు కొనవచ్చు అన్నారు. ఇప్పుడు చట్టం ప్రకారంగా నేను కొన్నాను నాకు ఏమి సంబంధం, లాండు సీలింగు ఆక్టు ప్రకారంగా ఓవర్ అండ్ ఎబవ్ లేదు అని అంటారా లేదా? అది కోర్టుకు పోతే వీడికి హక్కు ఉంది కొనడానికి కాబట్టి అమ్మిన లాండు లార్డు దగ్గరకు పొమ్మంటారు. వాడి దగ్గరున్న వంద ఎకరాలూ అమ్మేశాడు. వాడిదగ్గర ఏమి ఉంటుంది? ప్రభుత్వం పెడితే జెయిలులో పెడతారు తప్పయితే. కోర్టుకు పోతే కొనెంటుకు హక్కు ఉంది ఏమీ వారికి కాదు.

శ్రీ యం. వి. కృష్ణారావు :—దీనిలో మిస్ అండర్ స్టాండింగు అవడానికి ఏమీ లేదు. క్లియరుగా ఉంది.

శ్రీ యం. నాగిరెడ్డి :—నష్టం లేనప్పుడు What is the difficulty in keeping a proviso for it After all it is only one sentence. The Secretaries are there. They can draw it. Why should there be so much time for this argument ? Why should you try to convince us when there is a dispute and when there is some thing wrong in it. We have the previous experienee Why don't you see tnat a provision is made, it can be drafted within one minute.

శ్రీ యం. ఓంకార్ —ఇస్యూ గందరగోళంగా చేశారు. ఇదంతా ఎందుకు? ఒక ప్రొవిజను పెట్టండి. అగ్రికల్చరల్ లాండు సీలింగు ఆక్టు ప్రొహిబిషన్ ఆఫ్ ఎలినియేషను ఆక్టు ఒకటిగా ఉంటె బాగుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు :—కాన్ ఫ్లిక్టింగు వ్యూస్ ఎక్స్ప్రెస్ చేశారు. ఇప్పుడు కొంత ఇంటర్ వెల్ కూడా ఇచ్చారు. There were precedents sir in the previous assembly also When such a situation arose the then Hon. Speaker called the Advocate-General to explain the position Therefore you can summon the Advocate-General to explain the position. You have got full powers and that will clarify the position. That will not harm the Government at all, on the other hand that will help the Government. "I think the Minister and the Chief Minister also is not here. He has gone to Delhi under these circumstances..

Mr. Speaker (turning to the Minister) :—If you are going to remove the ambiguity it will help. You better read that.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఏమీ అభ్యంతరం లేదు ఎమెండుమెంటు కూడా పెట్టాము. క్లాజు 7 లో 'For the removal of doubts it is hereby declared that nothing in this Section shall be deemed to confer on any landlord any right which he does not otherwise possess to sell the land.

Sri C. V. K. Rao :—I raise a Point of Order Sir. The whole question is this. This has been brougt on some suggestion. Now the Government is bringing forth an amendment at this stage of the thing.

శ్రీ వంకా సత్యనారాయణ :—సీలింగు యాక్టు సెక్షను వేస్తే గానీ చెల్లదు.

Sri C. V. K. Rao :—I have an objection. This has been brought about on the message, in pursuance of the President's message. All these amendments have been brought about in pursuance of the President's message. When it is so, how is it that at this stage the Government considers that they have not understood the Presidents message. Therefore the Government could have no other difficulty except to call for the Advocate-General and go ahead with this piece of legislation. They cannot bring in with this piece of legislation. They cannot bring in any amendment 7.40 p. m.
at this stage. They are having a change of time. So, they have not understood the President's message at all.

If they have brought this in pursuance of the President's message what is the rule for them to bring an amendment? That means, they have not understood the President's message?

Mr. Speaker :—They are not anxious to get the amendment by the Members on this side....

46. One important aspect of health activities of the State is that some health problems have become more acute as a result of certain developmental processes. For example, irrigation project and water supply schemes lead to accumulation of large or small bodies of stagnant water, which increase the possibility of malaria. Industrial development produces the problem of Industrial waste which is rapidly leading to pollution of water streams, lakes (including the Hussainsagar lake), the air as well as the soil. The disposal of sewage in large centres of population is another problem which we find difficult to tackle without expensive sewage plants. As the State becomes industrialised, problems of pollution increase and we will have to find ways to tackle them or face serious consequences. A pollution survey division has already been set up in the Public Health Engeneering Department under my colleague—the Minister for Municipal Administraiion. A State level committee for the control of pollution is proposed to be set up which will include Minister for Municipal Administration, Minister for Industries and myself. With regard to Irrigation schemes, we will have to take up with the Public Works Department, the question of including certain schemes of malaria control such as drainage scheme to prevent further deterioration of environment and accumulation of stagnant water. The disposal of night-soil will also require serious attention in all parts of the State and we are taking necessary steps in this direction.

INDIAN MEDICINE

47. In a poor country like ours modern medicine is found to be very expensive for large masses of our people. Honourable Members are aware that for simple illnesses and for some chronic diseases, Indian Medicine and Homoeopathy are more effective than Allopathic Medicines.

48. We have all heard of the steps taken in China to integrate their traditional system of medicine, with modern medicine, for example by using "acupuncture" for replacing modern anaesthetic methods. In the same way, there is much of wisdom in the traditional medical

lore of India. If research is done in Ayurveda, Unani and other systems of Indian Medicine many valuable lessons can be learnt for the effective treatment of disease.

49. For these reasons, the Government are anxious to encourage the building up of one major institution in the State for each of the branches of Ayurveda, Unani Homoeopathy and Nature Cure. Some of these may be in the Government sector and some may be in the private sector. We feel that there must be exchange of knowledge and experiment, cutting across the boundaries of these systems of medicine.

50. We have in Hyderabad, the Institute of History of Medicine, the only institution of its kind in the whole of India. The Government of India have also set up a special research and training centre in Unani medicine which is trying to integrate the Unani system with modern medicine. We will try to take advantage of these institutions and build up our own hospitals and colleges benefiting from their studies.

51. There are four Ayurvedic Colleges, three Homoeopathic colleges and one Unani College with attached teaching hospitals. Besides, there are Government dispensaries in the rural areas of the State and grant-in-aid is given to maintain these dispensaries.

52. The Department of Indian Medicine needs a total change in its approach. Instead of going for opening new hospitals, the Government is now thinking to provide more facilities for research work. Its annual budget at present is Rs. 1,15,48,900 under non-plan. A sum of Rs. 2.15 lakhs has been provided for Indian Medicine and Homoeopathy under plan, and an amount of Rs. 2,00,000 under centrally sponsored schemes during 1974-75 to meet the new items of expenditure under different systems of medicine.

FAMILY PLANNING

53. Considerable doubts have been expressed about the effectiveness of the Family Planning Programme all over the country and abroad. It is sometimes argued that it will not be possible for the Family Planning Programme to bring down the birth rate in the foreseeable future. This is said because it will take more than one generation to bring down the birth rate, even if there is wide acceptance of Family Planning. In the meantime, the death rate will go down because the medical and health services will continue to improve.

54. I am sure this argument will not be accepatable to any of us. We cannot allow the population to go down by disease, pestilence and infanticide. We have therefore necessarily to provide more and better medical services. At the same time we have to improve our methods of Family Planning.

55. I have myself expressed serious doubts in the Central Council of Health meetings as to the approach we have taken in the matter. Due to the substantial financial aid made by the Central Government and the spirit of competition among the States, I am afraid that many States have gone in for methods of paying compensation which are subject to serious criticism. I am of the view that paying compensation at a high rate especially for vasectomies is not desirable especially when a part of the compensation is paid to the staff of the department and the intermediaries who bring the patients. We are of the view that the patiens should necessarily put up with some inconvenience in return for the great benefits deriving on account of the operation he has to undergo. As a result of our effort, the policy of the Government of India has been changed. No compensation is now being paid to the doctor or promotor. Payment is made only to the acceptor at the rate of Rs. 25, Rs. 20 and Rs. 6 for Tubectomy, Vasectomy and I.U.C.D. respectively.

56. The situation of population growth is alarming. I would like to quote the following figures.

57. Honourable Members may be interested to Know that a baby is born every $\frac{1}{4}$ second in the world, every $1\frac{1}{2}$ seconds in India and one for every 20 seconds in Andhra Pradesh. By the turn of the century the population will be doubled. The population of Andhra Pradesh as per the last three censuses is as follows:—

Year:	Population in Millions:
1951	31.1
1961	35.9
1971	43.5

I would like to point out, however, that the situation is not as hopeless as it may appear. Andhra Pradesh State is fortunate in having a lesser growth rate, a lesser birth rate and a lesser death rate than the all India figures;—

Figures as per 1971 Census

	All India	Andhra Pradesh
Birth rate	38.9	35.6
Growth rate	24.8	20.9
Death rate	17.3	16.6

58. It is only in 1951 that we were 3 crore of Andhras. This year corresponds to the commencement of the First Five-Year Plan in independent India. The serious implication of large increase of population of 7,519,261 during last decade will be clear if one realises that the absolute increase during 1961-71 is equal to half of the population

of Assam or Panjab in 1971 or 3/4th of that of Hariyana or 1/3rd of Kerala, or to speak in terms of our own districts more than the population of West Godavari, Krishna and Guntur put together.

59. At the rate of a birth for every twenty seconds in Andhra Pradesh, there will be more than 4,000 births per day or 14.3 lakhs in a year.

60. A study conducted by the Administrative Staff College has brought to light that the decennial growth rate (1961-71) for the country is 24.89%. The corresponding figure for Andhra Pradesh is 20.90%. which is well below the all India average. Further more Andhra Pradesh stands second in order of minimum growth rate, U.P. standing first at 19.70% but the high death rate in U.P. may have been a contributory cause for the lower growth rate unlike in Andhra Pradesh which has recorded a decline in death rate from 25.2 (as per census figure) to 16.6 (Expert Committee estimate).

61. The Family Planning Programme in Andhra Pradesh State had really come into active implementation in field only since 1966-67. In the period of 8 years that have elapsed 26,00,000 of births have been averted—calculated according to the formula given by the Government of India. The ultimate aim is to bring down the birth rate to 30 per 1,000 by the end of the Fifth Five-Year Plan from the present figure of 35.6 per 1,000.

62. This is a colossal task which requires the concerted efforts of all of us. How can this be achieved?

63. Since we are committed to expansion of medical and health facilities, we have to think of a solution to the Family Planning Programme which is reconcilable with this pattern.

64. It has been realised that Family Planning Programme isolated from the rest of the Medical and Health Services will not deliver the goods. We are therefore planning to give the community a package of medical and health services consisting of Family Planning, Maternity and Child Care, Nutrition, Immunisation and treatment of minor ailments. It is with this intention that Government of India has also decided to introduce the multipurpose workers scheme with its ultimate goal to have two multipurpose workers one female and one male for every 6 to 7 thousand population.

65. A Pilot study undertaken for the State Government by the Administrative Staff College of India in the village of Sangam in Warangal has established the fact that a "participative style of management", in which the staff of the P. H. C. themselves offer their

suggestions which are then made use of to improve the implementation of the programme, provides an effective way of stepping up the performance of a P. H. C. The Sangam experiment has concentrated on tubectomies and we propose to continue the pattern in the future. The experiment has resulted in stepping up the rate of acceptance by the public from 20 per month to 250 for 1½ months. Encouraged by the experiment we have asked the Government of India to finance the training of staff in other districts and thus extend the system to other parts of the State. We are also exploring possibility of utilising young doctors in Family Planning work in rural areas by enabling them to work on a co-operative basis to deal with maternity as well as Family Planning cases.

66. I hope I have made it clear from my exposition that the problems which face my department are of major Proportions but that we are tackling them with courage and determination, and I only ask that we will have the full support of all of you in this difficult task.

అనుబంధము

ఆరోగ్య, వైద్య శాఖలకు సంబంధించిన డిమాండ్లపై వివరణ, 1974-75.

వైద్య, ప్రజారోగ్య శాఖలకు సంబంధించిన డిమాండు నెం. XXI ని ప్రతిపాదిస్తున్నాను.

2. ప్రజల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం సర్వవిధాలా కృషి జరపాలని భారత రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలు నిర్దేశిస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాతలు సంకల్పించిన మహోన్నత లక్ష్యాలలో ఇది అత్యంత ప్రధానమైనది.

3. స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలు గడిచినప్పటికీ మనం ఈ లక్ష్యాన్ని సంపూర్ణంగా సాధించలేక పోయినాము. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే అత్యధిక సంఖ్యాకులయిన ప్రజానీకం తమకు తగినన్ని వైద్య సదుపాయాలు లభించడంలేదని అసంతృప్తిని వ్యక్తపరుస్తూ ఉన్నారు.

4. ఈ శాఖ మంత్రిగా నేను పెక్కు గురుతరమైన బాధ్యతలు నిర్వహించ వలసి వున్నది నే సంగతి నాకు తెలుసును. వైద్య, ప్రజారోగ్య శాఖల రంగంలో తల ఎత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో మనం అవలంబిస్తున్న విధానాలు, కార్యక్రమాలను గురించి వివరించబోయే ముందు అతి ముఖ్యమైన ఈ శాఖ నిర్వహణలో రాష్ట్రప్రభుత్వం విధులను గురించి సంగ్రహంగా తెలియజేస్తున్నాను.

5. వైద్య, ప్రజారోగ్య శాఖ కార్యకలాపాల్లో వైద్య రక్షణ మిక్కిలి ప్రధానమయింది. కాబట్టి మీరు ఈ శాఖను గురించి ఆలోచించేటప్పుడు వైద్య సహాయం తప్పక మీ దృష్టిలోనికి వస్తుంది. ఈ శాఖ మంత్రిగా నేను రాష్ట్ర వ్యాప్తమైన వైద్య సర్వీసుల కార్యకలాపాలనే కాకుండా ప్రజారోగ్యపరమైన వ్యాధి నిరోధక కార్యకలాపాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల క్షేత్ర నిర్వహణ కార్యకలాపాలు, మందులు, కాస్మెటిక్సు చట్టాన్ని అమలుపరచే కార్యకలాపాలను ఘోర కళ్లి నివారణ చర్యలను వ్యాక్సిన్ల తయారీ, వైద్యవిద్య, భారతీయ ఔషధ సర్వీసులు, కుటుంబ నియంత్రణ కార్యకలాపాలను కూడ నిర్వహించ వలసి వున్నది ఈ నిధంగా ఈ రంగంలో ప్రభుత్వం బృహత్తరమైన బాధ్యతలను నిర్వర్తించవలసి వున్నది. ఈ శాఖకు సంబంధించిన ఆయా కార్యకలాపాలను కట్టుదిట్టంగా అమలు పరచడంలో ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం, వ్యవస్థాత్మకమైన నైపుణ్యం, పరిపాలనాదక్షత, తగినన్ని ఆర్థిక వనర్లు మిక్కిలి ఆవశ్యకమైనవి.

6. అయితే, స్వాతంత్ర్యం సముపార్జించినప్పటినుండి ఇంతవరకు ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి ప్రణాళికలలో ఈ కార్యకలాపాలకు తగు ప్రాధాన్యం లభించ లేదు ఇంతేకాక, వ్యవస్థాపరమైన లోపాలవల్ల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం అధీనంలో వుంచిన నిధులను సంపూర్ణంగా వినియోగించుకోజాలకపోయాం.

7. ఈ రంగంలో ప్రభుత్వ కార్యకలాపాలను పునర్‌వ్యవస్థీకరించేందుకు, ప్రజావసరాలపట్ల ఈ శాఖ ఇతోధికమైన శ్రద్ధ వహించేటట్లు చూడడానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నామనే సంగతిని సభవారికి తెలియజేస్తున్నాము. అయితే ఈ చర్యలు గైకొనడానికి శాఖయంత్రాంగం ఆర్థిక వనరులు సరిపోవని పాలనా నిర్వహణలో లోపాలున్నాయని నే నెరుగుదును. వీటిని చక్కబెట్టటానికి కొంత సమయం అవసరమవుతుంది ఈ అంశాలను దృష్టిలో వుంచుకుని ఈ కృషిలో తను సంపూర్ణ సహకారాన్ని అందజేయాలని, ఫలితాలు ఆశించదగిన మేరకు లేనట్లయితే అందుకు గల కారణాలను అవగాహన చేసుకోవాలని గౌరవనీయ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. తక్కువ వ్యయంతో ప్రభుత్వం సమకూర్చే సౌకర్యాలమూలంగా ప్రజలు సమస్త ప్రయోజనాలు పొందేందుకు వీలుగా నిరోధక, నివారక సర్వీసులను సువ్యవస్థీకరించేందుకు శీఘ్రమైన చర్యలు గైకొనే విషయంలో ప్రభుత్వం సర్వవిధాలా కృషి జరపగలదని నేను సభవారికి హామీ యిస్తున్నాను

8. రాష్ట్రీ ఆరోగ్య, వైద్య సర్వీసులను సువ్యవస్థీకరించే మహత్తర లక్ష్య సాధనకై తగినన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం. అందుకు అయ్యే వ్యయం సమకూర్చే విషయాలను గురించి మనం పునరాలోచించవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఉదాహరణకు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందినందుకు రోగులనుండి నామమాత్రపు పైకం వసూలు చేయవలసిన అంశాన్నిగురించి మనం తీవ్రంగా పరిశీలించవలసి వుంటుంది.

9. సహకార డిస్పెన్సరీలను ఏర్పాటు చేయడంకోసం ప్రజలు ఉదారంగా విరాళాలు ఇచ్చి తోడ్పడాలని మనం వారిని కోరవలసి వుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు అయ్యే ఈ సహకార డిస్పెన్సరీలు పెక్కుమంది యువ డాక్టర్లకు ఉపాధి కల్పించడమేకాకుండా, రోగులనుండి రుసుము వసూలు చేస్తాయి ఇందుమూలంగా ప్రభుత్వ ఆసుపత్రులు, డిస్పెన్సరీలమీదవున్న భారం కొంతవరకు తగ్గుతుంది

10 మామూలు బడ్జెట్‌క్రింద వైద్యానికి రూ. 20,67,51,100 లు, ప్రజారోగ్యానికి రూ. 4,75,06,500లు, కుటుంబనియంత్రణకు రూ. 14,68,500 లు. భారతీయ వైద్యానికి రూ. 1,15,48,900 లు కేటాయించబడ్డాయి. ప్రణాళిక డిమాండులో వైద్యానికి రూ. 1,90,25,000 లు. ప్రజారోగ్యానికి రూ. 3,08,14,000 లు, కుటుంబనియంత్రణకు రూ. 4,57,99,000 లు భారతీయ వైద్యానికి రూ. 4,15,000 లు సమకూర్చబడ్డాయి.

వైద్య సర్వీసులు, వైద్య విద్య :

11. రాష్ట్రంలోని వైద్య సర్వీసులను గురించి మొట్టమొదట వివరిస్తాను. వైద్యకళాశాలలకు 8 జనరలు ఆసుపత్రులు అనుబంధించబడి వున్నాయి. అందులో రెండు ప్రయివేటు కళాశాలలు వీటిలో పెక్కు ఆసుపత్రులలో పడకలు, ఇతర సౌకర్యాలు తగినన్ని లేవు. అందుచేత అవి వైద్య కళాశాలల అవసరాలను పూర్తిగా తీర్చలేకపోతున్నాయని భావించబడింది. ఈ మూడు జనరలు

ఆసుపత్రులలో ముఖ్యంగా ప్రత్యేక నైపుణ్యంగల విభాగాలలో తగినన్ని సదుపాయాలు లేనందున పెక్కుమంది రోగులు వైద్య, శస్త్ర చికిత్సల నిమిత్తం రాష్ట్రం వెలుపలికి వెళ్ళవలసి వస్తున్నది.

12. మిక్కిలి కష్టమైన కేసులకు కూడా రాష్ట్రంలోపలనే చికిత్స చేసేందుకు తగిన ప్రమాణాలుగల ఆసుపత్రి కనీసం ఒకటి చొప్పున అయినా, తెలంగాణా, రాయలసీమ, సర్కారులలో మూడింటిలోను ఐదవ పంచవర్ష ప్రణాళిక అంతంనాటికి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది. ఈ లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని ఆర్థోపిడిక్స్, కార్డియాక్, న్యూరో సర్జరీ వంటి నిర్దిష్ట వైద్య రంగాలలో నిపుణులైన డాక్టర్లు చికిత్సచేసే సదుపాయాలతో అందుకు అవసరమైన సామగ్రితో హైదరాబాదు నగరంలో పెక్కు పెద్దఆసుపత్రులను ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అందజేసే ప్రత్యేక ఆర్థిక సహాయంలో నుండి ఇందు నిమిత్తం రూ 1 00 కోటి మొత్తం కేటాయించ బడుతున్నది. రాయలసీమ, సర్కారుల ఉభయ ప్రాంతాలలో అనగా విశాఖపట్నం కె. జి. ఆసుపత్రి, కర్నూలు ప్రభుత్వ జనరలు ఆసుపత్రులలోగల సదుపాయాలను మెరుగు పరచడంద్వారా వాటిని మన దేశమందలి ఇతర పెద్ద నగరాలలోగల బోధన ఆసుపత్రుల స్థాయికి పెంచాలని కూడా సంకల్పిస్తున్నాం.

13 రాష్ట్రంలోగల బోధన ఆసుపత్రుల సమస్యతో వైద్య విద్య సమస్య ముడిపడివున్నది. ఇప్పుడు వైద్య కళాశాలల నుండి ఉత్తీర్ణులయి వస్తున్న యువ డాక్టర్లకు వైద్యశాస్త్ర పరిజ్ఞానం చాల తక్కువ స్థాయిలో వున్నదని యూనియను పబ్లిక్ సర్వీసు కమీషను పరీక్షకులు కొందరు అభిప్రాయ పడినట్లు ఇటీవల పత్రికలలో వెలువడిన వార్తను గురించి గౌరవనీయ సభ్యులకు విదితమే వైద్య విద్య స్థాయిని పెంచనిదే దేశమందలి వైద్య సర్వీసుల నాణ్యతను మెరుగు పరచడం సాధ్యం కాదని మనకు తెలుసును. అందుచేత వివిధ కళాశాలల్లో ప్రస్తుతం చేర్చుకొంటున్న విద్యార్థుల సంఖ్యను క్రమేణా 800 లకు తగ్గించాలని సంకల్పిస్తున్నాం తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలు యిటువంటి చర్యను ఇదివరకే తీసుకొన్నాయి ఈ చర్యలు సంతృప్తికరమైన ఫలితాలను యిచ్చాయి. భారతీయ వైద్య మండలి రాష్ట్రంలోని ప్రయివేటు వైద్య కళాశాలల గుర్తింపును ఉపసంహరిస్తామని అనడంవల్లకూడ యిటువంటి నిర్ణయం తీసుకొనవలసిన అవసరం ఏర్పడింది రాబోయే సంవత్సరం నుండి ప్రభుత్వ కళాశాలలలోకూడ విద్యార్థుల సంఖ్యను తగ్గించాలని తలపెట్టబడింది

13-ఏ) ప్రయివేటు ఉపాధి వసతి కల్పించుకోవడానికి గాని, విదేశాలకు వెళ్లడానికిగాని వీలు చేకూరుతుంది కాబట్టి వైద్య పట్టభద్రులకు విద్యా సదుపాయాలు కొనసాగించాలనే వాదన వినిపిస్తున్నది. ఈ వాదన సహేతుకమైనదికాదు, ఎందుచేతనంటే ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉద్యోగ వసతి కేంద్రాలలో సుమారు 1,250 మంది వైద్య పట్ట భద్రులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. భారతీయ విశ్వవిద్యాలయాల వైద్య పట్ట భద్రులపై కొన్ని విదేశాలు నిర్బంధాలను విధిస్తున్నాయి. మన వైద్య కళాశాలలు కొన్నింటి

గుర్తింపు లభించనేలేదు. ప్రభుత్వ ఉద్యోగావకాశాలు పరిమితమై ఉన్నందున అధిక సంఖ్యలో డాక్టర్లను తయారు చేయడం సముచితంకాదు. రాష్ట్రంలో క్రమేణా ప్రయివేటు ఉద్యోగ వసతికోసం తగు అవకాశాలు కల్పించవలసి వున్నది.

14. వైద్య విద్యకోసం ప్రత్యేక క్యాడరును ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. ఎందుచేతనంటే అధ్యాపకులు ఉన్నట్ల ప్రమాణాలు ఆర్జించినట్లయితే వారు స్పెషలిస్టుగా శిక్షణ పొందనట్లయితే మరొక తరం డాక్టర్లకు విద్యగరపే కృషికి వారు న్యాయం చేకూర్చజాలరు. ఈనాడు వైద్య పట్టభద్రునికి రెండు విధాలుగా శిక్షణనివ్వడమే వైద్యవిద్య ఉద్దేశ్యం. మొదటితరహా శిక్షణ బేసిక్ డాక్టరుకు చెందినట్టిది. ఈ శిక్షణ పొందిన బేసిక్ డాక్టరు గ్రామీణ ప్రాంతాలలో స్థిరపడి అక్కడి ప్రజలకు సేవ చేస్తాడు. రెండవ తరహా శిక్షణ స్పెషలిస్టుకు సంబంధించినట్టిది. స్పెషలిస్టు అధ్యాపకుడుగా వుండవచ్చును తాను ప్రత్యేకంగా కృషి జరిపిన అధ్యయనాంశంలో వస్తున్న పరిణామాలను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వుంటాడు. కనుక వైద్య విద్యను యీవిధంగా తీర్చిదిద్దవలసి వుంటుంది.

15. ఆరోగ్య వైద్య సర్వీసుల క్షేత్ర వ్యవహార నిర్వహణకు సంబంధించిన సమస్యలను గురించి వివరిస్తాను. ఈ రంగంలో మనం ఎక్కువ ప్రగతి సాధించ లేదు. ప్రత్యేక నైపుణ్యంతో కూడిన కొన్ని విభాగాలను మెరుగుపర్చే పనికి ప్రాధాన్యత యివ్వడం జరిగింది. కాని జిల్లా స్థాయిలో క్షేత్ర వ్యవహార నిర్వహణను మెరుగు పరచడానికి అవసరమైనంత డబ్బు వినియోగించలేదు ఉదాహరణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు ఆరోగ్యకేంద్రం వున్న స్థలంలో నివసించడం లేదనే ఫిర్యాదులు అందుతున్నాయి. రోగులను ఆస్పత్రులలో చేర్చుకోడానికి డబ్బు తీసుకుంటున్నారని. మందులు, పరికరాలు మొదలైనవి తక్కువగా వున్నాయనీ కూడా ఫిర్యాదులు అందుతున్నాయి క్షేత్ర వ్యవహార నిర్వహణలో దత్తగల సిబ్బంది తగినంతమంది లేనట్లయితే యిటువంటి ఫిర్యాదులను గురించి విచారించడం సాధ్యం కాదు.

16 జిల్లా ఆసుపత్రులను మెరుగుపరచే నిమిత్తం రెండు మధ్యస్థ కేడర్లు అనగా సివిల్ అసిస్టెంటు సర్జన్లు, సివిల్ సర్జన్ల మధ్య ఒక కేడరు, సివిల్ సర్జన్లు, అడిషనల్ డైరెక్టరు మధ్య ఒక కేడరు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాం. తాలూకా ఆసుపత్రులలో డిప్యూటీ సివిలు సర్జన్లను నియమించాలని వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ విధులను అప్పగించాలని సంకల్పిస్తున్నాము. జిల్లా స్థాయిలో యీ మార్పులు చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. రెండవ మధ్యస్థ క్యాడరులో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయం మధ్య డిప్యూటీ డైరెక్టరును నియమించడం జరుగుతుంది. డిప్యూటీ డైరెక్టరు రెండు లేదా మూడు జిల్లాలపై అజమాయిషీ వహిస్తారు. ఆయన ఆ జిల్లాలయందలి క్షేత్ర వ్యవహార నిర్వహణ కార్యక్రమాలకు అమలుపరచే పనిని చూస్తారు. ఈ విధానం మహారాష్ట్రలో జయప్రదంగా పనిచేసింది. మహారాష్ట్రలో డిప్యూటీ డైరెక్టరు వైద్య, ఆరోగ్య కార్యకలాపాలు

రెండింటిపై అజమాయిషీ వహిస్తారు. జిల్లా స్థాయిలో అభ్యర్థనలను గురించి అవకతవకలను గురించి సాధారణంగా డిప్యూటీ డైరెక్టరుకు ఫిర్యాదులు చేయవచ్చును. ఇందుమూలంగా డైరెక్టరు కార్యాలయం కేవలం విధాన నిర్దేశ నియంత్రణ వ్యవహారాలపై మరింత శ్రద్ధ వహించడానికి వీలు చేకూరుతుంది.

ఆసుపత్రుల నిర్వహణ :

17. ప్రస్తుతం సీనియరు వైద్య అధికారులను ఆసుపత్రుల సూపరింటెండెంట్లుగా నియమించడం జరుగుతున్నది తత్ఫలితంగా వారు ఎక్కువ సమయాన్ని ఆసుపత్రుల వైద్య నిర్వహణ వ్యవహారాలను చూడడానికే వినియోగించ వలసి వస్తున్నది. అభివృద్ధిచెందిన దేశాలలో ఇందుకు భిన్నమైన విధానం అమలునందున్నది, అదేమిటంటే అక్కడ పెద్ద ఆసుపత్రులలో పూర్తికాలం పనిచేసే నిర్వహణాధికారులు ఈ పనులను చూస్తారు. మామూలుగా వైద్యాధికారులుకాదు. వీరు ఆసుపత్రుల వ్యవహార నిర్వహణలో సమగ్రంగా శిక్షణ పొంది ఉంటారు. వైద్య సంస్థల పాలనా నిర్వహణను సువ్యవస్థీకరించడంలో వైవిధానం మిక్కిలి తోడ్పడగలదు. అందుమూలంగా ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు పాలనా నిర్వహణ విధులభారం తగ్గి వారు వైద్య వృత్తిపై ఇతోధికంగా దృష్టి కేంద్రీకరించ గలుగుతారు. బోధనా సంస్థలలో వైద్యసహాయ ప్రమాణాలు, విద్యాప్రమాణాలు పెంపొందించడానికి దోహదం చేకూరుతుంది. కొత్తఢిల్లీలోని ఆరోగ్యవ్యవహార నిర్వహణ విద్యా విషయాల జాతీయ సంస్థలోనూ వైద్య విజ్ఞాన విషయాల అఖిల భారత సంస్థలోనూ ఆసుపత్రుల వ్యవహార నిర్వహణ కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ కోర్సులో శిక్షణ పొందడానికి వైద్యాధికారులు, ఎంపికలను పంపడం జరుగుతుంది. రాష్ట్రీమందలి పెద్ద వైద్యసంస్థలలో ఆసుపత్రుల వ్యవహార నిర్వహణ కోర్సులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

18. అధికారుల సంఖ్య దృష్ట్యా ఈ శాఖలో ప్రమోషను అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసును సివిలు అసిస్టెంటు సర్జనులు 3,199 మంది ఉండగా సివిలు సర్జనులు 392 మంది మాత్రమే ఉన్నారు. దీని మూలంగా పెక్కు మంది అసిస్టెంటు సివిలు సర్జనులు, సివిలు సర్జనులు కాగల అవకాశం లేదు. అదే విధంగా అదనపు డైరెక్టర్ల, సివిల్ సర్జన్ల నిష్పత్తి 1 : 100 ఉన్నది. మధ్యస్థమైన కేడరును ఏర్పాటు చేయటం ఈ శాఖ మరింత హేతుబద్ధమైన వ్యవస్థను చేకూరుస్తుంది. వైద్య కళాశాలల ప్రిన్సిపాలుల, ఆసుపత్రుల సూపరింటెండెంటుల పదవులన్నింటిని వైద్యసర్వీసుల అదనపుడైరెక్టరు హోదాకు పెంచడానికి కూడా సంకల్పించబడింది.

19. ఆసుపత్రి నిర్వహణలో అధికమైన బాధ్యత నర్సులపై ఉన్నదని వారు తమ సేవానిరతికి తగు వేతనాన్ని పొందడానికి అర్హులని, ప్రభుత్వానికి తెలుసును. వారి వేతన వ్యవస్థను పెంచే విషయాన్ని పరిశీలిస్తున్నాము. ప్రత్యేకించి తక్కువ వేతనం చెల్లించబడుతున్న విద్యార్థినర్సులకు సంబంధించి వారి వేతనాలు త్వరలో పెంచడానికి ఉద్దేశించబడింది.

20. ఈ శాఖలోని సర్వీసు విషయాలను ప్రత్యేకించి నియామకాలు, బదిలీలకు సంబంధించి అభ్యర్థనలు రాకుండా చూడాలని ఈ సందర్భములో నేను అందరికి మనవిచేస్తున్నాను. వైద్య, ఆరోగ్య సర్వీసులను మెరుగుపర్చడానికి మా శక్తి మేరకు కృషి చేస్తున్నాము. సర్వీసు విషయాలపై ఇప్పుడు మనం వినియోగిస్తున్న సమయాన్ని ఇక ముందుకూడా వినియోగించవలసినట్లయితే ప్రధానమైన విధాన నిర్ణయాలపై మనం కృషి లగ్నం చేయడానికి వీలుపడదు. ప్రత్యేకించి డైరెక్టరు కార్యాలయానికి సంబంధించి ఇది వాస్తవమైన విషయం అందుమూలంగా సర్వీసు విషయాలకు సంబంధించిన ఏవైన విన్నపాలను మిత్రులు నాకు వ్యక్తిగతంగాగాని లేఖల రూపంలోగాని తెలియజేయవలసిందిగా వారిని కోరుతున్నాను. దీనివల్ల డైరెక్టరు కార్యాలయం అవసరమైన పనులమీద కేంద్రీకరించడానికి వీలు కలుగుతుంది.

21. ఆంధ్ర ప్రదేశ్ జనాభా 43.5 మిలియనులు. ఇది తమిళనాడు కంటె కొంచెం ఎక్కువగా ఉంటుంది. అయితే తమిళనాడు వైశాల్యం ఆంధ్ర ప్రదేశ్ విస్తీర్ణం కంటె మించి ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర రెండింటిలోని జనాభా, విస్తీర్ణం దాదాపుగా సమానంగా ఉన్నాయి గనుక ఈ రాష్ట్రంతో మన రాష్ట్రాన్ని పోల్చడం సమంజసంగా ఉంటుంది.

22. జనాభా, వైద్యుల దామాషాకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతి 4,000 మందికి ఒక వైద్యుడు ఉన్నాడు. కాగా మహారాష్ట్రలో 1,500 మందికి ఒక వైద్యుడు ఉన్నారు.

23. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా కార్యక్రమాలు దేశమంతటికి ఏకరీతిగా వర్తించబడుతున్నాయనే దృష్టా అవసర సర్వీసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలలోని అభివృద్ధి స్థాయిలు వేరువేరుగా ఉండటం అసమంజసంగా లేదా? భోజనం, మందులు పరికరాలు, దుస్తులపై వ్యయానికి సంబంధించి నిర్ణయించిన అంకెలను బట్టి ఆంధ్ర ప్రదేశ్ కంటె తమిళనాడు రోజు ఒక్కింటికి రోగికి రెట్టింపు మొత్తాన్ని ఖర్చు చేస్తుందని తెలుస్తుంది. మహారాష్ట్రతో పోల్చడానికి అంకెలు లభ్యం కావడం లేదు.

24. గత సంవత్సరం రోగికి రోజు ఒక్కింటికి భోజనానికి చేసే కేటాయింపు రూ. 1.50 నుండి 2.50 కి పెంచబడిందని గమనించవలసి ఉన్నది. మందులు, దుస్తులు, పరికరాలపై కూడా బడ్జెటు కేటాయింపు ఈ క్రింది విధంగా పెంచడం జరిగింది.

		నుండి రూ.	కి రూ.
బోధనా ఆస్పత్రులు సంవత్సరానికి పడక ఒక్కొక్కటికి		2,000	3,500
జిల్లా ప్రధాన కార్యస్థానపు ఆస్పత్రులు	డిట్టో	1,100	2,000
తాలూకా ఆస్పత్రులు	డిట్టో	1,000	1,750
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	డిట్టో	7,000	12,000

25. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిమిత్తం భవనాలకు సంబంధించి పరిస్థితి చాలా దైన్యంగా ఉన్నది. మహారాష్ట్రలో కుటీర ఆస్పత్రులతో సహా వెక్కు ఆస్పత్రులకు భవనాలు ఏర్పాటుచేయబడ్డాయి. 883 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకుగాను 857 కేంద్రాలకు భవనాలు, 298 కేంద్రాలకు సిబ్బంది క్వార్టర్లు వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 415 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకుగాను 216 కేంద్రాలకుభవనాలు, 105కేంద్రాలకు వైద్యాధికారుల క్వార్టర్లు,69 కేంద్రాలకు సిబ్బంది క్వార్టర్లు వున్నాయి. ఇంతేకాకుండా తాలూకా ఆస్పత్రులలో 50 % ఆసుపత్రులకు తగుభవనాలు లేవు నాలుగు జిల్లాలలో తగు ఆసుపత్రి భవనాలు లేవు. 8 జిల్లాలలో ప్రామాణికరకం భవనాలు వున్నాయి. 5 జిల్లాలలో తగు సదుపాయాలు లేని పాత భవనాలు వున్నాయి.

26. మహారాష్ట్ర తమిళనాడుల కంటే గూడా పంజాబు, హర్యానాల వంటి కొన్ని రాష్ట్రాలలో అధిక సదుపాయాలువున్నాయని తెలుసుకోవలసివున్నది. అందువలన మన దేశంలోని బాగా ముందంజవేసిన రాష్ట్రాలతో పోల్చినప్పుడు మనం ఎంతో కృషి చేయవలసివున్నది.

కనీస అవసరాల కార్యక్రమం :

27. (ఎ) గ్రామీణ ప్రాంతాలందు వ్యాధి నివారణకు చికిత్సకు సంబంధించిన ఏకీకృత సేవలను సమకూర్చడానికి రాష్ట్రంలో 415 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. కనీస అవసరాల కార్యక్రమం క్రింద అయిదవ పంచవర్ష ప్రణాళికలో 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, 80 పడకలుగల ఆస్పత్రులుగా వాటిస్థాయి పెంచడానికి సంకల్పించబడింది. ఈ కార్యక్రమం క్రింద 199 ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు, 310 వైద్యాధికారుల క్వార్టర్లు, 848 సిబ్బంది క్వార్టర్లు, 486 కొత్త ఉపకేంద్రాలు నిర్మించడానికి కూడా ఉద్దేశించబడింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు, ఉపకేంద్రాలకు మందుల కేటాయింపును పెంచడానికి సంకల్పించబడింది. అయిదవ ప్రణాళికలో కనీసావసరాల కార్యక్రమం క్రింద రూ. 2,811 లక్షలు మొత్తం కేటాయింపు జరిగింది. అయిదవ పంచవర్ష ప్రణాళికలో, ముఖ్యంగా ఆదివాసుల ప్రాంతాలలో సర్వీసు చేసే నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన 98 ఉపకేంద్రాలు ప్రారంభించబడ్డాయి.

(బి) ఈసారి ప్రణాళికా విధానంలో గతంలో జరిగిన కృషికంటె గమనార్హమైన మార్పువున్నది. మొదటిసారిగా కనీస అవసరాల కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ నియంత్రణ సంక్షేమ పథకాన్ని ఒక ప్రధానమైన భాగంగా మనం ఏర్పాటుచేసుకున్నాం. ఆంధ్రప్రదేశ్‌లోని జనాభాలో 80 శాతం గ్రామాలలో నివసిస్తున్నారు. గ్రామప్రజలకు అనన్య సేవను ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఉపకేంద్రాల ద్వారా లభిస్తాయి. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో సమకూరే అనన్య సదుపాయాలు ఈ కేంద్రాలను బట్టి వుంటాయి. ఈ కేంద్రాలలో ఇంకా వెక్కు లోపాలు వున్నాయనే సత్యాన్ని అంగీకరించవలసివుంటుంది. అందుచేత అయిదవ ప్రణాళికలో ఈ ప్రాథమిక కేంద్రాలకు, ఉపకేంద్రాలకు తగు సిబ్బంది, మందులను, భవనాలను సమకూర్చడం మన ప్రథమ కర్తవ్యం. వీటి ఫలితంగా

ఈ కేంద్రాలు ఏకీకృత సర్వీసు కేంద్రాలుగానే కాకుండా రాష్ట్రీమంతటా ఆరోగ్య, కుటుంబ సంక్షేమం పట్ల ఒక నూతన చైతన్యాన్ని కలిగించే ప్రధాన కేంద్రాలుగా వుండటానికి వీలుకలుగుతుంది.

28. రెండవ, మూడవ ప్రణాళికా కాలంలో, రాష్ట్రీప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాలు మొదలైనవాటి నిధులను పెద్దతరహా నీటిపారుదల పథకాల వంటి ఇతర అవసరాలకు నిరంతరంగా మళ్లింపు చేసింది. ప్రస్తుతం ఈ పద్ధతి మార్పుచేయబడింది. అయితే, రెండవ, మూడవ ప్రణాళికా కాలాల్లో జరిగిన లోపాలను సరిచేసుకోవడానికి మన రాష్ట్రానికి వీలుకలిగించేందుకు ఇప్పుడు చేసే కేటాయింపు ఏమాత్రం చాలదు.

29. అయిదవ పంచవర్ష ప్రణాళికలో కనీస అవసరాల కార్యక్రమం క్రింద రూ. 2,311 లక్షల మొత్తంలో 1974-75 సంవత్సరానికి రూపాయలు 100.00 లక్షల మొత్తం కేటాయించబడింది. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను మెరుగుపరచేందుకుగాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టవంతం చేయడానికి, స్థాయిపెంచడానికి ఈ మొత్తం ప్రధానంగా వుద్దేశించబడింది.

నిరోధక వైద్యం, ప్రజారోగ్యం :

30. వైద్య ఆరోగ్య సేవలకు ఒకే డైరెక్టరు న్యాయంచేకూర్చలేనంతగా వాటి పనిభారం ఎక్కువగా వున్నది. ప్రధాన కార్యాలయంలో పనివత్తిడివల్ల డైరెక్టరు పర్యటనలు జరపటానికిగాని, ఆ రంగంలో జరిగే పనినంతటినీ గురించి తెలుసుకోవడానికిగాని వీలులేకుండా వున్నది. వైద్య సేవలను తగు విధంగా సమకూర్చడం, జాతీయ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుపరచడం, వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరచడంకన్న సర్వీసు వ్యవహారాలు ఎక్కువ సహాయం పొందుతున్నాయి.

31. ప్రభుత్వం గత కొన్ని మాసాలలో వైద్య ఆరోగ్య డైరెక్టరేటు పాలనా వ్యవస్థను పేతుబద్ధం చేయటానికి కృషిచేసింది. మొదటి పనిగా ప్రజారోగ్యం, కుటుంబ నియంత్రణ, మందుల కంట్రోలు. వీటిఅన్నింటికి ఒక డైరెక్టరును నియమించడం జరిగింది. ప్రభుత్వంపై ముఖ్యమైన కార్యక్రమాలను నిర్వహించే బాధ్యతను ఈ డైరెక్టరుకు అప్పగించడం జరిగింది. ఆ తరువాత రెండవ పనిగా ఆహార పదార్థాలు, మందుల నియంత్రణల విషయంలో నిఘా పనిని అమలుపరిచే పనిని చూడడం కోసం ఇటీవల అదనపు డైరెక్టరు ఒకరిని నియమించడం కూడా జరిగింది.

32. ఆహార పదార్థాలలోను, మందులలోను నానాటికి ఎక్కువ అవుతున్న కల్తీ సమస్య ఇటీవలి సంవత్సరాలలో అందరి దృష్టికి వస్తున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం ఉన్నప్పటికీ, దానిని అమలుజరపటానికి కొంత సిబ్బంది ఉన్నప్పటికీ ఇవేవి సరిపడనంతగా లేవు. ఇప్పుడున్న అధికారవర్గం చేస్తున్న పర్యవేక్షణ సమర్థవంతంగా లేదని కూడా గమనించబడింది. ఆహార కల్తీ వల్ల ఏర్పడే విషతీవ్ర పరిణామాలు ఘోరంతఅఘమాయిషీ అవసరాన్ని సూచిస్తున్నాయి. ఈ చట్టాన్ని

అమలుపరచడంలో మనం మరింత కట్టుదిట్టంగా పనిచేయడంకోసం ఆమలు సిబ్బందిని ప్రయోగశాల వసతులను ఎక్కువ చేయటానికి తగు చర్యలు తీసుకోవలసి ఉన్నది అంతేకాక ఇప్పుడున్న శాసనాలలో లొసుగులు ఏమీ లేకుండా తగు విధంగా సవరించడానికి, ప్రమాధమైన, నష్టకరమైన కల్తీచేసే వారికి జీవితఖైదు శిక్షతో సహా తీవ్రమైన దండన విధించడానికి తద్వారా అట్టి వ్యక్తుల కార్యకలాపాలను శక్తివంతంగా అణచటానికి తగు చర్యలు తీసుకోవలసి ఉన్నది.

33. ఆంధ్రప్రదేశ్‌లో ఈ చట్టాన్ని అమలుపరచడానికి సంబంధించి ఆహార పదార్థాలను, మందులను, తనిఖీచేసే ఇనస్పెక్టర్లు చాలినంతమంది లేక పోవడం ప్రయోగశాల సదుపాయాలు లేకపోవడం చట్టాన్ని నిక్కచ్చిగా అమలు పరచడంలో అవసరమైనంత చొరవ. కార్యోత్సాహం లేకపోవడం వంటి వివిధ కారణాల మూలంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది.

34. ఆహారపదార్థాల కల్తీచట్టం అమలు బాధ్యతను స్థానిక సంస్థలకు అప్పగించగా వాటి నిర్వహణ సంతృప్తికరంగా లేదు. అందుచేత ప్రభుత్వమే పూర్తికాలం పనిచేసే సిబ్బందిని నియమించి ఈ చట్టాన్ని అమలు పరచటానికి నిశ్చయించింది.

35. 1940 మందుల, కాస్మాటిక్సు చట్టాన్ని, 1954 ఆహారపదార్థాల కల్తీ నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు పరచడంలో అధనపు డైరక్టరు సహకరిస్తారు. ఆయనకు ఈ క్రింది బాధ్యతలు ఉన్నాయి :

1. చట్టాలను అమలుపరచే ఇతర అధికారుల సహకారంలో ఈయన ఆహార పదార్థాలకు,మందులకు సంబంధించిన అపరాధుల వివరాలను రాష్ట్రం మొత్తం నుంచి సేకరిస్తారు. మందుల నియంత్రణాధికారితోను, ప్రభుత్వ ఆహార ఆరోగ్య అధికార వర్గంతోను సంప్రదించి నేరస్థులను దండించే కార్యక్రమాన్ని రూపొందిస్తారు.

2. న్యాయసంబంధమైన అధికారులతో సంప్రదించి అవసరమైతే పోలీసు సిబ్బంది, శాఖకు సంబంధించిన శ్రేణి సిబ్బంది, సహకారం పొందుటద్వారా ప్రాసిక్యూషన్ నిర్వహించి ఆయన నేరస్థులను పట్టుకుంటారు.

3. నిఘా, అమలు వ్యవహారాల అదనపు డైరెక్టరు వచ్చినపిర్యాదులను పరిశీలించి ప్రభుత్వ ఆహార వైద్య అధికార వర్గంతోను, మందుల నియంత్రణాధికారితోను సంప్రదించిన మీదట తగిన తెలిపిన చర్య తీసుకొంటారు.

4. ఈయన ఇతర రాష్ట్రాలలో శాసనాలను అమలుపరచే వర్గాలతో సంబంధం ఏర్పరచుకొని నేరస్థులను పట్టుకోవడంలోను, నిషిద్ధమైన కల్తీయైన ఆహారపదార్థాల అంతర్ రాష్ట్రీరవాణాను నిక్కచ్చిగా నిరోధించడంలోను ఇబ్బంది ఎదురైనప్పుడు సంబంధం పెట్టుకోవలసిన వారెవరో ప్రభుత్వ ఆహార అధికారవర్గానికి, మందుల నియంత్రణాధికారికి క్షేత్రవ్యవహారాల సలహా ఇస్తారు.

38. ఆహార పదార్థాలను,మందులను నియంత్రణ చేయడానికి సంబంధించి మనం తీసుకోదలచిన చర్యలకు శాసన మండలిలోని గౌరవసభ్యులు అందరినుండి సంపద సహకారంగలదని ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న రాష్ట్రాలన్నింటిలోను ఆంధ్రప్రదేశ్ అగ్రగామికాగలదని విశ్వసిస్తున్నాను.

37. దేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లోని మందులపరిశ్రమ ప్రధానమైనదని అక్రమ విధానాలను నిలుపుదల చేసినట్లయితే ఈ రంగంలో ఉపాధికి చెప్పుకోదగిన అవకాశం ఉన్నదని ఈ సందర్భంగా మనవి చేయదలచాను.

38 మందుల ధర పెరిగిన కారణంగాను, దిగుమతి అయ్యే ముడి సరకులకు కొరత ఉన్న కారణంగాను ముమ్మందు రాష్ట్రంలో మందులసరపరాకు తీవ్రమైన లోటు వుండగలదు. ఈ విషయాన్ని గ్రహించిన మీదట సరఫరా కొరతగా వున్నా నిర్దిష్టమైన కొన్ని మందుల ఉత్పత్తిని ఎక్కువగా పెంచవలసిందిగా హైదరాబాదులోని ఐ.డి.పి.ఏల్, తో సంప్రదింపులు జరుపుతున్నాం. రాష్ట్రంలో అత్యవసరంగా అవసరమైన మందులు ఏవో నిర్ణయించిన మీదట ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో లేదా సంయుక్త రంగంలో మందుల కర్మాగారాన్ని నెలకొల్పే అవకాశాన్ని గురించి రాష్ట్రపరిశ్రమల, ఆరోగ్య శాఖలు కేంద్ర ప్రభుత్వానికి చెందిన పెట్రో రసాయనాల మంత్రిత్వశాఖతోను, మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికారులతోను సంప్రదింపులు జరుపుతున్నాయి.

39 రాష్ట్రాలలో అత్యవసరంగా శ్రద్ధ వహించవలసిన ప్రాంతాలలో ఆరోగ్య సేవలను సమకూర్చడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సహకరించడానికి సంబందించి ఒక విధానాన్ని అనుసరిస్తున్నది. ఐదవ ప్రణాళిక కాలంలో జాతీయ కార్యక్రమాల కోసం రూ. 189.88 లక్షలు కేటాయించబడింది. ఈ విధానం క్రింద మసూచి, కుష్టు, క్షయ మున్నగు అంటువ్యాదుల నిరోధానికి. ప్రభుత్వ ఆరోగ్య రవాణా సంస్థకు. మొత్తం కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి సంబధించి ప్రభుత్వం నూరు శాతం సహాయం పొందుతున్నది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం ఉదారమైన సహాయం చేస్తున్నందుకు కృతజ్ఞులం. అయితే సహాయ విధానంలో ఉన్న లోటుపాటువల్ల కొంతవరకు, అంతర్గతమైన లోప భూయిష్టమైన వ్యవస్థ మూలంగా కొంతవరకు ఈ తరహా సహాయం నుండి నిండు ప్రయోజనాన్ని పొందలేకపోయామని తెల్పటానికి విచారిస్తున్నాను. మనం అందజేసే లెక్కలను ఆధారం చేసుకొని రాష్ట్రాలు వెచ్చించిన వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తున్నది. స్వయంగా తగినంత బడ్జెటును సమకుర్చుకొంటున్న మహారాష్ట్ర,తమిళనాడువంటి రాష్ట్రాలు తమ వనరుల నుండే నిధులను అందజేయగలుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ బడ్జెటు తక్కువగా ఉన్న కారణంచేత, వైవిధంగా కేటాయింపులు సమకూర్చుకోనందున ఈ కార్యక్రమాలలో వెనుకంజ వేయడం జరుగుచున్నది. ఈ అబ్బందులు అన్నిటి ఫలితంగా మనం లోటును భర్తీచేసుకోవలసిన అవసరం ఉన్నది.

40. మలేరియా నియంత్రణకు సంబంధించి ఆందోళన కలిగించే విధంగా ఈ వ్యాధి పొకడం జాస్తి అవుతున్నది. ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో ప్రభుత్వం తన శాయశక్తులన్నిటిని వినియోగించింది.

41. ఇతర రాష్ట్రాలనుంచి ప్రవేశించిన కొన్ని కేసులను మినహాయించి ట్లయితే మసూచిని దాదాపు పూర్తిగా నియంత్రణలోకి తెచ్చినట్టే. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాకిన కేసుల విషయంలో వాటి నివారణకు అవసరమైన చర్యలు సుకోబడ్డాయి.

42. కొన్ని యిబ్బందులు వున్నప్పటికి నీటికొరత మూలంగా కాలుష్యపు టిని సేవించిన కారణంగా ఉత్పన్నమయ్యే కలరా వ్యాధిని నిరోధించడంలో సుకోవలసిన చర్యలన్నీ తీసుకోబడ్డాయి.

43. క్షయ, లైంగిక వ్యాధులు, కలరా, ట్రకోమ ఫైలేరియాతోసహా యితర అంటువ్యాధుల నియంత్రణ కార్యక్రమం ఐదవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రీరంగం క్రింద చేర్చబడింది. కేంద్ర సహాయం సామగ్రి, సరంజామాలను మకూర్చడానికి పరిమితమై ఉండగా నిర్వహణ వ్యయాన్ని రాష్ట్రీ ప్రభుత్వమే భరిస్తున్నది. జాతీయ కార్యక్రమాలు అన్నిటికి సంబంధించిన మొత్తం వ్యయాన్ని యింత కాలంగా కేంద్రం ప్రభుత్వమే భరిస్తూ వస్తున్నది. జాతీయ కార్యక్రమాలకు సంబంధించి కేంద్రం మార్పుచేసిన కొత్త విధానం మూలంగా ఈ రాష్ట్రీ ప్రభుత్వానికి ఖర్చు తగులుతుంది వనర్లుకూడా పరిమితంగానే ఉన్నాయి. అందుచేతనే జాతీయ కార్యక్రమంమీద అయ్యేఖర్చు అంతటిని కేంద్ర ప్రభుత్వమే భరించాలని రాష్ట్రీ ప్రభుత్వం యిదివరకే కోరడం జరిగింది. కేంద్రం నుండి దానికి సమాధానం రావలసిఉన్నది. ఈలోగా మనకున్న పరిమిత వనర్లకు లోబడి మనచేతనయినంతవరకు మనం చేయగలుగుతున్నాం.

44. ఇంకా కుష్ఠువ్యాధి తగిలివున్న దేశాలలో భారత దేశం ఒకటి. దేశం మొత్తంమీద కుష్ఠురోగులు 32 లక్షల మంది ఉండగా అందులో నాల్గవ వంతు మంది తమిళనాడులోను, ఆంధ్ర ప్రదేశ్‌లోను ఉన్నారు. ఈ వ్యాధి నిరోధానికి పటిష్టమైన చర్యలు తీసుకొంటున్నాము. నాలుగవ ప్రణాళిక చివరి నాటికి దీనికోసం రూ. 45.16 లక్షలు ఖర్చు చేశాయి. రాష్ట్రీ ప్రభుత్వం 1974-75 ప్రణాళికలో 8 లక్షలు కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం యిందుకోసం రూ. 18.60 లక్షలు సమకూర్చడానికి సంకల్పం వ్యక్తపరచింది. ప్రధాన మంత్రి కూడా ఈ విషయంలో నిధులు ఎక్కువగా సమకూర్చడానికి వాగ్దానం చేశారు. స్వచ్ఛంద సంస్థల వ్యవహారంతోసహా యిప్పుడున్న ఏర్పాట్లను పూర్తిగా ప్రక్షాళన చేయటానికి చర్యలు తీసుకొంటున్నా మన దృక్పథాన్ని మార్చుకొని ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రజలనుంచి మరింత మద్దత్తులను పొందవలసిఉన్నది.

45. ఆంధ్ర ప్రదేశ్‌లో ఫ్లోరోసిస వ్యాధి ప్రత్యేక సమస్యగా ఉన్నది ఫ్లోరిను ఎక్కువగా కలసిన నీటి మూలంగా నల్లగొండ, ప్రకాశం తదితర జిల్లాలలో చాలా భాగాలు ఈ వ్యాధికి గురి అయ్యాయి. ఈ నీటి మూలంగా మనుషులకు, పశువులకు వంగదు పక్షపాతం వచ్చి త్వరగా మరణించడం జరుగుతున్నది. (1) మంచినీరు పడేచోట బావులు త్రవ్వడం, (2) రసాయనికంగా నీటిని శుద్ధి చేయడం, (3) రాష్ట్రీంలోని మిగతా ప్రాంతాలనుండి ఫ్లోరిను ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు నీటిని తెప్పించడం వంటి చర్యలు ఈ వ్యాధి నిరోధానికి సూచించబడ్డాయి. ప్రభుత్వం ఈ విషయంలో ఎక్కువ ఆందోళన

చెందుతున్నది. ఈ సమస్యను త్వరలో సమర్థవంతంగా పరిష్కరించటానికి ఆచరణాత్మకమైన పథకాలను రూపొందించడం కోసం జాతీయ పౌష్టిక ఆహార సంస్థవంటి ముఖ్యమైన ప్రయోగశాలలతో కలసి ఈ ఏడాది ఒక సదస్సును ఏర్పాటు చేయబడుచున్నది.

48. రాష్ట్రం సాధించిన అభివృద్ధి ఫలితాల కారణంగా కొన్ని ఆరోగ్య సమస్యలుకూడా ఎదురుకావడం జరిగింది. ఉదాహరణకు నీటిపారుదల ప్రాజెక్టులు నీటి సరఫరా పథకాల మూలంగా ఎక్కువగానో, తక్కువగానో నీరు నిలకడ ఉండడం చేత మలేరియా ఎక్కువయ్యే అవకాశం కలిగింది. పరిశ్రమ పురోభివృద్ధి మూలంగా పరిశ్రమల మురికి ఎక్కువ కావడంతో నీటి కాలువలు, (హుస్సేను సాగరు చెరువుతోసహా) చెరువులు కాలుష్యం చెందడం అంతేకాక నేల, గాలి రెండూ కాలుష్యం చెందడం జరుగుతున్నది. జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మురికి నీటిని పరిష్కరించడం ఎక్కువ ఖర్చు అయ్యే స్యూయెజ్ ప్లాంటు కాకుండా సాధ్యమయ్యే విషయంగా లేదు. రాష్ట్రం పారిశ్రామికం అయ్యే కొద్ది కాలుష్యం ఎక్కువ కావడం జరుగుతుంది. వీటిని పరిష్కరించ డానికి మార్గాలు వెతకడమో లేక తీవ్రమైన పరిణామాలకు గురి కావడమో జరుగుతుంది. మున్సిపల్ పరిపాలనా మంత్రి ఆధ్వర్యంలోని ప్రజారోగ్య ఇంజినీరింగు శాఖలో కాలుష్య సర్వే డివిజను ఒకటి ఇదివరకే నెలకొల్పబడింది. కాలుష్య నిరోధంకోసం మున్సిపల్ పరిపాలన మంత్రితోను, పరిశ్రమల మంత్రితోను, నాతోను కలిపి రాష్ట్ర స్థాయి సంఘం ఒక దానిని ఏర్పాటు చేయడానికి సంకల్పించబడింది. నీటి పారుదల పథకంకోసం సంబంధించి నీరు నిలకడగా ఉండకుండాను, వాటి పరిసరాలకు యింకా చెరువు జరగకుండాను నిరోధించడంకోసం మురుగు పారుదల పథకం వంటి కొన్ని మలేరియా నిరోధక పథకాలను చేర్చే విషయాన్ని పబ్లిక్ వర్క్సుశాఖతో చర్చించవలసిఉన్నది రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను మలాన్ని పరిష్కరించే విషయం తీవ్రంగా ఆలోచించవలసి ఉన్నది. ప్రసూతి, కుటుంబ నియంత్రణ వ్యవహారాలను సహకార పద్ధతి మీద పరిష్కరించడంకోసం ఈ విషయంలో తగు చర్యలు తీసుకొంటున్నాం.

భారతీయ వైద్యం

47. మన దేశంవంటి వేద దేశంలో జనాభాలో ఎక్కువ భాగానికి ఆధునిక వైద్యం ఎక్కువ ఖర్చుతో కూడి ఉంటుంది. చిన్న చిన్న అస్వస్థతల విషయంలోనూ దీర్ఘకాలంగా ఉన్న కొన్ని మొండి జబ్బుల విషయంలో ఆలోపతి మందులకన్న భారతీయ వైద్యం, హోమియోపతి మందులు బాగా పని చేస్తాయి అన్న విషయం గౌరవనీయ సభ్యులు ఎరిగినదే.

48. చైనాలో సాంప్రదాయ వైద్య విధానంతో ఆధునిక వైద్య విధానాన్ని సంమిశ్రమం చేయడానికి చర్యలు తీసికోవడం మనమంతా వినిఉన్నాము ఆధునిక ఎనాసిటిక్ పద్ధతి బదులు అకుపంక్చర్ వాడకం చేయడం ఒక ఉదాహరణంగా చెప్ప వచ్చును. అదే విధంగా భారతీయ సాంప్రదాయక వైద్య విజ్ఞానంలో వైశిష్ట్యం ఎంతైనా ఉన్నది. ఆయుర్వేద, యునానీలలోను తదితర

విధానాలలోనుపరిశోధన జరిపినట్లయితే సమర్థవంతమైన పెక్కు వ్యాధి భారతీయ వైద్య చికిత్సా విధానాలనునేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది.

49. ఈ కారణాలవల్ల రాష్ట్రంలో ఆయుర్వేద, యునానీ, హోమియోపతి, ప్రకృతి చికిత్స విధానాలలో ప్రతి ఒక్కదానికి ఒక పెద్ద తరహా సంస్థను నిర్మింప చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఈ సంస్థలలో కొన్ని ప్రభుత్వ రంగంలోను, మరికొన్ని ప్రైవేటు రంగంలోను ఏర్పాటు కావచ్చును. ఈ వైద్య విధానాల అవధులతో నిమిత్తం లేకుండా విజ్ఞాన ప్రయోగాలలో వినిమయానికి అవకాశం ఉండాలని భావిస్తున్నాం.

50. మనకు హైదరాబాదులో వైద్య చరిత్ర సంస్థ ఒకటి ఉన్నది. భారత దేశం మొత్తంమీద ఇలాంటి సంస్థ ఇది ఒక్కటే. భారత ప్రభుత్వం యూనానీ వైద్యంలో ఒక ప్రత్యేక పరిశోధన, శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ కేంద్రం యునానీ విధానాన్ని ఆధునిక వైద్యంలో విలీనం చేయటానికి ప్రయత్నిస్తున్నది. ఈ సంస్థ కృషిఫలితంగా కలిగే ప్రయోజనాలను వినియోగించుకొని మన సొంత ఆసుపత్రులను కళాశాలలను నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తాం.

51. రాష్ట్రంలో 4 ఆయుర్వేద కళాశాలలు 8 హోమియోపతి కళాశాలలు, ఒక యునానీ కళాశాల, బోధన ఆసుపత్రులతో సహా ఉన్నాయి. అంతే కాక గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ వైద్యశాలలు కూడా ఉన్నాయి, వాటి నిర్వహణకు సహాయక గ్రాంట్లు ఇవ్వబడుతున్నాయి.

52. భారతీయ వైద్యశాల అనుసరిస్తున్న విధానంలో సమగ్రమైన పరివర్తనను తేవలసిన అవసరం ఉన్నది. క్రొత్త ఆసుపత్రులను ప్రారంభించడానికి బదులు పరిశోధనకు ఇతోధిక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం యోచిస్తున్నది. ప్రస్తుతం దాని వార్షిక బడ్జెట్ ప్రణాళికేతరం క్రింద రూ. 1,15,48,900 భారతీయ వైద్యం హోమియోపతిల నిమిత్తం ప్రణాళిక క్రింద రూ. 2.15 లక్షల మొత్తం కేటాయించబడింది. వివిధ వైద్య విధానాల క్రింద క్రొత్త పద్ధుల ఖర్చు నిమిత్తం 1974-75 లో కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద 2 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడింది

కుటుంబ నియంత్రణ

53. కుటుంబ నియంత్రణ కార్యక్రమం విజయం గురించి యావద్భారతం లోనేకాక విదేశాలలో కూడా తీవ్రమైన సందేహాలు వ్యక్తం చేయబడ్డాయి. కుటుంబ నియంత్రణ కార్యక్రమం క్రింద అద్యతన భవిష్యత్తులో జననాల స్థాయిని తగ్గించడం సాధ్యంకాదని కూడా కొన్ని సందర్భాలలో వాదించడం జరిగింది. కుటుంబనియంత్రణకు విస్తృత జనామోదంలభించినప్పటికి జననాల స్థాయివి తగ్గించడానికి ఒకతరం చాలదు. కనుక అలా అనడం జరిగింది. ఈలోగా వైద్య ఆరోగ్య సేవలు అభివృద్ధి చెందగలవు గనుక మరణాల స్థాయి బాగా తగ్గిపోతుంది.

54. ఈ వాదన మనలో ఎవరికీ ఆమోదయోగ్యంకాదని నా విశ్వాసం. వ్యాధులు, అంటురోగాలు, శిశు హత్యల మూలంగా జనాభా తగ్గిపోవటానికి మనం సమ్మతించం. మనం ఇతోధిక, ఉత్తమ వైద్య సేవలను తప్పనిసరిగా కల్పించ వలసిఉంటుంది. అదే సమయంలో మన కుటుంబ నియంత్రణ విధానాలను మెరుగుపరచవలసిఉంటుంది.

55. ఈ విషయంలో మనం అనుసరిస్తున్న విధానం గురించి కేంద్ర ఆరోగ్యమండలి సమావేశాలలో నేను కొన్ని తీవ్రమైన సందేహాలను వెలిబుచ్చి ఉన్నాను. కేంద్రప్రభుత్వం గణనీయంగా ఆర్థిక సహాయం అందచేస్తున్నందువల్ల రాష్ట్రాల మధ్య పోటీ పెరగటంవల్ల పలురాష్ట్రాలు పరిహారం చెల్లించే పద్ధతికి పూనుకొన్నాయని నేను భావిస్తున్నాను. ఈ పద్ధతులు తీవ్ర విమర్శలకు గురి అయ్యాయి. అధిక మొత్తంలో ముఖ్యంగా వేసెక్టమీలకు పరిహారం చెల్లించడం– అందులోని కొంత భాగం శాఖయొక్క సిబ్బందికి, రోగులను తీసుకొని వచ్చే మధ్యవర్తులకు చెల్లించడం– వాంఛనీయంకాదని నా అభిప్రాయం. ఆపరేషను మూలంగా చేకూరే మహత్తర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు కొంత అసౌకర్యానికి ఓర్చుకోవాలని మనం భావిస్తున్నాం. మనం జరిపిన కృషి ఫలితంగా భారత ప్రభుత్వ విధానంలో మార్పువచ్చింది. ఇప్పుడు డాక్టరుకుగాని, రోగిని తెచ్చినవారికిగాని పరిహారం చెల్లించడంలేదు. ట్యూబెక్టమీ, వేసెక్టమీ, లూపునకు ఇష్టపడినవారికి మాత్రమే వరుసగా రూ. 25, రూ. 20లు, రూ. 6 లు చొప్పున చెల్లించబడుతున్నది.

56. జనాభా పెరుగుదల పరిస్థితి చాల ఆందోళనకరంగా ఉన్నది. ఈ సందర్భంగా గౌరవనీయ సభ్యుల ఎరుకనిమిత్తం కొన్ని అంకెలను ఇక్కడ ఉదహరిస్తాను.

57. ప్రపంచంలో ప్రతి 1/4 సెకనుకు ఒక శిశువు జన్మిస్తుంది. భారతదేశంలో ప్రతి 1½ సెకనుకు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 20 సెకనులకు ఒక శిశువు జన్మిస్తున్నది. ఈ శతాబ్దం ఆఖరుకు జనాభా రెట్టింపు అవుతుంది. గత మూడు జనాభా లెక్కలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ జనాభా ఈ క్రింది విధంగా ఉన్నది:

సంవత్సరం			జనాభా–మిలియనులలో
1951	...	...	31.1
1961	...	...	35.9
1971	...	...	43.5

అయితే పరిస్థితి ఫైకి కనిపించేటంత నిరాశా పూరితంగా లేదని వేర్కొన దలిచాము. అదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెరుగుదల స్థాయి, జననాల స్థాయి, మరణాల స్థాయి అఖిల భారత అంకెల కంటే తక్కువగా ఉన్నాయి.

1971 జనాభా లెక్కలనుసరించి అంకెలు

అఖిల భారత స్థాయి			ఆంధ్రప్రదేశ్
జననాలు 38.9	....	...	35.6
పెరుగుదల 24.8	....	....	20 9
మరణాలు 17.8	...	..	16.6

58. 1951 సంవత్సరంలో మనం ముక్కోటి ఆంధ్రులుగా ఉండేవారం. స్వతంత్ర భారత దేశంలో తొలి పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైన సంవత్సరం గత దశాబ్దంలో అంటే 1961-1971 సంవత్సరాల జనాభా పెరుగుదల 75,19,261. ఈ పెరుగుదల 1977 నాటి అస్సాం లేక పంజాబు రాష్ట్ర జనాభాలో సగానికి సమానమని, హర్యానా జనాభాలో నాల్గింట మూడు వంతులకు లేక కేరళ జనాభాలో మూడింట ఒక వంతునకు సమానమని, మన జిల్లాలను బట్టి చూసినపుడు పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల మొత్తం జనాభాకంటే అధిక మని చెప్పినప్పుడు పరిస్థితి ఎంత తీవ్రతరమైందో అవగాహన కాగలదు.

59. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 20 సెకనులకు ఒక జననం సంభవిస్తున్నది. ఈ లెక్కన రోజుకు 4000 లకు పైగా లేదా సంవత్సరానికి 14.8 లక్షల జననాలు సంభవిస్తున్నాయి.

60. పరిపాలక సిబ్బంది కళాశాల నిర్వహించిన పరిశీలన వల్ల దేశంలో 1961-71 దశాబ్దపు పెరుగుదల 24.89 శాతం అని తేలింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పెరుగుదల 20.90 శాతం ఇది అఖిల భారత సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. అంతేకాక కనిష్ట పెరుగుదల స్థాయి వరంగా ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానం ఆక్రమిస్తున్నది 19.70 శాతంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రథమస్థానం వహిస్తున్నది. అయితే ఉత్తరప్రదేశ్‌లో మరణాల స్థాయి అధికంగా ఉండటం పెరుగుదల స్థాయి తక్కువగా ఉండటానికి దోహదం చేసి ఉండవచ్చును కాని ఆంధ్రప్రదేశ్ విషయంలో అలా కాదు. జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో మరణాల స్థాయి 25.2 నుండి 16.6 కు తగ్గిపోయింది. (ఇది నిపుణుల సంఘంవారి అంచనా)

61 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం వాస్తవంగా అమలులోనికి వచ్చింది 1966-67 లో మాత్రమే గడచిన ఈ 8 సంవత్సరాలలో 28,00,000 జననాలు నివారించబడ్డాయి భారతప్రభుత్వం తెలియపరచిన సూత్రాని ననుగుణంగా ఈ అంచనా వేయడం జరిగింది. ప్రతి 1000 కి 35 6 గా ఉన్న ప్రస్తుత జననాల స్థాయిని అయిదవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు 1000 కి 30 స్థాయికి తగ్గించడమే మన అంతిమ లక్ష్యం.

62. ఇదొక బృహత్తర కర్తవ్యం. దీనికి మనందరి సమిష్టి కృషి అవసరం దీనిని సాధించడం ఎలా?

68. వైద్య ఆరోగ్య సౌకర్యాల విస్తరణ మన విధా
ానకు కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి తదనుగుణమైన ఒక పరి
మనం కనగొనవలసి ఉన్నది. నా విశ్వాసం. గానికి మనం

64 వైద్య, ఆరోగ్య సేవలతో నిమిత్తము లేకుండా కేవలం ఒక కుటుంబ నియంత్రణ కార్యక్రమం వల్లనే ఫలితాలు లభించవని గ్రహించబడింది. కనుకనే సమాజానికి వైద్య, ఆరోగ్య సేవల సముదాయాన్ని సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ సముదాయంలో కుటుంబ నియంత్రణ, ప్రసూతి శిశు రక్షణ, బలవర్ధక ఆహారం, వ్యాధిరక్షణ, స్వల్పవ్యాధుల చికిత్స చేరి ఉంటాయి. ఈ ఉద్దేశంతోనే భారత ప్రభుత్వంకూడా బహు ప్రయోజక కార్యకర్తల పథకాన్ని ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఈ పథకం యొక్క అంతిమ లక్ష్యం ప్రతి 6 లేక 7 వేల జనాభాకు ఇద్దరు బహు ప్రయోజక కార్యకర్తలను — ఒక స్త్రీ, ఒక పురుషుడు—ఏర్పాటు చేయటం.

65. రాష్ట్ర ప్రభుత్వ కోరికపై భారత పరిపాలక సిబ్బంది కళాశాల వారు వరంగలు జిల్లా సంగం గ్రామంలో ఒక ప్రయోగాత్మక పరిశీలన జరిపారు. "నిర్వహణలో సిబ్బందికి భాగస్వామ్యం" కల్పించే ప్రయోగంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది స్వయంగా సూచనలు చేయటం వాటిని కార్యక్రమం అమలును మెరుగుపరచేందుకు వినియోగించుకొనడం జరిగింది ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నిర్వహణను పెంపొందించడానికి ఇదొక శక్తివంతమైన సాధనమని రుజువైంది. ఈ "సంగం ప్రయోగం" ట్యూబెక్టమీలపై కేంద్రీకరించబడింది. మున్ముందుకూడా ఈ పద్ధతి కొనసాగించదలచాం. ఈ ప్రయోగం ఫలితంగా ప్రజామోదస్థాయి నెలకు 20 నుంచి 1½ నెలలకు 250 కి పెరిగింది. ఈ ప్రయోగంవల్ల లభించే ప్రోత్సాహంతో, ఇతర జిల్లాలలో కూడా సిబ్బందికి శిక్షణ యిచ్చి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఈ పద్ధతి విస్తరింపచేయడానికి ద్రవ్య సహాయం సమకూర్చవలసిందని కేంద్రాన్ని కోరాం గ్రామీణ ప్రాంతాలలో యువడాక్టర్లను కుటుంబ నియంత్రణ పనికి వినియోగించే అవకాశాన్నికూడా పరిశీలిస్తున్నాం. ఇందుకుగాను కుటుంబనియంత్రణ కేసులతోపాటు ప్రసూతీ కేసులనుకూడా చూసే నిమిత్తం వారు సహకార ప్రాతిపదికపై పనిచేసే వీలు కల్పించబడుతుంది.

66. ఈవిధంగా ఆరోగ్య, వైద్యశాఖను ఎదుర్కొంటున్న సమస్యలు అత్యంత తీవ్రతరమైనవి. వాటిని కృత నిశ్చయంతో, ధైర్యసాహసాలతో పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేయగలిగినట్లు విశ్వసిస్తున్నాను. ఈ గురుతర కర్తవ్యనిర్వహణలో మీ అందరి సంపూర్ణసహకారాన్ని అర్థిస్తున్నాను